సాహిత్యం గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA,NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-7-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 162, పేజీలు : 12 వెల : 6.50



పంచాయతి ఎన్నికల్లో తృణమూల్ జోరు

మహారాష్ట్రలో ఎంటిఎంను ఎత్తుకెళ్లిన దొంగలు

5లో


## పరిశ్రమల్లో 75% ఉద్యోగాలు స్థానికులకే..

● ప్రతి ఆరు నెలలకు కలెక్టర్ నుంచి నివేదిక ● అధికారుల సమగ్ర పర్యవేక్షణ ● నైపుణ్యాభివృద్ధికి రాష్ట్రంలో కొదవలేదు ● శ్రీసిటివద్ద కోకో బటర్, కోకో పౌడర్ ఫ్యాక్టరీ: సిఎం జగన్



**విజయవాడ,జూలై 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే చెందాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ విషయంలో అధికారులు పూర్తి సమగ్ర పర్యవేక్షణ నిర్వహించాలన్నారు. పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇస్తున్నారో లేదో తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్లు పరిశీలించి ఆరు నెలలకు ఒక పర్యాయం నివేదికలను ప్రభుత్వానికి పంపాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన ఆయన క్యాంపు కార్యాలయంలో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపిబీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవ్వరు పరిశ్రమలు పెట్టినా స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలనే నిబంధన ఇప్పటికే అమలులో ఉందన్నారు. ఇందుకు సంబంధించి చట్టం అమలులోకి తెచ్చామన్నారు. ఇది కచ్చితంగా అమలయ్యే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు సహా అన్ని రకాల పరిశ్రమల్లో కూడా 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలన్నారు.

ఈ చట్టం అమలు విషయంలో అలసత్వం ఉండకూడదన్నారు. ఒక పరిశ్రమ ఏర్పాటు, అది సమర్ధవంతంగా నడవాలంటే ఆ ప్రాంతంలోని ప్రజలు మద్దతు చాలా అవసరమన్నారు. స్థానిక ప్రజల మద్దతుతోనే అది సాధ్యమన్నారు. అందుకనే ఈ ప్రభుత్వం రాగానే చట్టం తీసుకుని వచ్చామన్నారు. ఇప్పటికే ఏర్పాటై ఉన్న, నిర్మాణంలో ఉన్న, రాబోతున్న పరిశ్రమలో 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలన్నారు. సరిపడా మానవ వనరులు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. నైపుణ్యాభివృద్ధికి కొదవ లేదన్నారు. కంపెనీలు ఏవైనా సరే, రైతుల నుంచి పంటల ఉత్పత్తులు కొనుగోలు చేసినప్పుడు కనీస మద్దతు ధరకు కోనుగోలు చేయాల్సిందేన్నారు. ఈ మేరకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

పరిశ్రమలులో శుద్ధి చేసిన, డీశాలినేషన్ నీటినే వినియోగించుకునేలా చూడాలన్నారు. జనాభా పెరుగుతున్న కొద్దీ తాగునీటికి, వ్యవసాయానికి మంచి నీటి కొరత రాకుండా చూడాలంటే ≫2



సిఎం రమేష్ బండి సంజయ్ సోయం బాపూరావ్ కె. లక్ష్మణ్

## కేంద్ర కేబినెట్ నేడు విస్తరణ?

ఎపి నుంచి సిఎం రమేష్‌కు స్థానం!

తెలంగాణ నుంచి బండి, సోయం, లక్ష్మణ్‌లలో ఒకరికి ఛాన్స్!

పరిశీలనలో జివిఎల్ పేరు కూడా

కేబినెట్ సమావేశం అనంతరం ప్రకటించే అవకాశం

**న్యూఢిల్లీ, జులై 11, ప్రభాతవార్త :** కేంద్ర కేబినెట్ సమావేశం మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడి అధ్యక్షతన జరుగుతుంది. బుధవారం నుంచి మోడీ విదేశీ పర్యటనకు వెళ్లనున్న దృష్ట్యా మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరణ జరుగుతుందని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. 2021 జులై 7వ తేదీన జావదేకర్, రవిశంకర్ ప్రసాద్ సహా 1మంది మంత్రులును తొలగించి 36 మందికి స్థానంకల్పించారు. అప్పటి నుంచి మంత్రి వర్గంలో ఎటువంటి మార్పులు ≫2



జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలలోని అదనపు భవన నిర్మాణ సదుపాయాలను ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

## పేదలకు నాణ్యమైన చికిత్సలు

గ్రామస్థాయినుంచి కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందిస్తున్నాం: మంత్రి రజని

**జగ్గయ్యపేట, జులై 11, ప్రభాతవార్త :** పేదరికంతో ఇబ్బందులు పడే కుటుంబాలను ఆదుకుంటూ ప్రభుత్వాసుపత్రుల్లో నిరుపేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నామని, గ్రామస్థాయి నుండి కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులో ఉందని వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజని అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో మంగళవారం ఎంఎల్‌ఏ-ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో మంత్రి విడదల రజని పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. జగ్గయ్యపేట ప్రభుత్వ వైద్యశాలలో రూ.3 కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించిన 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రిభవనాన్ని, కొల్లా కాంప్లెక్స్ మిట్ట ≫2



## అర్చకులకు వేతనాలు పెంపు

### డి.సిఎం సత్యనారాయణ

**విజయవాడ, జులై11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం దేవాలయాల అర్చకులకు శుభవార్త తెలిపింది. అర్చకులకు ఇకపై రూ.10వేల వేతనం ఇవ్వాలని నిర్ణయించింది. పలు దేవాలయాల అర్చకులు ప్రస్తుతం రూ.10వేల లోపు నేల వేతనాన్ని ఇస్తున్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో వారందరికి ఇక నెలకు రూ.10వేల వేతనాన్ని ఇస్తారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి (దేవాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ ఈ విషయాన్ని మంగళవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. అర్చకు ≫2

## పెళ్లింట పెను విషాదం సాగర్ కాలువలోకి దూసుకెళ్లిన బస్సు

ఏడుగురు దుర్మరణం

పలువురికి తీవ్రగాయాలు

ప్రకాశంజిల్లా

పొదిలివద్ద ఘటన

సిఎం జగన్ దిగ్భ్రాంతి

రూ. 10 లక్షల

పరిహారం ప్రకటన

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** బంధువుల సందడితో కళకళలాడిన ఆ ఇంట్లో ఒక్కసారిగా విషాధం రాజ్యమేలింది. వివాహ వేడుకలు పూర్తి అయిన ఆ మధుర స్మృతులను తలచుకుంటూ ఉత్సాహంగా జరిగే విందు వేడుకల్లో పాల్గొనేందుకు బంధుమిత్రులతో ఇంద్ర బస్సులో కాకినాడకు బయలుదేరిన వారికి 20నిమిషాలకే ప్రమాద రూపంలో మృత్యువు దూసుకొచ్చింది. కళ్లుమూసి కళ్లు తెరిచే లోపే ఏడు ప్రాణాలు అనంత వాయువులో కలిసిపోయాయి. దర్శి కాలువ సమీపంలో ఒక్కసారిగా పెద్దశబ్దం రావడంతో అందులో ప్రయాణిస్తున్న వారు ఏమి జరిగిందో అర్ధం కాక పెద్దగా కేకలు వేస్తున్నా పట్టించుకున్న వారే కరువయ్యారు.

ఎట్టకేలకు స్థానికులు ఆకేకలను గమనించి క్షతగాత్రులను రక్షించే ప్రయత్నంచేశారు. ఈ లోపు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకుని ప్రణాలను పణంగా పెట్టి ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి. స్థానిక ఎన్జీవోస్ కాలనీకిచెందిన శివరాజిదిన్, రామతునీసాకు చెందిన షేక్ ఫాతిమా మొహరన్, కాకినాడకు చెందిన ≫2



కాలువలో పడిన బస్సు

## ఇడి డైరెక్టర్ మిశ్రాకు 31తో ఉద్వాసన!

### 'సుప్రీం' సంచలన ఆదేశం

**న్యూఢిల్లీ, జులై 11:** దేశవ్యాప్తంగా విపక్షాల్ని కేంద్రం ఇడి సాయంతో టార్గెట్ చేస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నవేళ సుప్రీంకోర్టు మంగళవారం సంచలన తీర్పు ఇచ్చింది. ఇడి డైరెక్టర్ ఎస్కే మిశ్రా పదవీ కాలం పొడిగిస్తూ కేంద్రం తాజాగా జారీచేసిన ఉత్తర్వుల్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. చట్టప్రకారం ఇది చెల్లదని స్పష్టం చేసింది. ఇది 2021లో తాము ఇచ్చిన తీర్పును ఉల్లంఘించేలా ఉందని తెలిపింది. జులై 31లోగా మిశ్రాతో రాజీనామా చేయించాలని కేంద్రాన్ని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థ అయిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండ రింగ్ కేసుల్ని ప్రధానంగా దర్యాప్తు చేస్తోంది. ≫2

## రూ.4 కోట్లకు కుచ్చు టోపీ

విశాఖలో మరో వైట్ కాలర్ మోసం

షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పేరిట టోకరా

కుటుంబ సభ్యులతో పరారైన

ఛాయిస్ స్టాక్ ఎండీ రాహుల్ సింగ్

పోలీసులను ఆశ్రయించిన

19 మంది బాధితులు

**విశాఖ క్రైమ్, జులై 11, ప్రభాతవార్త:** కొన్నేళ్ల క్రితం వరకు దోపిడీలు, దొంగతనాలు, బ్యాంకు లూటీలు తదితర నేరాలు భారీ స్థాయిలో జరిగేవి. టెక్నాలజీ పెరగడం, కమ్యూనికేషన్ వ్యవస్థ విస్తరించడంతో దోపిడీ గ్యాంగ్‌లు రూట్‌మార్చి ఆర్థిక నేరాల ద్వారా కోట్ల రూపాయలను సునాయసంగా కొట్టేస్తున్నాయి. తాజాగా విశాఖలో మరో వైట్ కాలర్ మోసం బయటపడింది. షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలోనే అధిక లాభాలొస్తాయంటూ ఓ వ్యక్తి జనాల్ని మభ్యపెట్టి ఏకంగా రూ. 4 కోట్ల వరకు కుచ్చుటోపీ పెట్టాడు. దీంతో బాధితులు పోలీసుల్ని ఆశ్రయించారు. వివరాలిలా ఉన్నాయి. నగరంలోని సత్యం జంక్షన్‌లో 'ఈక్విటీ నాక్స్' పేరిట జార్ఖండ్‌కు చెందిన రాహుల్ సింగ్(45) అనే వ్యక్తి స్టాక్ మార్కెట్ కార్యాలయాన్ని తెరిచాడు. షేర్ల కొనుగోలు విక్రయాల ద్వారా తాను సంపాదిస్తున్నానని అందర్నీ నమ్మించాడు. అంతేనా విశాఖలోని ప్రముఖ వ్యాపారులంతా గ్రూపుగా ఉన్న 'బిజినెస్ నెట్‌వర్క్' ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) పెద్దల్ని పరిచయం చేసుకున్నాడు. తనతో వ్యాపారం చేస్తే నెలనెలా పెట్టుబడి కంటే అధికమొత్తంలో డబ్బు సంపాదించవచ్చని ప్రకటించుకున్నాడు. ఇలా అందరి నమ్మకాన్ని సంపాదించి ఒక్కొక్కరి నుంచి రూ.30వేలు, రూ50 వేలు ≫2

## త్రిసభ్య ధర్మాసనానికి ఆర్-5 జోన్ కేసులు విచారణ

**విజయవాడ,జూలై 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో ఇతర ప్రాంతాల వారికి ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ఏర్పాటు చేసిన ఆర్-5 జోన్ అంశంపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. రాజధాని అంశాల కేసులను విడదీసి ఆర్-5 జోన్ పిటిషన్లపైనే విచారించాలని ఉన్నత న్యాయస్థానం నిర్ణయించింది. ఈ కేసులకు సంబంధించి విచారణను త్రిసభ్య ధర్మాసనానికి హైకోర్టు అప్పగించింది. పట్టాల పంపిణీకి మాత్రమే సుప్రీంకోర్టు అనుమతించిందా? లేదా ఇక ఇళ్ల నిర్మాణాలకు అనుమతిచ్చిందా అనే దానిపై స్పష్టత ఇస్తూ వివరాలను తమ ముందు ఉంచాలని ఈనెల 5న జరిగినవిచారణలో ధర్మాసనం ఆదేశించింది. ఈ మేరకు వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా ఉన్న పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మితో పాటు అధికారులకు నోటీసులు జారీ చేసింది. రాజధాని కేసులతో ముడిపెట్టకుండా కేవలం ఆర్-5 జోన్ల పిటిషన్లు విచారణ చేయాలని పిటిషనర్లు తరపు న్యాయవాది కోరారు. అందుకు న్యాయమూర్తులు సమ్మతిస్తూ తదుపరి విచారణను ఈ నెల 17కి వాయిదా వేసారు. ఆర్-5 జోన్‌లో వేల సంఖ్యలో పేదలకు ఇళ్ల స్దలాలను కేటాయించింది. అక్కడ పేదలకు ఇళ్ల స్దలాలు ఇవ్వొద్దని కోరుతూ విపక్షాలకు చెందిన కార్యకర్తలు, అమరావతి రైతు ఉద్యమనేతల్లో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఇక్కడ ఇళ్ల పంపిణీపై మధ్యాంతర స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. అందుకు హైకోర్టు నిరాకరించడంతో సుప్రీంకోర్టును ≫2






జిఎస్టీ మండలి 50వ సమావేశం సందర్భంగా న్యూఢిల్లీలో మంగళవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, అధికారులు

# పేదలకు నాణ్యమైన చికిత్సలు

≫ గూడెం వద్ద రెండు అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్లను మంత్రి రజని ప్రారంభించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర విభాగం, మైనర్ ఓటి డ్రెస్సిర్ ఇంజక్షన్ సర్జికల్ వార్డు, ఆర్థోపెడిక్ ఓపి, జనరల్ మెయిల్, ఇసిజి అల్ట్రాసౌండ్‌ల్యాబ్, సర్జికల్ ఓపి తదితర విభాగాలను మంత్రి రజని, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వవైద్యశాల ప్రవేశద్వారం వద్ద కోదాడ రహదారిపై ఏర్పాటుచేసిన సభకు ప్రభుత్వవిప్ ఉదయభాను అధ్యక్షత వహించారు. సభలో మంత్రి ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. గ్రామస్థాయి నుండి ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా వైద్యసేవలను అందుబాటులో ఉంచి ప్రతి పేదవానికి ఆరోగ్య సేవలు అందించటం జరుగుతుందన్నారు.

**కోట్లాది నిధులతో అభివృద్ధి పనులు : ప్రభుత్వవిప్ ఉదయభాను**

సభాధ్యక్షులు ప్రభుత్వవిప్ ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నామని, పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వవైద్యశాల)లో రూ.3 కోట్లతో నిర్మించిన అదనపు భవన నిర్మాణాలను, 30 పడకలను 50 పడకలకు విస్తరించటం, రూ.90 లక్షల వంతున నిధులతో నిర్మించిన రెండు అర్బన్ హెల్త్ సెంటర్లను మంత్రి రజని చేతుల మీదుగా ప్రారంభించుకోవటం జరిగిందన్నారు. టిడ్కో ఇండ్లను లబ్ధిదారులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు పూర్తి సహాయ సహకారాలను అందిస్తూ త్వరితగతిన కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు.

# ఇడి డైరెక్టర్ మిశ్రాకు 31తో ఉద్వాసన

≫ ఇడి ప్రధానంగా విపక్షాల్ని టార్గెట్ చేస్తూ వరుసగా కేసులు నమోదు చేయడం, అరెస్టు చేయడం చేస్తోందని విపక్షాలు సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో ఈడీ పరిధిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, ఆయాన పిటిషన్లను తోసిపుచ్చింది. దీనిపై విపక్షాల పోరాటం కొనసాగుతూనే ఉంది. ఇలాంటి తరుణంలో కేంద్రం ఈడీ డైరెక్టర్ ఎస్కే మిశ్రా పదవీకాలం పొడిగిస్తూఇచ్చిన ఆదేశాలు వివాదాస్పదం అయ్యాయి. మరోవైపు విచారణ సందర్భంగా కేంద్రం ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ ఆర్థిక అక్రమాలపై సమక్ష నిర్వహిస్తున్న వేళ వెంటనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ చీఫ్‌ను పదవి నుంచి తప్పిస్తే సమస్యలు వస్తాయని అభ్యంతరం తెలిపింది. దీనిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఆయన్ను ఈ నెల 31 వరకూ పదవిలో కొనసాగించేందుకు అభ్యంతరం లేదని పేర్కొంది. ఆలోపు మరో అధికారిని ఈడీ చీఫ్‌గా ఎంపిక చేయాలని సూచించింది. వాస్తవానికి 2018 నవంబర్‌లో మిశ్రా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చీఫ్‌గా నియమితులయ్యారు. రెండేళ్ల తర్వాత ఆయన 60 యేళ్లు పూర్తికావడంతో పదవీ విరమణ చేయాల్సి ఉంమది. కానీ 2020 నవంబర్‌లో కేంద్రం ఆయన పదవీకాలం పొడిగించింది.

# 75% ఉద్యోగాలు స్థానికులకే..

≫డీశాలినేషన్ లాంటి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా లభ్యమయ్యే నీటిని పరిశ్రమలకు ఇవ్వడంపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇజ్రాయిల్ తరహా విధానాలతో ముందుకు సాగాలన్నారు. వైఎస్సార్ కడప జిల్లా వేంపల్లె మండల అశోక్‌నగర్, బక్కన్న వారి పల్లె వద్ద 1500 మెగావాట్ల హైడ్రోస్టోరేజీ పవర్ ప్రాజెక్టును జెఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ లిమిటెడ్ పెట్టేందుకు ఎస్ఐపీబీ సమావేశం ఆమోదం తెలిపింది. డిసెంబరు 2024లో పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఏడాదికి దీని ఉత్పత్తి లక్ష్యం 3314.93 మిలియన్ కరెంటుగా తీసుకున్నారు. దాదాపు 1500 మందికి ఉద్యోగవకాశాలు కల్పిస్తారు. నంద్యాల జిల్లా కోటపాడులో సోలార్, అనంతపురం జిల్లా బోయల ఉప్పులూరు, నంద్యాల వైఎస్సార్ జిల్లాలో ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ అనుబంధ సంస్థ క్లీన్ రెన్యూవల్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటవుతుంది. 225 మెగావాట్ల సోలార్, 150 మెగా వాట్ల విండ్ పవర్ ఉత్పత్తికి రూ,2450 కోట్లు పెట్టుబడి పెడతారు. ఈ పనులు అక్టోబరు 2023లో పనులు ప్రారంభమవుతాయి. చివరి దశ 2025 అక్టోబరు నాటికి పూర్తి చేయాలన్నదే లక్ష్యం. ఇందుకు సమావేశం ఆమోదం తెలిపింది. విశాఖ జిల్లా అన్నవరంలో మే ఫెయిర్ హోటళ్ళు, రిసార్టులుకు రూ.525 కోట్లు పెట్టుబడులకు, తద్వారా 750 మందికి ప్రత్యక్షంగా, 1000మందికి పరోక్షంగా ఉద్యోగాలు నిర్మిస్తారు. నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుంది. ఇందులో కన్వెషన్ సెంటర్, 250 హోటల్ గదులు, మిని గోల్ఫ్ కోర్టు, షాపింగ్ మాల్ విల్లాలు ఏర్పాటు చేస్తారు,. తిరుపతి పేరూరు వద్ద రూ.218 కోట్లతో హయత్ ఇంటర్‌నేషనల్ హోటల్‌ను ఏర్పాటు చేస్తారు. ఇందులో 260 మందికి ఉద్యోగాలు లభిస్తాయి, విశాఖ పట్టణం జిల్లా అచ్యుతాపురం సమీపంలోని కృష్ణపాలెం వద్ద హిందుస్తాన్ కోకాకోలా బెవరేజెస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ రూ.1200 కోట్లు పెట్టుబడి పెడతారు. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 1800ల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. తిరుపతి జిల్లా వరదాయపాలెం మండలం కువ్వకోలి వద్ద సీసీఎల్‌పుడ్, బెవరేజెస్ లిమిటెడ్ కంపెనీని రూ.400కోట్లు పెట్టుబడి పెడతారు. దీని ద్వారా పరోక్షంగా, పరోక్షంగా 950 మంది ఉద్యోగావకాశాలు లభిస్తాయి. నెల్లూరు జిల్లా కృష్ణపట్టణం సమీపంలో గోకుల్ ఆగ్రో రిసోర్స్ లిమిటెడ్ కంపెనీతో ఎడిబుల్ ఆయిల్ తయారీ ఫ్యాక్టరీని రూ.250కోట్లు పెట్టుబడితో పెడతారు. రోజుకు 1400 టన్నుల ఉత్పత్తి ఇక్కడ జరుగుతుంది. 2500మంది రైతులకు ఉపయోగం కలుగుతుంది. ప్రత్యక్షంగా 350 మందికి, 850మందికి పరోక్షంగా ఉద్యోవకాశాలు లభిస్తాయి, తిరుపతి జిల్లా శ్రీసిటీ వద్ద కోకో బటర్, కోకో పౌడర్, కోకో మాస్ తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారు. ఈ పరిశ్రమ ఉత్పత్తి లక్ష్యం ఏడాదికి 40వేల టన్నులు, రూ.168కోట్లు పెట్టుబడిని ఇందుకోసం పెడతారు. 250మందికి ప్రత్యక్షంగాను, 800మందికి పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి, ఈ ప్రతిపాదనల న్నింటిని స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశం ఆమోదించింది. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రులు గుడివాడ అమర్నాథ్, ఆర్కె రోజా, ఆదిమూలపు సురేష్, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాలువలోకి దూసుకెళ్లిన బస్సు

≫ మహ్మద్ అబ్దుల్ షరీఫ్‌కు ఈనెల 9వ తేదీన పొదిలిలోని ఓ కళ్యాణ మండపంలో వివాహం జరిపారు. అయితే కాకినాడలో పెండ్లి కుమారుడి ఇంటి వద్ద ఇచ్చే విందు కార్యక్రమానికి ఒంగోలు డిపో నుంచి ఆర్టీసీ బస్సును అద్దెకు తీసుకుని సోమవారం రాత్రి బంధుమిత్రులతో కాకినాడకు బయలుదేరారు. పొదిలి నుంచి బయలు దేరిన 20 నిమిషాలకే ప్రమాద రూపంలో ఆ వాహనాన్ని మృత్యువు దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో అబ్దుల్ ఆజీజ్(65), అబ్దుల్ హాని(60), షేక్ రబీజా(48), ముల్లా నూర్జహాన్(48), ముల్లా జానిబేగం (65), షేక్ షబీనా(35), షేక్ హీనా(6)లు అక్కడికక్కడే మృతి చెందారు. వీరితో పాటు 18మందికి తీవ్రగాయాలు కాగా ప్రథమచికిత్స అనంతరం ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. మరో ఆరుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. దర్శి వైద్యశాలలో చికిత్స నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, జిల్లా ఎస్పీ మలికాగర్గ్, ట్రైనింగ్ ఐపీఎస్ సురానా, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మార్కాపురం ఎమ్మెల్యే కే.నాగార్జునరెడ్డి, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు కూడా ప్రమాద స్థలాన్ని పరిశీలించి బాధితులను పరామర్శించారు.

ఈ ప్రమాదంలో చనిపోయిన ప్రతి వ్యక్తికి రూ.10లక్షలు చొప్పున వారి కుటుంబానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నష్టపరిహారం ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా తీవ్రంగా గాయపడిన వారికి రూ.2లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.50వేలు చొప్పున ఇస్తామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట టీడీసీ సుశీల, డీసీహెచ్ఎస్ ఎస్ఎన్‌మూర్తి, ఆర్టీసీ ఆర్ఎం సుధాకర్, డీఆర్డీఏ, మెప్మా పీడీ రవికుమార్ తదితర అధికారులు ఉన్నారు.



మంగళవారం హరిద్వార్‌లో శివభక్తులు గంగనుంచి పవిత్ర జలాలను తీసుకువెళ్తున్న దృశ్యం

# రూ.4 కోట్లకు కుచ్చు టోపీ

≫ చొప్పున పెట్టుబడులుగా తీసుకొన్నాడు. అధిక లాభాలొస్తే నిర్ణీత మొత్తమే ఇస్తానని, నష్టం వస్తే మాత్రం ఇబ్బంది లేకుండా తానే పూడ్చేస్తానని రాహుల్ సింగ్ చెప్పుకొచ్చేవాడు. ఇలా ఏడాది పాటు లాభాలు చూపిస్తూ రావడంతో చాలా మందే ఆయనకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చారు. తన తండ్రి, బావ, తానూ నేవీలో ఉద్యోగం చేరి రిటైరయ్యామని, తన భార్య తరపు వారంతా జార్ఖండ్‌లో అధికార పార్టీ నేతలేనని, తాను నగరంలోని ప్రముఖ విద్యా సంస్థలో గెస్ట్ లెక్చరర్‌గా పని చేస్తున్నానంటూ రాహుల్ చెప్పేవాడు. కానీ గత రెండు నెలలుగా ఫోన్ సరిగా ఎత్తక పోవడం, క్లాసులకెళ్లాలని చెబుతుండడం, ఆయన కార్యాలయ సిబ్బంది కూడా సరిగా సమాధానం చెప్పకపోవడంతో అనుమానం వచ్చి బాధితులు ఆరా తీయగా, కుటుంబ సభ్యులతో కలిసి పరారైపోయాడని తేలింది.

**కోల్‌కతా వెళ్లి వస్తానని...**

గత నెల 16వ తేదీన షేర్ మార్కెట్ పనిమీద కోల్‌కతా వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన రాహుల్ సింగ్ ఇప్పటివరకు తిరిగి విశాఖ నగరానికి రాలేదు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా సెల్ స్విచ్ ఆఫ్ వస్తుంది. నగరంలోని పంజాబ్ హోటల్ జంక్షన్ దారి జ్యోతి నగర్ ప్రాంతంలో నివాసముంటున్న అపార్ట్‌మెంట్ ప్లాట్‌కు తాళాలు వేసి అతడి భార్య జార్ఖండ్ వెళ్లిపోవడం జరిగింది. ఆఫీసుకు కూడా తాళాలు వేసి ఉండడంతో చేసేదేమీ లేక బాధితులంతా పోలీసులను ఆశ్రయించారు. సోమవారం ఉదయం పోలీసు సమావేశం మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమంలో డిసిపి క్రైమ్ జి.నాగన్న కలిసి ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఎంవిపి పోలీసులను కలిసి బాధితులంతా తమ గోడును విలపించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్టీసీ రూ.5లక్షల నష్టపరిహారం

**విజయవాడ,జూలై 11, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం జిల్లా దర్శిలో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేసారు. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. ఈ ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని సీఎం జగన్ ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తోడుగా ఉంటుందని సిఎం జగన్మోహన రెడ్డి భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో, క్షతగాత్రులకు నష్ట పరిహారం అందజేత ఇతర సహాయ చర్యలకు ప్రకాశం జిల్లా కలెక్టరు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. సీఎం జగన్ ఆదేశా లకు అనుగుణంగా ఈ ప్రమాదం మృతి చెందిన వారి కుటుంబాలకు ఏపీఎస్ఆర్టీసీ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.అయిదులక్షల ఎక్స్‌గ్రేషియోను చెల్లిస్తోంది. బస్సు ప్రమాద ఘటనపై విపక్షనేత చంద్రబాబు, నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు దగ్గుబాటి పురంద్రేశ్వరి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌లు విచారంవ్యక్తం చేసారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:11/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 475732
2nd Prize Rs.7000/- 16057
3rd Prize Rs.3500/-
02596 05848 32722 37375 45345
64380 71386 77189 90808 98059
4th Prize Rs.200/-
0070 2666 4759 6403 7407 7877 8287
8511 8659 9901
5th Prize Rs.100/-
0299 0527 2895 3358 3489 3755
5736 6643 8476
6th Prize Rs.50/-
0125 1750 3337 4278 5385 6808 8559
0295 1787 3399 4281 5395 6856 8583
0323 2022 3476 4530 5511 6967 9025
0516 2152 3482 4554 5671 7068 9030
0546 2271 3512 4589 5810 7072 9044
0752 2333 3577 4629 5918 7376 9070
0971 2434 3600 4632 6044 7399 9246
1206 2447 3634 4740 6045 7641 9577
1233 2497 3699 4825 6207 7796 9869
1357 2789 3710 5123 6251 8021 9918
1448 2914 3784 5139 6267 8087
1478 2935 3797 5157 6272 8134
1621 2946 3856 5163 6630 8150
1703 3113 3971 5219 6677 8258
1716 3141 4033 5332 6767 8399

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 359819
2nd Prize Rs.7000/- 82838
3rd Prize Rs.3500/-
10525 17167 28580 38820 45996
71158 86664 90312 92930 95826
4th Prize Rs.200/-
0267 0426 1798 2421 5823 7496 7808
7899 8497 8681
5th Prize Rs.100/-
1188 2702 3371 3598 4087 4160 5655
7638 8905 9036
6th Prize Rs.50/-
0124 1318 2828 4083 6154 7626 8930
0140 1381 2908 4347 6247 7628 8964
0228 1441 2953 4412 6324 7774 9041
0368 1452 2979 4503 6391 7784 9124
0439 1648 3178 4545 6404 7868 9274
0617 1731 3306 4569 6423 8056 9380
0639 1944 3548 4608 6511 8089 9459
0664 2127 3668 5016 6550 8316 9570
0700 2204 3750 5108 6604 8348 9713
0835 2247 3804 5163 6621 8515 9875
0843 2292 3813 5367 6668 8534
0880 2446 3876 5422 6770 8602
0979 2639 3877 5735 6898 8618
1006 2681 3913 5810 7017 8722
1108 2730 3924 6034 7290 8909

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:11/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 263585
2nd Prize Rs.7000/- 21784
3rd Prize Rs.3500/-
00216 02174 05373 10413 12603
23817 35625 40269 48393 85339
4th Prize Rs.200/-
0646 2892 2970 4369 4510 4956 6007
6595 6649 8905
5th Prize Rs.100/-
1033 2565 3094 6185 6807 7566 8260
8452 8972 9312
6th Prize Rs.50/-
0040 1343 2670 4327 6165 7170 8963
0092 1421 2690 4382 6234 7500 9275
0103 1513 2708 4423 6272 7529 9284
0108 1653 2800 4597 6274 7531 9297
0172 1683 2805 4603 6281 7649 9453
0187 1715 3273 4625 6312 7702 9454
0429 1760 3458 4650 6396 7714 9582
0487 2020 3499 4829 6490 7900 9697
0514 2043 3599 4960 6623 8017 9840
0600 2054 3601 4994 6675 8072 9981
0630 2129 3693 5171 6823 8301
0665 2179 3697 5176 6847 8382
1024 2196 3815 5329 6928 8444
1277 2503 4109 6041 7074 8733
1330 2666 4257 6141 7154 8935

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 762247
2nd Prize Rs.7000/- 66844
3rd Prize Rs.3500/-
01026 14299 24632 27943 28973
40395 51865 64404 77397 81307
4th Prize Rs.200/-
0249 0284 1209 2994 3265 4292 5666
7428 7531 7948
5th Prize Rs.100/-
0590 2384 2618 2958 3667 4177 4770
5372 7333 7349
6th Prize Rs.50/-
0016 1395 2943 4542 6207 7277 8454
0085 1517 2962 5097 6216 7319 8491
0243 1558 2996 5140 6229 7376 8774
0535 1665 3021 5183 6459 7455 9112
0613 1694 3107 5335 6462 7465 9172
0615 1863 3263 5346 6658 7502 9177
0700 1874 3544 5367 6662 7541 9653
0705 2075 3839 5407 6684 7653 9719
0806 2094 3846 5500 6963 7823 9856
0851 2153 3992 5585 6988 7889 9892
0946 2397 4008 5691 7019 7902
0970 2448 4118 5978 7044 8241
0971 2554 4215 6017 7148 8279
0977 2708 4367 6048 7234 8298
1301 2869 4539 6082 7238 8333

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:11/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 565154
2nd Prize Rs.7000/- 50920
3rd Prize Rs.3500/-
02579 26354 40019 42645 46101
47381 67709 86035 95804 96228
4th Prize Rs.200/-
3146 3528 5099 5165 5461 7032 7347
7374 9392 9912
5th Prize Rs.100/-
0686 0988 2195 4354 4388 5821 6067
6657 8146 8315
6th Prize Rs.50/-
0075 1125 2757 4382 5592 7403 9356
0154 1172 2825 4497 5618 7513 9366
0183 1229 2983 4591 5633 7578 9378
0217 1671 3080 4602 5658 7783 9416
0397 1682 3143 4629 6031 7848 9431
0405 1741 3224 4696 6041 8031 9441
0420 1753 3300 4785 6128 8176 9660
0428 1863 3729 4994 6279 8268 9665
0491 1957 3789 5001 6307 8275 9685
0584 2075 3790 5063 6335 8478 9716
0678 2082 4004 5086 6344 8623
0764 2264 4110 5172 6656 8689
0933 2532 4112 5292 6879 8738
0993 2554 4201 5533 6985 9260
1017 2638 4260 5591 7351 9315

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 229996
2nd Prize Rs.7000/- 34777
3rd Prize Rs.3500/-
07891 08378 11249 14120 28639
29120 29974 59775 84331 99291
4th Prize Rs.200/-
1267 1796 3482 4330 5079 6001 7386
7950 8732 9218
5th Prize Rs.100/-
0215 0478 1968 2141 2821 3973 4111
8182 9600 9851
6th Prize Rs.50/-
0039 0649 2138 4087 6206 7538 9230
0055 0747 2442 4263 6319 7650 9493
0079 0779 2666 4283 6384 7657 9577
0115 0872 2685 4390 6597 7694 9592
0200 0891 2785 4643 6600 7895 9617
0254 0908 2925 4644 6610 7918 9810
0305 0911 3115 4753 6641 8312 9862
0378 0928 3135 4857 6665 8647 9954
0428 0944 3145 5085 6766 8738 9960
0438 1013 3146 5392 7234 8790 9967
0503 1136 3539 5531 7272 8802
0520 1253 3636 5740 7346 8809
0549 1460 3790 5911 7486 8818
0587 1535 3800 6018 7489 8867
0620 1999 4025 6198 7500 9036

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:11/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 936349
2nd Prize Rs.7000/- 22510
3rd Prize Rs.3500/-
08027 11855 22538 23520 30106
38162 60151 82550 92687 96855
4th Prize Rs.200/-
0412 0724 1783 2152 3379 4169 5082
6101 6970 6977
5th Prize Rs.100/-
0882 2013 2150 3255 3281 4253 4840
6356 7953 8807
6th Prize Rs.50/-
0094 1480 3187 4363 5664 7714 9512
0162 1544 3239 4405 5810 7844 9545
0217 1695 3586 4546 5852 7971 9643
0277 1911 3611 4599 5962 8279 9646
0348 1962 3658 4734 6010 8324 9706
0459 1964 3669 4750 6024 8363 9709
0638 2088 3892 4982 6136 8394 9828
0658 2324 3965 5071 6176 8441 9839
0665 2467 4004 5166 6212 8595 9952
0785 2584 4023 5228 6448 8749 9960
1111 2615 4045 5373 6645 8804
1233 2777 4248 5474 7053 9053
1355 2943 4287 5516 7350 9129
1359 3020 4328 5584 7581 9263
1465 3063 4362 5598 7675 9481

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 645350
2nd Prize Rs.7000/- 09956
3rd Prize Rs.3500/-
06886 11601 11831 42286 48599
53472 57464 68050 73615 73960
4th Prize Rs.200/-
2470 4100 4414 5292 6312 6648 6935
7455 9165 9222
5th Prize Rs.100/-
0668 1596 1988 2508 4472 6279 7937
8798 9008 9710
6th Prize Rs.50/-
0093 1445 3643 5325 6389 7664 9032
0118 1482 3857 5352 6551 7844 9039
0296 2102 3959 5394 6623 7865 9059
0316 2133 4035 5581 6681 7874 9231
0529 2169 4055 5600 6774 7888 9261
0532 2427 4136 5772 6815 8073 9475
0650 2497 4205 5835 6818 8090 9553
0739 2723 4376 5849 6848 8215 9580
0758 3090 4537 5864 6933 8336 9757
0840 3172 4683 5920 6940 8350 9868
1183 3255 4684 5954 6995 8367
1204 3427 4972 5965 7409 8505
1332 3480 5009 6053 7422 8784
1409 3503 5045 6137 7479 8792
1421 3505 5123 6302 7577 8878

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:11/07/23

DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 469876
2nd Prize Rs.7000/- 58186
3rd Prize Rs.3500/-
18022 28052 33038 40427 57937
58563 72103 76828 78235 78626
4th Prize Rs.200/-
0989 2390 2480 4376 5641 5803 6610
7262 8370 8934
5th Prize Rs.100/-
3860 4189 4570 5124 5330 7234 7722
8067 8369 8942
6th Prize Rs.50/-
0044 1940 3379 5205 6853 8106 9301
0242 2042 3499 5208 6923 8123 9328
0312 2149 3533 5268 6998 8181 9372
0333 2205 3582 5285 7055 8334 9718
0878 2246 3598 5603 7060 8356 9743
0973 2277 3797 5665 7196 8450 9756
0977 2450 3851 5806 7337 8461 9757
1111 2610 3874 6049 7361 8536 9811
1233 2807 4156 6188 7545 8557 9835
1299 2825 4322 6199 7554 8633 9991
1316 2972 4603 6248 7625 8648
1411 3088 4645 6283 7631 8685
1507 3095 4739 6389 7660 8703
1797 3114 5063 6548 7911 9213
1837 3265 5092 6628 7967 9244

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 235998
2nd Prize Rs.7000/- 43752
3rd Prize Rs.3500/-
01969 11913 19142 25447 43670
57033 64906 77385 84508 89218
4th Prize Rs.200/-
1428 2114 2896 3218 5745 7257 7496
8477 9159 9200
5th Prize Rs.100/-
0368 1436 2338 3137 3996 4242 6301
7198 7525 7860
6th Prize Rs.50/-
0192 1384 2955 4238 5612 7361 8526
0208 1549 2967 4278 5896 7401 8922
0217 1568 3031 4453 5973 7674 9039
0458 1702 3085 4566 6042 7704 9162
0554 1928 3174 4658 6175 7852 9173
0567 1989 3272 4840 6294 7915 9280
0609 2276 3308 4875 6318 7942 9282
0726 2445 3381 4895 6443 8049 9317
0827 2547 3398 4929 6445 8108 9839
0946 2628 3470 4959 6464 8282 9844
1004 2640 3576 5105 6647 8313
1131 2742 3615 5150 6773 8356
1174 2763 4026 5227 7046 8383
1183 2765 4140 5349 7215 8502
1262 2814 4217 5496 7279 8520

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:11/07/23

SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 139502
2nd Prize Rs.7000/- 52981
3rd Prize Rs.3500/-
17417 28913 39741 41806 52508
63620 74702 85417 96114 96438
4th Prize Rs.200/-
1268 1536 3830 3858 3999 4704 5492
5887 8359 9277
5th Prize Rs.100/-
0438 0902 1515 1838 4753 5011 6487
7612 8652 8953
6th Prize Rs.50/-
0033 1370 2858 3975 5408 7372 9171
0093 1507 3137 4197 5794 7465 9317
0390 1527 3212 4199 6041 8041 9368
0394 1655 3354 4207 6222 8068 9530
0440 1748 3413 4244 6343 8105 9647
0523 1903 3433 4542 6414 8151 9663
0717 2075 3437 4671 6498 8303 9699
0774 2079 3443 4932 6591 8391 9700
0794 2313 3588 4964 6995 8461 9754
0822 2332 3694 4988 7113 8766 9885
0857 2389 3697 5023 7285 8775
0999 2408 3750 5164 7297 8820
1083 2468 3856 5346 7299 8848
1140 2625 3871 5394 7332 8863
1212 2643 3891 5405 7358 8934

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 527692
2nd Prize Rs.7000/- 62292
3rd Prize Rs.3500/-
16967 27334 38383 49421 51586
62833 73190 84316 84789 95559
4th Prize Rs.200/-
1234 3129 3263 3468 4711 6359 7615
8496 8648 9576
5th Prize Rs.100/-
1261 1403 1831 5944 6098 6432 7122
8169 8198 8787
6th Prize Rs.50/-
0043 1733 3054 5077 5842 7483 9399
0338 2044 3282 5113 5870 7587 9495
0406 2200 3696 5123 5915 7620 9525
0701 2222 3747 5160 6019 7712 9551
0850 2412 3779 5297 6224 7752 9809
0963 2468 4082 5304 6420 7839 9813
1063 2538 4342 5316 6621 7891 9854
1082 2582 4366 5336 6690 7910 9881
1095 2665 4467 5367 6749 7943 9915
1253 2735 4478 5390 6994 7947 9964
1338 2744 4606 5454 7008 8338
1474 2758 4639 5492 7040 8759
1560 2809 5024 5535 7047 9203
1568 2956 5036 5633 7388 9311
1657 2992 5058 5706 7412 9352

# అర్చకులకు వేతనాలు పెంపు

≫ లకు న్యాయం చేసేందుకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,146 మంది అర్చకులకు జీతాలు పెరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉండే కేటగిరి-1 దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు గౌరవ వేతనం రూ.15,625, కేటగిరి-2 ఆలయాల అర్చకులకు రూ.10వేల వేతనం ఇస్తుందన్నారు. అర్చకులకులకు 100శాతం వైద్యఖర్చులను ప్రభుత్వమే పెంచుతుందన్నారు. దేవాలయాల ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంపుకు సంబంధించి బుధవారం జరిగే మంత్రి మండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఆలయాల్లో సాంకేతిక సిబ్బంది కొరత ఉందని, ఈ సమస్యను అధికమిస్తామన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల వలంటీర్ వ్యవస్థపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై కొట్టు సత్యనారాయణ మండిపడ్డారు. పవన్ కల్యాణ్ నెత్తిపై చంద్రబాబు అనే శని ఉన్నాడన్నారు. అందుకే అతను పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడన్నారు. అన్ని ప్రామాణికాలు పాటించిన తరువాతే వలంటీర్ల ఎంపిక జరిగిందన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ల ప్రకారమే వలంటీర్లు ఎంపిక జరిగిందన్నారు. వారిని అనడానికి పవన్‌కి నోరేలా వచ్చిందన్నారు.

# కేంద్ర కేబినెట్ నేడు విస్తరణ?

≫చేయలేదు. దీనితో ఈసారి తప్పనిసరిగా మార్పులుచేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. ఈసారి 22 మందిని తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తారని తెలుస్తోంది. దీనికి అనుగుణంగానే మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాలు సుధీర్ఘ మంతనాలు సాగిస్తున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన నేతలతో సమావేశాలు నిర్వహించి మంత్రివర్గ మార్పులు, చేర్పులపై సమీక్షిస్తున్నారు. దీనితో ఎవరికి మంత్రివర్గంలో స్థానం లభిస్తుంది, ఎవరికి ఉద్వాసన పలుకుతారన్న దానిపై ఊహాగానాలు చోటుచేసుకుంటున్నాయి. ఆశావహులు తమకు ఈసారి ఛాన్స్ తప్పనిసరిగా లభిస్తుందని అంచనాలు వేసుకుంటున్నారు. ఇటీవల పలు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత మార్పులు జరిగాయి. ఈ సమయంలో ఆయా రాష్ట్రాల్లో పార్టీపరంగా అసంతృప్తి చెలరేగకుండా మంత్రివర్గాన్ని పునర్ వ్యవస్థీకరించాలని పార్టీ అధిష్టానం పావులు కదుపుతోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లో కూడా మంత్రుల మార్పులు చేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. కేబినెట్ సమావేశం ఉండటంతో అన్ని రాష్ట్రాల నుంచి మంత్రులు న్యూఢిల్లీకి చేరుకున్నారు. వీరితో పాటు ఆశావహులు కూడా సుమారు నాలుగైదు రోజుల నుంచే ఢిల్లీలో మకాం వేసి ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

ప్రస్తుతం మంత్రులుగా ఉండి ఎన్నికల ఇన్‌ఛార్జిలుగా నియమించబడ్డ ప్రహ్లాద్ జోషి, భూపేంద్ర యాదవ్, అశ్వనీ వైష్ణవ్, మన్సుక్ మాండవీయాలను కేబినెట్ నుంచి తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఉత్తరప్రదేశ్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా నియమించే అవకాశాలు ఉన్నందున ఆయనను కూడా మంత్రివర్గం నుంచి తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా కొనసాగుతున్న కిషన్‌రెడ్డిని తాజాగా తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా నియమించారు. ఆయనను కూడా కేబినెట్ కొనసాగించవచ్చని తెలుస్తోంది. మహారాష్ట్రలో తాజాగా జరిగిన పరిణామాలతో అజిత్ పవార్ బిజెపిలోకి చేరారు. ఆ రాష్ట్రంలో ఆయనకు ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడంతో పాటు ఆయన అనుచరులు 8 మందిని మంత్రివర్గంలో తీసుకున్నారు. ముందుగా జరిగిన ఒప్పందం ప్రకారం అజిత్‌పవార్ వర్గానికి చెందిన ఒక ఎంపీకి కేంద్ర మంత్రి హోదా కల్పించే అవకాశం ఉంది. ఎల్‌జెపీ నుంచి చిరాగ్ పాశ్వాన్‌కు ఈసారి మంత్రి పదవి దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేంద్ర ఉంత్రులు నిర్మలా సీతారామన్, అర్జున్‌రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజులతో సహ పలువురు మంత్రులు పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాతో సమావేశం అయ్యారు. వీరిలో కొందరిని మంత్రివర్గం నుంచి తొలగిస్తారని భావిస్తున్నారు. మొత్తం మీద రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఒకపక్క పార్టీని బలోపేతం చేయడానికి సీనియర్ నేతలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవడానికి వీలుగా వారిని మంత్రివర్గం నుంచి తొలగించడంతో పాటు, పలు రాష్ట్రాలో కొత్తవారిని మంత్రులుగా నియమించడం ద్వారా పార్టీ కేడర్‌ను ఉత్తేజం చేసేందుకు వీలుగా మంత్రివర్గంలో భారీ మార్పులు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఇక తెలంగాణలో బండి సంజయ్‌ను రాష్ట్ర అధ్యక్షుడి స్థానం నుంచి తొలగించి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నియమించారు. తెలంగాణాలో అంతగా ఉనికి లేని బిజెపీని బండి సంజయ్ ఒకస్థాయికి తీసుకువచ్చారని పార్టీ అధిష్టానం కూడా భావిస్తోందని చెబుతున్నారు. దీనికి అనుగుణంగా బండి సంజయ్‌ను కేంద్ర కేబినెట్‌లో తీసుకుంటారని. అయితే తాజాగా బండిని పార్టీ జాతీయ కార్యవర్గంలో తీసుకోవడంతో మంత్రివర్గంలో స్థానం దక్కుతుందా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇక రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, సోయం బాబూరావుల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. వీరిలో ఎవరో ఒకరికి స్థానం కల్పించే అవకాశం ఉంది. సోయం బాబూరావు పార్టీ మారుతున్నారనే ప్రచారం జోరుగా సాగింది. ఆయన పార్టీని వీడుతున్నారని అధిష్టానానికి కూడా సమాచారం అందింది. దీనితో ఆయనకు బెర్త్ రిజర్వ్ చేస్తారా అన్న విషయం కూడా అనుమానస్పదంగా మారింది. ప్రస్తుతం కిషన్‌రెడ్డి కేంద్ర కేబినెట్ మంత్రి హోదాలో ఉండటంతో ఆయన స్థానంలో తెలంగాణ నుంచి ఇద్దరు సహాయ మంత్రిపదవులును ఇచ్చే అవకాశం లేకపోలేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటి వరకు కేంద్ర మంత్రివర్గంలో ఎవ్వరినీ తీసుకోలేదు. అక్కడ కూడా బిజెపి బలపడాలని యోచిస్తున్న తరుణంలో ఏపీకి మంత్రిపదవి వరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముందు వరుసలో సిఎం రమేష్ పేరు పరిశీలనలో ఉందన్న ప్రచారం జరుగుతోంది. రాష్ట్రానికి చెందిన జివిఎల్ ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈయన కూడా పార్టీ అధిష్టానంతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఆయన జాతీయ కార్యవర్గంలో ఉన్నారు. ఈయన పేరు కూడా పరిశీలనలో ఉందని తెలుస్తోంది. సిఎం రమేష్ కొన్ని రోజులుగా ఢిల్లీలో మకాం వేసి ఉన్నారు.

# ఆర్-5 జోన్ కేసులు విచారణ

≫ ఆశ్రయించారు. సుప్రీం కోర్టు వారికి ప్రతికూలరీతిలో తీర్పును ఇచ్చింది. ప్రభుత్వం కోర్టు పట్టాల పంపిణీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అమరావతి ప్రాంతంలో 50 వేలమందికిపైగా ఇళ్ల స్థలాలు కేటాయించింది. ఈ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు అనుమతినిచ్చింది. ఈ అంశంపైన రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం హైకోర్టు ఈ కేసును విచారిస్తుంది.

## వారం - వర్జ్యం

12-7-2023 బుధవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
దశమి రా.08-37; భరణి రా.10-53
వర్జ్యం ఉ.08-40 ల 10-14
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**వృషభం:** వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది. వ్యాపారులకు పోటీ అధికం.

**మిథునం:** కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు.

**కర్కాటకం:** శ్రమ అధికం. ఉద్యోగులకు పని వత్తిడి అధికం.

**సింహం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. సామాజిక సంఘర్షణకు గురవుతారు.

**కన్య:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలం. చర్చలు వాయిదా.

**తుల:** పనులు సకాలంలో పూర్తి. ఆర్థిక ఇబ్బందులు అధిగమిస్తారు.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**ధనస్సు:** ఆర్థికంగా బాగుంటుంది. సంతోషంగా గడుస్తుంది.

**మకరం:** ఉద్యోగులకు బాగుంటుంది. క్రయ-విక్రయాలు యథాతథం.

**కుంభం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**మీనం:** కుటుంబ సౌఖ్యం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నేటినుంచి చంద్రయాన్ 'లాంచ్ రిహార్సల్స్'

## 14న శ్రీహరికోట నుంచి ప్రయోగం

### సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితే ఒక లూనార్ డే చంద్రునిపై పరిశోధన



**శ్రీహరికోట (తడ), జులై 11 ప్రభాతవార్త:** ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో చంద్రయాన్-3కి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఈ ప్రయోగం విజయం కోసం ఇటు ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు అటు ప్రపంచ శాస్త్రవేత్తలు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నెల 14న తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా చంద్రయాన్-3ని ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి తుది ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. మంగళవారం గ్లోబల్ తనిఖీలతో పాటు కౌంట్‌డౌన్‌కు సంబంధించిన రిహార్సల్స్ జరిపారు. బుధవారం నుంచి లాంచ్ రిహార్సల్స్, కీలక సమావేశాలు నిర్వహించి ఈ రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. చంద్రయాన్-3 ప్రయోగం చంద్రునిపై పరిశోధనలకు మన దేశం జరుపుతున్న మూడవ ప్రయోగం. గతంలో రెండుమార్లు ఈ పరిశోధన కొంత కుదుపులకు గురైనప్పటికీ శాస్త్రవేత్తలకు చంద్రుని నుంచి విలువైన సమాచారం అందించింది. ఈ ఉత్సాహంతో చంద్ర పరిశోధనలకు మరోసారి ఇస్రో నడుంకట్టింది.

దీనికి ఇతర దేశాల అంతరిక్ష శాస్త్రజ్ఞుల సహకారంకూడా లభించింది. వరుస విజయాలతో దూసుకెళుతున్న ఇస్రో రాకెట్లపై నమ్మకం ఉంచి నాసా వంటి అత్యుత్తమ అంతరిక్ష ప్రయోగ కేంద్రం కూడా తన ఉపకరణాన్ని ఈ చంద్రయాన్-3లో ప్రవేశపెట్టింది. ప్రయోగం పూర్తిగా సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితే ఒక లూనార్ డే.. అంటే 14 రోజుల పాటు చంద్రుని దక్షిణ ధ్రువంపై మన చంద్రయాన్-3లో ప్రవేశపెట్టిన ల్యాండర్, రోవర్‌లు పరిశోధన చేస్తాయి. చంద్రునిపై ఉన్న ఖనిజ నిక్షేపాలు, జల వనరులు, వాతావరణ పరిస్థితులను మనకు తెలియజేస్తాయి. ఈ పరిశోధన కోసం మనం 615 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాం.

**ఎదురులేని మన బాహుబలి రాకెట్**

చంద్ర పరిశోధనల కోసం సుమారు 3900 కిలోల బరువైన చంద్రయాన్-3ని మోసుకెళ్లడానికి భారతీయ బాహుబలి రాకెట్ సిద్ధమైంది. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికపై ఈ రాకెట్ గువ్వలా ఒదిగి ఉంది. అతి పెద్ద టవర్ల మధ్య రాకెట్‌ను తుది పరీక్షల కోసం శాస్త్రవేత్తలు సిద్ధం చేశారు. కౌంట్‌డౌన్ సమయంలో ద్రవ క్రయోజనిక్ ఇంధనాలు మాత్రం నింపవలసి ఉంది. ప్రయోగ సమయాన 642 టన్నుల బరువుతో ఈ రాకెట్ ఉంటుంది. 43.5 మీటర్ల పొడవు కలిగిన ఈ భారీ రాకెట్ మొదటి దశలో రెండు అతిపెద్ద స్ట్రాపాన్ బూస్టర్లు కలిగి ఉంది. ఒక్కొక్కటి 200 టన్నుల ఘన ఇంధనంతో వీటిని ఇప్పటికి నింపి ఉన్నారు. కోర్ స్టేజిలో 110 టన్నుల లిక్విడ్‌ను నింపనున్నారు.

అప్పర్ స్టేజిలో 25 టన్నుల అతి శీతల క్రయో ఇంధనాన్ని నింపనున్నారు. ఆపైన పేలోడ్ ఫైరింగ్ దశలో.. అంటే రాకెట్ శీర్షభాగాన 3880 కిలోల బరువు ఉన్న చంద్రయాన్‌లోని ముఖ్యమైన ఉపకరణాలను ప్రవేశపెట్టి ఉన్నారు. ఇందులో ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండర్, రోవర్‌లు ఉన్నాయి. ఈ మూడింటిలోనూ మరో ఆరు ఉపకరణాలు ఉన్నాయి.

ఇవన్నీ చంద్ర పరిశోధనలకు ఉపయోగపడతాయి. ఈ ప్రయోగం విజయవంతం కావడానికి శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడుతున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇప్పటికే మాట్లాడుతూ గత పరిశోధనలు ఎలా జరిగినప్పటికీ చంద్రయాన్-3ని ఆషామాషీగా తీసుకోవడం లేదన్నారు. ల్యాండర్, రోవర్‌ల విషయంలో కొన్ని మార్పులు చేశామని ఆయన స్పష్టం చేశారు. ఆయనతో పాటు వెహికల్ డైరెక్టర్‌గా విజుసి థామస్, శాటిలైట్ డైరెక్టర్‌గా వీరముత్తువేల్, మిషన్ డైరెక్టర్‌గా ఎస్.మోహన్‌కుమార్, అసోసియేట్ మిషన్ డైరెక్టర్‌గా నారాయణన్, షార్ డైరెక్టర్‌గా ఎ.రాజరాజన్ వంటి వారు ఈ చంద్రయాన్-3 ప్రయోగ సన్నాహాల్లో ఉన్నారు.



## మహాయజ్ఞంలా గోవిందుని ఆలయ శుద్ధి

### ఉదయం 11గంటలకు భక్తులకు సర్వదర్శనం అనుమతి

**తిరుమల,జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం మహాయజ్ఞంలా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఈనెల 17వతేదీ సోమవారం ఆణివార ఆస్థానం పురస్కరించుకుని ఆలయంలో ఆనందనిలయం నుండి బంగారువాకిలి, ఉప ఆలయాలు, ధ్వజస్తంభం, మహాద్వారం వరకు ఆలయం ప్రాంగణం, గోడలు, పోటు, పైకప్పులు, పూజాసామాగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగాకడిగారు. ఆనందనిలయంలో సన్నిధిలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూల విరాట్టును వస్త్రంతో పూర్తిగాకప్పిఉంచారు. శుద్ధి అనంతరం నామకోపు,శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి,కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ముగిసిన తరువాత భక్తులకు సర్వదర్శనంకల్పించారు.

ఆలయంలో మంగళ వారం ఉదయం స్వామివారికి జరిగే అష్టదళ పాద పద్మారాధనసేవ రద్దయ్యింది. సాధారణంగా ఏడాదిలో నాలుగుసార్లు ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, ఉగాది ఆస్థానం, వైకుంఠ ఏకాదశి పర్వదినాలు ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డుసభ్యులు రాంభూపాల్‌రెడ్డి, మూరం శెట్టిరాములు, మారుతీప్రసాద్, మధు సూదన్ యాదవ్, టిటిడి డిఎల్ఒ జస్టిస్ వీర్రాజు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, అర్చకుడు కిరణ్‌స్వామి, అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎపి సిఐడి ఇన్‌చార్జిగా సిఎస్‌ఆర్ ఆంజనేయులు

**విజయవాడ, జులై11. ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సిఐడీ ఇన్‌చార్జిగా పిఎస్‌ఆర్ ఆంజనేయులు బాధ్యతలను స్వీకరించారు.ఏపీ ఇంటెలిజెన్ చీఫ్‌గా ఉన్న పిఎస్‌ఆర్ ఆంజనేయులుకు ప్రభుత్వం అదనంగా ఈ బాధ్యతలను అప్పగించింది.ఇప్పటి వరకు సీఐడీ చీఫ్‌గా ఉన్న సంజయ్ హృదయ సంబంధ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం ఆయన వైద్య చికిత్సలో ఉన్నారు. క్రమంగా కోలుకుంటున్నారు.ఈ క్రమంలో సంజయ్ తిరిగి బాధ్యతలను చేపట్టే వరకు ఆవిధుల్లో పిఎస్‌ఆర్ ఆంజనేయులును ప్రభుత్వం నియమించింది. సంజయ్ కోలుకుంటున్నారని, తిరిగి రాగనే ఆయన బాధ్యతలు చేపడతారని ఎపి సిఐడీ కార్యాలయం వెల్లడించింది.అప్పటి వరకు ఎపి సిఐడీ అదనపు బాధ్యతలను నిర్వహిస్తారు.

## తిరుపతి రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులు

### నేటి నుంచి నెలరోజుల పాటు రైళ్లకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, జులై 11 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు డివిజన్ పరిధిలోని తిరుపతి రైల్వే స్టేషన్‌లో యుద్ధప్రాతిపదికన చేపట్టిన ప్రధాన నవీకరణ అభివృద్ధిపనులు వేగం పుంజుకున్నాయి. ప్రస్తుతం 2,3వ ప్లాట్ ఫారంలలో చేపట్టిన ఎయిర్ కన్కోర్స్ ఫౌండేషన్‌ల పనులకై రైళ్ల రాకపోకల నిర్వహణను నేటి నుంచి 30రోజులపాటు పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరి కొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేయగా, ఇంకొన్ని రైళ్లను దారిమళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఆర్కోణం-తిరుపతి-ఆర్కోణంల మధ్య తిరిగే నెంబర్ 06753/54 ప్రత్యేకరైళ్లను, చెన్నైసెంట్రల్ సబర్బన్ రైల్వే స్టేషన్-తిరుపతి- చెన్నైసెంట్రల్ సబర్బన్‌రైల్వే స్టేషన్‌ల మధ్యతిరిగే నెంబం 06727/28 ప్రత్యేక రైళ్లను,చెన్నై సెంట్రల్- తిరుపతి-చెన్నై సెంట్రల్‌ల మధ్య తిరిగే నెంబర్ 16203/04 గరుడాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 12నుంచి ఆగస్టు 10 వరకురద్దుచేశారు. ఖజీపేట-తిరుపతి-ఖాజీపేటల మధ్య తిరిగే నెంబర్ 07091/92 ప్రత్యేక రైళ్లను ఈ నెల 18,25 ఆగస్టు 01, 08 తేదీల్లో రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :**

కడప-విశాఖపట్నం-కడపలమధ్య తిరిగే నెంబర్ 18487/88 తిరుమల ఎక్స్‌ప్రెస్ లను, తిరుపతి నుంచి పాండిచ్చేరి వెళ్లే నెంబర్ 16111 ఎక్స్‌ప్రెస్‌ను నేటి నుంచి ఆగస్టు 11 వరకు, పాండిచ్చేరి నుంచి తిరుపతి వ ఎళ్లే నెంబర్ 16112 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 10 వరకు, చెన్నై సెంట్రల్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 16057/58 సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌తోపాటు, తిరుపతి-చెన్నై సెం ట్రల్-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 16054/53 ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి ఆగస్టు 10 వరకు రేణిగుంట-తిరుపతి-రేణిగుంటల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. చామాజ్‌నగర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 16219 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 10 వరకు, తిరుపతి నుంచి ఛామ్రాజ్ నగర్ వెళ్లే నెంబర్ 16220 ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 11 వరకు, ఈ నెల 13, 14, 16, 20, 21, 23, 27, 28, 30, ఆగస్టు 03, 04, 06, 10 తేదీల్లో రామేశ్వరం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 16780 ఎక్స్‌ప్రెస్ రైలును, ఈ నెల 14, 15, 17, 21, 22, 24, 28, 29, 31 ఆగస్టు 05, 07 తేదీల్లో తిరుపతి నుంచి రామేశ్వరంకు బయల్దేరే నెంబర్ 16779 రైళ్లను, కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07590 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 10 వరకు, తిరుపతి నుంచి కదిరి దేవరపల్లి వెళ్లే నెంబర్ 07656 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు 11వరకు తిరుపతి-పాకాల- తిరుపతిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. విల్లుపురం-తిరుపతి-విల్లుపురంల మధ్య తిరిగే నెంబర్ కాట్పాడి-తిరుపతి-కాట్పాడిల మధ్య తిరిగే నెంబర్ 16854/53 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 12 నుంచి ఆగస్టు 10 వరకు పాక్షజకంగా రద్దు చేశారు. తిరుపతి-హుబ్లీ-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 08657/58 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 10 వరకు, ఈ నెల 17, 24, 31 ఆగస్టు 07 తేదీల్లో పూర్ణా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07509, ఈ నెల 18, 25, ఆగస్టు 01, 08 తేదీల్లో తిరుపతి నుంచి పూర్ణాకు బయల్దేరే నెంబర్ 07610 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లను, ఈ నెల 17, 24, 31 ఆగస్టు 07 తేదీల్లో హైదరాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07643 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 18, 25 ఆగస్టు 01, 08 తేదీల్లో తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07644 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 15, 22, 29, 05 తేదీల్లో వారణ్సాసి నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 02809, ఈ నెల 16, 23, 30 ఆగస్టు 06 తేదీల్లో తిరుపతి నుంచి వారణ్సాసికి బయల్దేరే 02810 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 1 5, 22, 29 ఆగస్టు 05 తేదీల్లో హౌరా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 20889, ఈ నెల 16, 23, 30 ఆగస్టు 06 తేదీల్లో తిరుపతి నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 20890 హంసఫర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రేణిగుంట-తిరుపతి-రేణిగుంటల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

## రేపటి నుంచి గోవిందరాజస్వామి ఆలయంలో ఆండాళ్ తిరువడిపురం ఉత్సవం



**తిరుమల,జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న గోవిందరాజస్వామి ఆలయంలో 13వతేదీ గురువారం నుండి 22వతేదీ శనివారం వరకు తొమ్మిదిరోజులపాటు ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం ఉత్సవం ఘనంగా జరగనుంది. ఉత్సవ రోజుల్లో ఉదయం ఆండాళ్ అమ్మవారికి తిరుమంజనం, సాయంత్రం ఆస్థానం నిర్వహిస్తారు. జులై 22న ఆండాళ్‌అమ్మవారి సాత్తుమొర సందర్భంగా ఉదయం 9.30గంటల నుండి 10.30 గంటల వరకు గోవిందరాజస్వామి ,ఆండాళ్ అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 4గంటల నుండి రాత్రి 8గంటల వరకు గోవిందరాజస్వామి, ఆండాళ్ అమ్మవారిని అలిపిరికి ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ ఆస్థానం నిర్వహిస్తారు. ప్రత్యేక పూజలు అనంతరం అలిపిరి నుండి రామనగర్ క్వార్టర్స్‌లోని గీతా మందిరం, ఆర్‌ఎస్ మాఢవీధిలోని విఖనసాచార్యుల ఆలయం, చిన్నజీయర్‌స్వామి మఠం మీదుగా ఊరేగుతూ తిరిగి ఆలయానికి చేరుకుంటుంది.

## నేటి నుండి తిరుపతిలో కోదండరామస్వామి పవిత్రోత్సవాలు



**తిరుమల, జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయంలో ఈనెల12వతేదీ నుండి పవిత్రోత్సవాలు ప్రారంభమవుతున్నాయి. ఈపవిత్రోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆవిష్కరించారు. కోదండరామస్వామి పవిత్రోత్సవాల్లో భాగంగా12వతేదీ బుధవారం సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది. 13వతేదీ గురువారం ఉదయం యాగశాలలో పవిత్ర ప్రతిష్ట, శయనాధివాసం నిర్వహిస్తారు. 14వతేదీ ఉదయం పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 15వతేదీ చివరగా యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు పరిసమాప్తమవుతాయి. ప్రతిరోజూ ఉదయం ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం, సాయంత్రం తిరువీధి ఉత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ ఇన్‌స్పెక్టర్ చలపతి పాల్గొన్నారు.



## త్వరలో డిఎస్‌సి నోటిఫికేషన్

### - విద్యాశాఖ మంత్రి బొత్స

**విజయనగరం: జులై11ప్రభాతవార్త:** త్వరలో డిఎస్‌సి నోటిఫికేషన్ అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్ససత్యనారాయణ వెల్లడించారు. మంగళవారం రాజాంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు ఆయన తెలియజేసారు.వలంటీర్లు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు.నోటికి ఏది వస్తే అనడం ఒక రాజకీయ నాయకుడుకు తగదని అన్నారు. రాజకీయాలలో విమర్శలు విధాన పధంగా ఉండాలని అన్నారు. ఇటువంటి తప్పులు రాకుండా చూసుకోవలసిన బాధ్యత పవన్‌కు ఉందని అన్నారు.



## బెంగళూరులో వెంకన్న వైభవోత్సవాలు


### త్వరలో నిర్వహణకు ఏర్పాట్లు

**తిరుమల,జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో కర్నాటక రాజధాని బెంగుళూరు మహానగరంలో శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏర్పాట్లపై టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ డిఇ రవిశంకర్‌రెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, అదనపుఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్, తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల్‌దీక్షితులు, ఏవిఎస్ఒ నారాయణతో కలిసి జెఇఒ సదాభార్గవి బెంగుళూరులోని బసవన్నగుడి సమీపంలోని నేషనల్‌కాలేజీ ప్రాంగణంలోని మైదానాన్ని పరిశీలించారు. గ్రౌండ్‌లో భక్తులకు చేయాల్సిన ఏర్పాట్లు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, తాగునీరు, పార్కింగ్ సదుపాయం, వేలామంది భక్తులకు సరిపడేసీటింగ్ ఏర్పాట్లు తదితరాలపై సమీక్షించారు.

## తెలంగాణలో కాంగ్రెస్ విజయం తథ్యం

### అధికారపార్టీపై ప్రజల అసంతృప్తి

### తెలంగాణ సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క



శ్రీకాళహస్తిలో రాహుకేతు పూజలు నిర్వహించుకుంటున్న భట్టివిక్రమార్క

**శ్రీకాళహస్తి, జులై 11, ప్రభాతవార్త:** తెలంగాణలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం తథ్యమని తెలంగాణా సిఎల్పీనేత భట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన కుటుంబసభ్యులతో కలసి శ్రీకాళహస్తీశ్వరుని దర్శనార్థం విచ్చేశారు. ఈసందర్భంగా ఆయనకు ఆలయధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరుతారకశ్రీనివాసులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. ఆలయంలో మహిమాన్వితంగా నిర్వహించే రాహుకేతు పూజలు నిర్వహించుకుని స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయనకు దక్షిణామూర్తి సన్నిధి వద్ద స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, తీర్ధప్రసాదాలను అందించి వేదపండితుల ఆశీర్వచనాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది రానున్న తెలంగాణా ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని, నేడు అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్‌పై ప్రజలు తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారని , అధికారపార్టీ ఆగడాలు, అవినీతి, అరాచకాలుకు ప్రజలకు విసిగిపోయారని, దీంతో కాంగ్రెస్‌పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. రాష్ట్ర విభజనలో తెలంగాణాకు కావాల్సిన కావాల్సిన సదుపాయాలు సమకూర్చిన ఘనత కూడా కాంగ్రెస్‌పార్టీదే అన్నారు. కర్నాటక ఎన్నికల్లో ఏవిధంగా ప్రజలు ఏవిధంగా కాంగ్రెస్‌పార్టీకి అండగా నిలబడ్డారో అదేవిధంగా నేడు తెలంగాణలోకూడా కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు అండగా నిలబడతారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తాము సిద్దంగా ఉన్నామన్నారు. రానున్న ఎన్నికలు ప్రజలకు, ప్రజాస్వామ్యానికి జరిగే ఎన్నికలని ఈఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధినేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు సిద్దంగా ఉన్నారని వివరించారు.

## కుమారస్వామికి విశేషాభిషేకాలు

### భక్తులతో కిట కిట లాడిన ఆలయాలు



**శ్రీకాళహస్తి,జులై 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్య స్వామి ఆలయాలు భక్తులతో కిటకిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖస్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామిఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చిదిద్దుతున్నారు.

**కుమార స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:**

శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

## నారాలోకేష్ సంకల్పం నెరవేరుతుంది

### తిరుపతిలో టిడిపి నేతల సంబరాలు

**తిరుపతి,జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్సీ అరాచకపాలనతో విసిగిపోయిన ప్రజలను పలకరించి,వారి సమస్యలు, కష్టాలు నేరుగా తెలుసుకునేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,యువనేత నారాలోకేష్ యువగళం పాదయాత్ర 2వేల కిలోమీటర్లు విజయవంతం కావడంతో తిరుపతిలో తెలుగుదేశంపార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం ఉదయం తిరుపతి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ, పార్టీ పరిశీలకుడు సురేంద్రకుమార్, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, రాష్ట్రకమిటీ నాయకులు ఆర్‌సి మునికృష్ణ, వి.పుష్పావతి యాదవ్, సూరా సుధాకర్‌రెడ్డి, బుల్లెట్ రమణ; విజయలక్ష్మి, శ్రీధర్‌వర్మ, ఊకా విజయ కుమార్, దంపూరి భాస్కర్ యాదవ్, కంకణాల రజినీకాంత్‌నాయుడు, ఆర్‌పి శ్రీనివాసులు తదితరులు నగరంలో ఎన్టీఆర్ కూడలి నుంచి నాలుక్కాళ్లమండపం వరకు ప్రదర్శన చేశారు. లోకేష్ పాదయాత్ర చేపడిత వైఎస్సార్సీ జగన్ ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు సృష్టించినా పట్టుదలతో లోకేష్ అధిగమించి ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు. 2వేలకిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా తెలుగుదేశం సంకల్పం, ప్రజల సమస్యలు తెలుసుకోవడంలో నారాలోకేష్ విజయం సాధించడంపై నాయకులు ప్రత్యేకంగా వివరించారు. యువనేత లోకేశ్ ఎంతో పట్టుదలతో, సంకల్పంతో ఈ యాత్ర చేపట్టారని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ

నిట్ నెం: 06/TO/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 06.07.2023

కాకినాడ జిల్లాలో 2నం.ల యొక్క పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా విలువ: రూ. 10.70 లక్షలు రెండు పనుల కొరకు. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేది మరియు స్వీకరణ : 13.07.2023 నుండి మ.3.30 గంటలకు 27.07.2023 సా.4.00 గంటలకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్: 0884-2367626.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, కాకినాడ.

DIPR.No. 10140/CL/Advt/1/1/2022-23 తేదీ: 11.07.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ

నెం. 17/DMF/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 05.07.2023

కాకినాడ జిల్లా పర్యవేక్షక ఇంజనీరు పంచాయతీరాజ్ శాఖలో 1 పని చేయుటకు అంచనా విలువ: రూ.34.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ డాక్యుమెంట్లు తేది: 13.07.2023 సా.4.30గం. నుండి http://tender.apeprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్: 2386992-0884.

సం/-. పర్యవేక్షక ఇంజనీర్, పంచాయతీరాజ్ సర్కిల్, కాకినాడ.

DIPR.No. 10147/CL/Advt/1/1/2022-23 తేదీ: 11.07.2023

వార్త

గుర్తుంచుకొని బాధపడే కంటే మరచిపోవడమే మేలు.

-లెటీషియా ల్యాండన్

# మాటల్లోనే మహిళా రక్షణ!


మహిళా రక్షణ కోసం చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా నేరస్తులపై కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా అవేమీ ఆగడంలేదు. అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం. మానవీయ సంబంధాలకు తిలోదకాలిస్తున్నారు. నైతిక విలువలను పట్టించుకోవడం లేదు. అగ్నిసాక్షిగా పెళ్లాడిన భర్తే కాలయముడిగా మారి కర్కశంగా హత్యలు చేస్తున్నారు. సొంత కూతురిపైనే అత్యాచారానికి ప్రయత్నించి మట్టుపెట్టాడు మరొక కామాంధుడు. ఇక ప్రేమించలేదని, అన్నెంపున్నెంఎరుగని అమాయక యువతులను దారుణంగా చంపిన సంఘటనలు కోకొల్లలు. దాదాపు అన్ని సంఘటనల్లోనూ పోలీసులు నిందితులను ఒకటి, రెండు రోజుల వ్యవధిలోనే పట్టుకుంటున్నారు. కటకటల వెనక్కి పంపుతున్నారు. అయినా మార్పురావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా జంకుగొంకులేకుండాపోయింది. మొన్న విశాఖపట్నంలో ఒక మైనర్ బాలికను అదే పాఠశాలలో ప్యూన్‌గా పనిచేస్తున్న ఒక కిరాతకుడు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఆ బాలిక నగ్నంగా ఉన్న ఫొటోలు తీసి బ్లాక్‌మెయిల్ చేసి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలువచ్చాయి. ఆ వ్యక్తితోపాటు మరి కొందరు కూడా ఈనేరంలో పాలుపంచుకున్నట్లు అభియోగాలు వెలువడ్డాయి. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని అమాయకురాలైన ఆ బాలికను చికిత్స కోసం ఆస్పత్రికి పంపించారు. ఇటీవల వివిధ కేసుల్లో నేరస్తుడు అయిన ఒక యువకుడు శిక్ష అనుభవించి బయటకు వచ్చి మరుసటి రోజే ముక్కుపచ్చలారని ఒక బాలికపై అత్యాచారం చేశాడు. గతంలో చెన్నైలో ప్రేమించలేదని ఒక యువతిని అందరు చూస్తుండగా రైల్వేస్టేషన్‌లో కామాంధుడు పొడిచి దారుణంగా హత్యచేశాడు. మొన్న బెంగళూరులో శ్రీకాకుళానికి చెందిన ఒక ఉద్యోగిని ప్రేమ తిరస్కరించినందుకు పట్టపగలు నడిబజారులో పొడిచి చంపాడు. ఉన్మాదిలాగా మారి ఇష్టానుసారంగా కత్తితో ఎక్కడపడితే అక్కడ పొడవడంతో రోడ్డుమీదపడి ఆర్తనాదాలు చేస్తూ ఆ యువతి కన్నుమూసింది. దేశ వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు కోకొల్లలు జరుగుతున్నాయి. ఇక వేధింపులకు హద్దే లేకుండాపోతున్నది. జాతీయ నేరవిభాగం గణాంకాల ప్రకారం 2016-20 మధ్యకాలంలో మహిళలపై లక్షాఅరవైనాలుగువేల అత్యాచార కేసులు నమోదయ్యాయి. కానీ ఒక్క 2020లోనే ఇరవైఎనిమిదివేల నలభైఆరు కేసులు చోటుచేసుకున్నాయంటే ఏ స్థాయిలో పెరిగిపోతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇందులో రెండువందల ఇరవైఆరుకుపైగా సామూహిక అత్యాచార కేసులు రికార్డు అయ్యాయి. రికార్డుకు రాని, వెలుగుచూడని కేసులు ఎన్నో ఉన్నాయి. భారత్‌లో 2020లో నాలుగు లక్షల ఇరవైమూడువేల మంది మహిళలు అదృశ్యమయ్యారు. ఇందులో దాదాపు ఎనభై వేల మంది బాలికలు ఉన్నారు. వారిలో చాలా మంది ఆచూకి లభించడం లేదు. వారు బతికి ఉన్నారో లేదో తెలియక కుటుంబ సభ్యులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. నేరంజరిగిన తర్వాత రికార్డు సమయంలో నిందితులను పట్టుకోగలుగుతున్నారు కానీఅరికట్టేందుకుముందు జాగ్రత్త చర్యలు తీసుకోలేకపోతున్నారనే విమర్శలను కొట్టివేయలేం. నడిరోడ్డుపై మహిళలపై దాడులకు పాల్పడుతున్నా ప్రేక్షకుల్లాగాచూస్తూ వీడియోలుతీసి సామాజికమాధ్యమాల్లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారే తప్ప అడ్డుకునేందుకు ఎవరూ సాహసించకపోవడం దురదృష్టకరం. చదువు సంధ్యలు పెరిగేకొద్దీ ప్రవర్తనలో కూడామార్పు రావాలి. సభ్యత, సంస్కారం పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధి చెంది విజ్ఞానం ఆర్జించేకొద్దీ మంచేదో, చెడేదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. చాలాసంఘటనల్లో నేరస్తులు అంతోఇంతో చదువుకున్నవారే, విద్యావంతులే. కానీ దురదృష్టవశాత్తు అలాంటి విద్యావంతులే ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారు. జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనేకాదు ఆందోళన కలిగిస్తున్నాయి. సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. సంఘటనలు జరిగినప్పుడల్లా ఖండించడం, పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు ప్రకటించడం సాధారణమైపోయింది. మొత్తంమీద ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనే దానికి ఈసంఘటనలు అద్దంపడుతున్నాయి. మరొకపక్క మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ముఖ్యఉద్దేశంతో ఎంతోకృషి జరుగుతున్నది. ఒక్క భారత్‌లోనేకాదు ప్రపంచవ్యాప్తంగా ఎన్నోదేశాలు చట్టాలు చేస్తున్నాయి. ఎన్నెన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాయి. అయినా అవి సరిపోవడంలేదు. ఇప్పటికీ మనచుట్టూ సమాజంలో కోట్లాది మంది మహిళలు పలురకాల హింసలకు గురవుతున్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు లెక్కగడితే స్త్రీని దేవతలా కొలిచే సంప్రదాయం మన భారతావనిలోనే ఉంది. కానీ మహిళలపై జరుగుతున్న హింసలో కూడా భారత్ అగ్రస్థానంలో ఉండడం దురదృష్టకరం. ఏదిఏమైనా మహిళా రక్షణమాటల్లో కాకుండా చేతల్లో చూపాలి. ఈ భారం పాలకులపైనే వేయకుండా స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలి. సమాజం కూడా ఆలోచించాలి. అన్నింటికంటే ముందు పోలీసులు ఈ కేసుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని తిరుగులేని సాక్ష్యాలుసేకరించి నేరస్తులు ఏ పరిస్థితుల్లోనూ తప్పించుకోకుండా కోర్టుల ముందు రుజువు చేసి శిక్షలు వేయించాలి. అవసరమైతే చట్టాలకు మరింత పదును పెట్టాలి. దీనికితోడు ఇలాంటి కేసుల్లో రాజకీయ జోక్యాన్ని తగ్గించాలి. అప్పుడే నేరస్తుల్లో చట్టమన్నా, పోలీసులన్నా భయభక్తులు ఏర్పడతాయి. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన సమయమిది.

ప్రతి మతం చెబుతుంది. తన మీద తనకు నమ్మకం లేనివాడే నాస్తికుడు అని.



స్వామి వివేకానంద

దూరంగా ఉన్నా ఎప్పుడూ మనసులో ఉండేవారు నిజంగా దగ్గరగా ఉన్నట్లే. దగ్గరగా ఉన్నా ఎప్పుడూ మనసులో లేనివారు దూరంగా ఉన్నట్లే.



చాణక్యుడు

## ప్రజావాక్కు



### పాడి రైతులకు మొండిచెయ్యి!

**అమూల్‌తో** రాష్ట్ర పాడి రైతులకు వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరుతుందని ముఖ్యమంత్రి చెబుతున్న మాటల్లో నిజం లేదు. గత నాలుగు సంవత్సరాలుగా అమూల్‌ని ప్రమోట్ చేయడం కోసం ప్రజాధనం వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చుపెట్టింది. అయినా పాడి రైతులకు ఒరిగింది ఏమీ లేదు. తాము అధికారంలోకి వస్తే సహకార పాల డైరీలకు పాలు పోస్తే ప్రతి లీటరు పాలకు నాలుగు రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్న హామీని తుంగలో తొక్కి కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. పశువుల బీమా అతీగతీ లేదు. పశువైద్యుల నియామకాల్లేవు. ప్రజల్లో ప్రతివర్గాన్ని మభ్యపెట్టి ఓట్లు దండుకున్నారు. అందరినీ మోసగించారు. పాలకులకు రానున్న ఎన్నికల్లో భంగపాటు తప్పదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రేషన్ కార్డులు అందివ్వాలి

**సంక్షేమ** పథకాలకోసం విధించిన నిబంధనల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేలాది మంది పేద, కింది, మధ్యతరగతి ప్రజలు అర్హులుకాకుండాపోతున్నారు. దీంతో వార్డుగా, గ్రామసచివాలయాలు, ప్రజాప్రతినిధులు చుట్టూ సంవత్సరాలు తరబడి తిరిగినా ప్రయోజనం లేకుండాపోతుంది. రేషన్‌కార్డు లేకపోవడంతో ఉచితంగా ఇచ్చేరేషను బియ్యం, పింఛను, ఆరోగ్యశ్రీ లాంటి ముఖ్యమైన సంక్షేమపథకాలకు కూడా కొంతమంది సామాన్యులు దూరంగాఉంటున్నారు. జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్షలాంటివి కార్యక్రమాలు చేసినాఅర్హులు అందరికీ సంక్షేమ పథకాలు అందడంలేదు. రేషన్‌కార్డులు లేక సంక్షేమ పథకాలు అందక సామాన్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వి.ఆర్.వో లాంటి వారితో సోషల్ ఆడిట్ ద్వారా ఆర్థిక పరిస్థితి నిర్ధారించి అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి.

-బి.బి.రామకృష్ణారావు, కాకినాడజిల్లా

### చేపల చెరువుల నిర్మాణం

**తెలంగాణ** రాష్ట్రంలోకూడా చేపలచెరువు నిర్మాణం కోసం రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలి. రైతుల పంట పొలాల్లో నీటి వసతి ఉన్న రైతులకు చేపల పెంపకం తగిన శిక్షణ ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి మార్గంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపల పెంపకానికి చేపల చెరువులను నిర్మించాలి. తెలంగాణ రాష్ట్రంలోనిచెరువులలో ప్రభుత్వం చేప పిల్లల పెంపకం చేస్తుంది. చేపల మార్కెట్‌లో చేపలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి..

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ధరలను అదుపు చేయాలి

**దేశవ్యాప్తంగా** నిత్యావసర వస్తువుల ధరలు వేగంగా పెరుగుతూ సామాన్యులకు భారం అవుతున్నాయి. ప్రస్తుతం టమోటా ధరకిలో 100రూపాయలు పైగానే ఉంది. ఇదే టమోటా రెండు నెలల క్రితం మార్కెట్‌లో కిలో ధర ఒకరూపాయి కూడా లేకపోవడంతో రైతులు పొలాల్లోనే వదిలేయడం బాధాకరం. కూరగాయలు, పప్పుధాన్యాలు, పాలు, ఇతర నిత్యావసరాలధరలు అన్నీ ఆకాశాన్నంటాయి. అందువల్ల సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించడంతోపాటు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి. తక్షణ ఉపశమన చర్యలతోపాటు సమగ్ర ప్రణాళికలు దీర్ఘకాలికంగా అమలు చేయాలి.

-భావన నరేష్‌చంద్ర, వానపల్లి

### కాలదోషం పట్టిన దిశ చట్టం?

**రాష్ట్రంలో** మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు సమర్థవంతంగా అరికట్టడానికి 2019లో దిశచట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఆచట్టంలో అనేకలోపాలు కేంద్ర న్యాయశాఖగుర్తించి లోపాలు సరిచేసి బిల్లును మరోసారి పంపించామన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం దాదాపు నాలుగు సంవత్సరాలు గడిచినా ఆ బిల్లు చట్టంగా తీసుకురావడానికి ఎటువంటి ప్రయత్నం చేయనట్లు అవగతం అవుతుంది. మహిళలపై అత్యాచారాలు తగ్గకపోగా రోజు రోజుకు పెరుగుతున్నాయి. పరిస్థితి ఎక్కడ వరకు వచ్చిందంటే మహిళలపై అఘాయిత్యాలకు వేధింపులకు పోలీసులపైనే కేసులు నమోదు అవుతున్నాయి. పాలకుల మాటలు, ప్రగల్భాలు తప్పితే ఆచరణలో మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు అనిచెప్పడానికి దిశ చట్టం ఓ ఉదాహరణ.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎమ్మెల్యేలదే తప్పా?

**ఈ అవినీతి** ఎమ్మెల్యే మాకు వద్దు అని పలు నియోజకవర్గాల్లో అధికార వైకాపా కార్యకర్తలు గగ్గోలు పెడుతూ తమ అసమ్మతి తెలియచేస్తున్నారు. నిజానికి ఈ ఎమ్మెల్యేలందరూ చాలా డబ్బు ఖర్చుపెట్టి ఎన్నికల్లో విజయం సాధించారు. ఖర్చుపెట్టిన దానికి నాలుగు రెట్లు సంపాదించడానికి అవకాశం కల్పిస్తామన్న హామీ తోనేవారుబరిలోకిదిగారు. మరలఎన్నికల్లో గెలవాలంటే మరింత ఖర్చుపెట్టాలి? ఇళ్లస్థలాల నుంచి మట్టి, ఇసుక, కొండలు, గుట్టలు అన్నీ కబళిస్తున్నారు. ఇందుకు పాలకులదే బాధ్యత కాదా? ఈ దోపిడీలో అసలు ముద్దాయి ఎవరో కార్యకర్తలు గుర్తించాలి.

- గడ్డిపాటి శ్రీహరి, పోతునూరు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రహదారి భద్రతపై అధ్యయనం అవసరం

*ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ వాహనాలను నడిపేవారిపై పరస్పర సమన్వయంతో రవాణాశాఖ, పోలీసు శాఖలు కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నవారిలో సింహభాగం ఉత్పత్తిశక్తిగా కొనసాగుతున్న యువతే ఉంటున్నందున తల్లిదండ్రులు తమపిల్లలు కౌమార దశకు చేరుకునే క్రమంలో మిగతాజీవన నైపుణ్యాలతోపాటు భద్రతతో కూడిన రహదారి ప్రయాణాలకు సంబంధించిన నైపుణ్యాలను కలగలిపి అందించాలి. ప్రభుత్వాలు సైతం రోడ్‌సేఫ్టీ నియమాలను పాఠ్యప్రణాళికలో చేర్చి విద్యార్థులకు బోధించాలి.*



డాక్టర్ నీలం సంపత్

దేశంలో మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవేస్ గతేడాదికి సంబంధించిన రోడ్డు ప్రమాదాల నివేదిక తాలూకు గణాంకాల ప్రకారం సరైన కూడళ్లు లేని మూలంగా మెట్రోనగరాల్లో జరుగుతున్నరోడ్డు ప్రమాదాలలో దేశంలో మన రాష్ట్ర రాజధాని హైదరాబాదే నెంబర్ వన్. అదే విధంగా ట్రాఫిక్ నియంత్రణలేని కూడళ్లలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలోసైతం దానిదే ద్వితీయ స్థానం. మద్యం మత్తులో వాహనాలు నడపడంతోపాటు వాహనాలు అదుపుతప్పడం ద్వారా జరుగుతున్న ప్రమాదాలలో మూడోస్థానం. బ్లాక్‌స్పాట్స్‌ల మూలంగా, బోల్తా పడడం ద్వారా, టీ జంక్షన్ల వద్ద జరుగుతున్న ప్రమాదాలలో నాలుగోస్థానం. ఎదురెదురుగా ఢీకొట్టడం ద్వారా జరుగుతున్న ప్రమాదాలలో ఐదోస్థానం. కాగా మితిమీరిన వేగంతో నడుపుతున్న మోటారు కార్లు, లారీలు, ఇతర వాహనాలతోపాటు హెల్మెట్ లేకుండా నడుపుతున్న ద్విచక్ర వాహనాల ప్రమాదాలలో ఆరో స్థానం. రోడ్లపై ప్రమాదకరమైన గుంతలతోపాటు లైసెన్సులు లేకుండానే వాహనాలు నడుపుతున్నవారి మూలంగా సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలలో ఎనిమిదో స్థానం. అదే విధంగా రాష్ట్రంలో విస్తరించి ఉన్న జాతీయరహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలోనూ ఎనిమిదో స్థానంతో మన రాష్ట్రం అన్ని రకాలరోడ్డు ప్రమాదాల్లో దేశంలోనే తానే తొలి పది స్థానాలలో కొనసాగుతున్న అప్రతిష్టను మూటగట్టుకోవడం దురదృష్టకరం. దేశ సరిహద్దుల్లో యుద్ధభూమిలో సిపాయిల కన్నా రహదారులపై ప్రయాణించే వ్యక్తులే ఎక్కువ ప్రమాదాల బారినపడి మృత్యువాతపడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఏతావాతా అన్ని ఘోర రోడ్డు ప్రమాదాలకు కారణం మానవ తప్పిదాలే. అందులో మరీ ముఖ్యంగా అతివేగంతో వాహనాలను నడపడంతోపాటు మద్యంమత్తులో వాహనాలు నడపడం, ఏకాగ్రతను కోల్పోవడం, దృష్టిమరలడం, అలసిపోయి నిద్రలోకి జారుకోవడం, నిర్లక్ష్యంగా వాహనాలను నడపడంతోపాటు రహదారుల నిర్మాణ, నిర్వహణలోపాలే కాకుండా డ్రైవర్లు, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడాలే ప్రధాన కారణాలుగా రుజువవుతున్నాయి. నిన్నటికినిన్న హైదరాబాద్ మహానగరంలో లైసెన్స్‌లేని ఓ యువకుడు అపరిమిత వేగంతో నడిపిన కారు మూలాన ఉదయం వాకింగ్ చేస్తున్న తల్లీకూతుళ్ల మరణంతోపాటు బైక్ అత్యంత వేగంతో ఢీకొట్టిన ఫలితంగా పాఠశాలకు వెళ్తున్న బాలిక మరణం. రహదారిపై తన స్కూటీపై తన మానాన తాను వెళ్తున్న జీహెచ్ఎంసి ఉద్యోగిని అతి వేగంగా వచ్చిన ఓ బిఎండబ్ల్యూ కారు ఢీకొట్టి ప్రాణాలు తీసిన ఉదంతాలేకాదు, హైదరాబాద్ మహానగరంలో ఫ్లైఓవర్లపై నుండి కిందపడడం ద్వారానే కాకుండా జనసమ్మర్దం అధికంగా ఉన్న రద్దీప్రాంతాలలో కూడళ్లలో జంక్షన్లలోనే కాదు జాతీయ రహదారులపై కంటైనర్లు, లారీలలాంటి భారీ వాహనాలు పదుల సంఖ్యలో అమాయకులైన పాదచారులు, ప్రయాణికుల ప్రాణాలను తీస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మొన్న వేకువ జామున నాలుగు గంటలకు పొరుగు రాష్ట్రంలో కడప శివారు ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌ల అధికారిక వాహనాన్ని అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టిన ఫలితంగా విధినిర్వహణలో సదరు అధికారులు మరణించడంగుండెల్ని పిండేస్తోంది. ఆదిలాబాద్‌లో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు ప్రయాణికుల హఠాన్మరణం. అత్యంత సురక్షిత ప్రయాణానికి హామీని కలిగించే ఓల్వో బస్సులు సైతం డివైడర్లను ఢీకొట్టి పదులసంఖ్యలో ప్రయాణికులను అగ్నికీలలకు ఆహుతి చేస్తున్నాయి. పత్రికలు, ప్రసార సాధనాలలో రోడ్డుప్రమాదాలకు సంబంధించిన వార్తలే పతాకశీర్షికలుగా కనపడుతున్న వైనం బాధాకరం. మిగతా అన్ని మౌలికాంశాలను గాలికొదిలి కేవలం ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడే



వారిపై భారీ జరిమానాలు విధించడం లాంటి చర్యలు తీసుకుంటే చాలు రోడ్డు ప్రమాదాల నివారణ దానంతటఅదే జరిగిపోతుందనే భ్రమతో ప్రభుత్వాలు పనిచేస్తున్న వైనంవిస్తుగొలుపుతోంది. నిజానికి రహదారులపై తిరుగుతున్న వాహనాలలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది కొరత మూలాన వారి వలలో చిక్కుకునే వారి శాతం సింగిల్ డిజిట్ దాటడం లేదు. మరోవైపు ట్రాఫిక్ విధులను నిర్వర్తిస్తున్న పోలీసుల్లో అధికశాతం మంది సదరు డ్యూటీని పనిష్మెంట్‌గా భావించే క్రమంలో చిత్తశుద్ధితో పనిచేయలేకపోతున్నారే మోననే భావన కూడా వ్యాప్తిలోఉంది. ఫలితంగా రోడ్డుపై తిరగాడుతున్న వాహన చోదకులలో ట్రాఫిక్ వలలో చిక్కుతున్న వారు కేవలం తొమ్మిది శాతం మందే అని సర్కారు లెక్కలే స్పష్టంగా చెబుతున్నాయి. వారిపై జరిమానాల కొరడా విధిస్తే మిగతా 91 శాతం మంది వాహన చోదకుల ప్రవర్తన ఎలామారుతుందో బోధపడడం లేదు. ఇకపోతే బ్లాక్‌స్పాట్లను గుర్తించి హెచ్చరికలు చేయడం కాదు. వాటిని తొలగించడం ద్వారా ప్రమాదాలకు ఆస్కారమే లేని రహదారులను నిర్మించాలి. రహదారులపై అనునిత్యం తిరుగాడే వాహనాల ఫిట్‌నెస్‌పై ఫోకస్‌పెట్టాలి. డ్రైవర్లుగా లైసెన్స్‌లను పొందగోరే అర్హులైన వ్యక్తుల నైపుణ్యాలను శాస్త్రీయంగా పరీక్షించి లైసెన్సులను జారీచేయాలి. కాలానుగుణంగా వాహనాల తయారీలో వస్తున్న మార్పులకనుగుణంగా డ్రైవింగ్ కళాశాలల్లో నిపుణులచేత డ్రైవర్ల సామర్థ్యాన్ని అప్‌గ్రేడ్ చేసే శిక్షణాతరగతులు నిర్వహించాలి. ఇబ్బడిముబ్బడిగా రోడ్లపై తిరుగుతున్న వివిధరకాల వాహనాలకు, వాటి డ్రైవర్లకు సేఫ్ డ్రైవింగ్ స్కిల్స్‌ని నేర్పే ట్రాఫిక్ పాలసీని రూపొందించి అమలుపరచాలి. కాలానుగుణంగా మోటార్ వాహనాల నిర్మాణంలో అవి కలిగివుండే ఫీచర్లలో వస్తున్న మార్పులతోపాటు వాటినిఉపయోగిస్తున్న వినియోగదారుల డ్రైవింగ్ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేస్తూ, సదరు వాహన అవసరాలకు సరిపడే రహదారుల నిర్మాణంతోపాటు లైసెన్సింగ్ విధానాన్ని రూపొందించి అమలుచేసే క్రమంలో మోర్త్‌చేసుకున్న కృషి అభినందనీయమే. అయితే 68 లక్షల కిలోమీటర్ల రోడ్ల విస్తీర్ణతతో కొనసాగుతున్న అమెరికా తర్వాత 63.7లక్షల కిలోమీటర్ల రోడ్డు విస్తీర్ణతతో ప్రపంచంలో రెండవస్థానానికి చేరుకున్న మనదేశంలో 140కోట్లపైచిలుకు ప్రజలు రోడ్డు యూజర్లుగా మారి సదరు రహదారులపై ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తూ తమ ప్రయాణాన్ని కొనసాగించాలి. రెండేళ్ల క్రితం మోర్త్ మార్గదర్శకాలననుసరించి ప్రభుత్వం పారిశ్రామిక రంగం, అకాడెమియా పరిపూర్ణ భాగస్వామ్యంతో కృత్రిమ మేధస్సు ఆధారంగా డేటా ఎనలటిక్స్ తోడ్పాటుతో 2025వ సంవత్సరం వరకు 50శాతం రోడ్డుప్రమాదాలను నివారించే లక్ష్యంతో మహారాష్ట్రలో ప్రారంభమైన ఐరాస్టే ప్రాజెక్టు అమలు ఊసేతీయడంలేదు. ప్రపంచబ్యాంకు ప్రాయోజిత ఐరాడ్ పథకం అమలు ద్వారా ప్రమాదాల డేటాబేస్ తయారీ అందనిద్రాక్షగా మారుతోంది. రాజస్థాన్, ఢిల్లీ లాంటి ఇతర రాష్ట్రాలలో అమలుపరుస్తున్నా మన రాష్ట్రం దానిని కాగితాలకే పరిమితం చేయడం గమనార్హం. మోర్త్ తన రహదారిభద్రత కేలండర్‌లో భాగంగా ప్రతియేడాది దేశంలో జనవరినెలలో రహదారి భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్న వైనం ఓ సాంప్రదాయంగా కొనసాగుతోంది. అయితే సర్కారువారు యేటా తయారుచేసే నేరాల గణాంకాల ప్రకారం జనవరి మాసంలోనే అధికశాతం రహదారి ప్రమాదాలు జరుగుతుండడాన్ని పరిశీలించినప్పుడు డిసెంబర్ ఆఖరి వారంలో ప్రారంభమయ్యే క్రిస్మస్ పండగతోపాటు న్యూ ఇయర్ వేడుకలే అధికరోడ్డు ప్రమాదాలకు కారణమవు తున్నందున జాతీయరహదారి భద్రతా ఉత్సవాలను నవంబర్‌లేదా డిసెంబర్ మాసాలలో జరిపితే సదరుఉత్సవాల అవగాహనతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చనే రవాణా రంగనిపుణుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిందే. ఐక్య రాజ్యసమితి నిర్దేశాలననుసరించి ప్రపంచబ్యాంకు ప్రాయోజిత పథకాల అమలు కోసం వందలకోట్ల రూపాయల నిధులను రహదారి ప్రమాదాల నివారణ కోసం ఖర్చుచేస్తున్నప్పటికీ ఘోర రోడ్డుప్రమాదాలను అరికట్టలేకపోతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఆధునిక మానవుల జీవనంలో అనివార్యమైన భాగంగా మారిన రహదారి ప్రయాణాన్ని పూర్తి భద్రతతో కొనసాగించడానికి అవసరమైన ట్రాన్స్‌పోర్ట్ పాలసీని రూపొందించడంతోపాటు దానిని అమలు పరచడానికి అవసరమైన స్థాయిలోయమ్.వి.ఐ, ఎ.యమ్.వి.ఐల నియామకాలను సత్వరమే పూర్తిచేయాలి. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ వాహనాలను నడిపేవారిపై పరస్పర సమన్వయంతో రవాణాశాఖ, పోలీసు శాఖలు కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నవారిలో సింహభాగం ఉత్పత్తిశక్తిగా కొనసాగుతున్న యువతే ఉంటున్నందున తల్లిదండ్రులు తమపిల్లలుకౌమార దశకుచేరుకునేక్రమంలో మిగతాజీవన నైపుణ్యాలతోపాటు భద్రతతో కూడిన రహదారి ప్రయాణాలకు సంబంధించిన నైపుణ్యాలను కలగలిపి అందించాలి. ప్రభుత్వాలు సైతం రోడ్‌సేఫ్టీ నియమాలను పాఠ్యప్రణాళికలో చేర్చి విద్యార్థులకు బోధించాలి. ●

# పాఠశాల విద్యకు పట్టం కట్టేదెప్పుడు!


మధుపాళీ

ప్రపంచదేశాల్లో అతిపెద్ద విద్యావ్యవస్థగా పేరొందిన సువిశాల భారతంలో 14.9 లక్షల పాఠశాలలు, 95 లక్షల ఉపాధ్యాయులు, 26.5 కోట్ల విద్యార్థినీవిద్యార్థులు ఉన్నారని తెలుస్తున్నది. 2021-22 విద్యాసంవత్సరానికి సంబంధించిన తాజా నివేదిక ఆధారంగా వివిధ రాష్ట్రాల/ కేంద్రపాలిత ప్రాంతాల 'ఫెర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్', పిజిఐ'లను నిర్ణయించి పలు ఆసక్తికరమైన విశ్లేషణలను బహిర్గతపరచింది. పాఠశాల విద్యపట్ల స్పష్టమైన శాస్త్రీయ అధ్యయనానికి ఆధారంగా ఇండికేటర్లతోపాటు వాటి వెయిటేజీ పాయింట్లుగా బోధన ఫలితాలు (లెర్నింగ్ అవుట్‌కమ్స్, వెయిటేజ్ 240 పాయింట్లు) అందుబాటు (ఆక్సెస్, వెయిటేజ్ 80పాయింట్లు), మౌలిక వనరులు/ ఇతర వసతులు/ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఫెసిలిటీస్, వెయిటేజ్ 190 పాయింట్లు) సమాన అవకాశాలు (ఈక్విటీ వెయిటేజ్ 260 పాయింట్లు)పాలన పద్ధతులు(గవర్నెన్స్ ప్రాక్టీస్, వెయిటేజ్ 130 పాయింట్లు), ఉపాధ్యాయ విద్య, శిక్షణ (టీచర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రేనింగ్, వెయిటేజ్ 100 పాయింట్లు) అనబడే ముఖ్య అంశాలను తీసుకొని నివేదిక విడుదల చేశారు. వివిధ రాష్ట్రాలకు లభించిన పాయింట్లు ఆధారంగా వివిధ రాష్ట్రాలు యూటీలను దక్ష్, ఉత్కర్ష్, అతి ఉత్తమ్, ఉత్తమ్, ప్రచేష్ట, అకాన్స్ గ్రూపులుగా వర్గీకరించారు. పిజిఐ 2.0 ఆధారంగా లభించిన పాయింట్లను బట్టి 940పైగా అత్యున్నత పాయింట్లు పొందిన రాష్ట్రాలు/యూటీలకు 'దక్ష్'గ్రేడ్‌ను కనిష్టంగా 460 పాయింట్లు లోపు పొందితే అకాన్షీ-3 గ్రేడ్‌ను ఇవ్వడానికి నిర్ణయించారు. అత్యున్నత 'దక్ష్' ఉత్కర్ష్, అతి ఉత్తమ్, ఉత్తమ్ గ్రేడ్‌లను ఏ ఒక్క రాష్ట్రంకూడా పొందలేకపోవడం విచారంగా ఉన్నది. తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 543.8 పాయింట్లతో ప్రచేష్ట-3 గ్రేడ్‌ను 479.9 పాయింట్లతో తెలంగాణ అకాన్షీ-1, గ్రేడ్‌ను పొంది జాబితా దిగువన చోటును పొందడం మనకు విచారకరంగా ఉన్నది. లెర్నింగ్ అవుట్‌కమ్స్‌లో ఎపికి 47.80, తెలంగాణకు 36.60 పాయింట్లు, విద్యాలయ అందుబాటు(ఆక్సెస్)లో ఎపికి 61.30, తెలంగాణకు 53.70 పాయింట్లు, మౌలిక వసతుల్లో ఎపికి 83.97, తెలంగాణకు 56.19 పాయింట్లు, సమాన అవకాశాల కల్పనలో ఎపికి 222.95, తెలంగాణకు 219.54 పాయింట్లు, ప్రభుత్వ పాలనలో ఎపికి 67.48, తెలంగాణకు 5330 పాయింట్లు, టీచర్ ఎడ్యుకేషన్ శిక్షణలో ఎపికి 60.29పాయింట్లు, తెలంగాణకు 60.58 పాయింట్లు లభించాయని నివేదికస్పష్టం చేసింది. ఉచిత పాఠశాల విద్యను అందరికీ అందుబాటులో ఉంచడం, డ్రాప్ అవుట్లను తగ్గించడం, నమోదులు పెంచడం, ఉన్నత విద్యవైపు పయనించేలా చర్యలు తీసుకోవడం నిరంతరం జరగాలి. పాఠశాల పరిసరాల పరిశుభ్ర వాతావరణం, సురక్షిత తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, ఆటస్థలం, కంప్యూటర్ ఉపకరణాలు, ఇంటర్నెట్ గ్రంథాలయం, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, వినోద వనరులు లాంటివి కల్పించడం అరుదుగా కనిపిస్తున్నది. సమాజంలోని అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను కల్పించడం, ఉన్నత విద్య నమోదును పెంచడం నిరంతరం జరగాలి. విద్యార్థులు హాజరు, అర్హత కలిగిన ఉపాధ్యాయుల నియామకాలు, ఉపాధ్యాయ ఖాళీలనుపూరించడం లాంటిచర్యలు చేపట్టాలి. సమయానుకూలంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక అంశాల్లో తరచుగా ఉపాధ్యాయులకు సరైన శిక్షణలు ఇవ్వడంతోపాటు దేశవ్యాప్తంగా నాణ్యమైన ఉపాధ్యాయ విద్యను అందుబాటులో ఉంచడం తప్పనిసరి అని తెలుగురాష్ట్రాల ప్రభుత్వాలు గమనించి రానున్న రోజుల్లో పాఠశాల విద్యను దేశంలోనే అత్యున్నత దశకు చేర్చాలి. ●

# సమస్యల సుడిగుండంలో 'వృద్ధభారత్'

నేదునూరి కనకయ్య

మానవ సమాజంలో అనుభవం 'జ్ఞానం' వారసత్వ సంపదను, సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించే సమూహమే వృద్ధులు. మనదేశంలో 60 యేళ్లు పైబడిన వారిని వృద్ధులు, సీనియర్ సిటిజన్‌లు అంటారు. మానవ జీవితంలో వృద్ధాప్యం అనివార్యమైన, తప్పించుకోలేని దశ. ఈ వాస్తవాన్ని విస్మరించి అనేక కుటుంబాలు, సమాజం వృద్ధులను భారంగా భావిస్తున్నారు. వృద్ధులపై వేధింపులు ప్రపంచవ్యాప్త సమస్య. అభివృద్ధి చెందిన, అభివృద్ధిచెందుతున్న దేశాల్లో వృద్ధులపై జరుగుతున్న పలురకాల హింసలు జటిల సామాజిక సమస్యగా పరిణమించిందని సామాజికవేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక, ఆర్థిక, ఆరోగ్యం నిర్లక్ష్యం వృద్ధులకు శాపంగా పరిణమించింది. వృద్ధులకు ఆహారం, ఔషధాలు, భద్రత లేకపోవడం ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం వల్లవృద్ధులు అనాథలుగా మారుతున్నారు. పౌష్టికాహారం పరిశుభ్రత, సహాయం, సకాలంలో వైద్య ఆరోగ్య చికిత్సలాంటి ప్రాథమిక అవసరాలు వారికి అందుబాటులో లేకపోవడం, వృద్ధులను బెదిరించడం, అరవటం, తిట్టడం, కొట్టడం మొన్నగు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వృద్ధుల మీద జరుగుతున్న హింస నివారణకు చర్యలు సమావేశాలు నిర్వహించి వృద్ధుల సంక్షేమం పునరావాసం హక్కుల రక్షణకు ప్రభుత్వాలు విధానాలు రూపొందించాలి. ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులో సంపద పంపిణీలో వృద్ధుల అభివృద్ధిసంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఉచిత వైద్యసేవలు, రవాణా సౌకర్యాలు కల్పించాలి. ఐక్య రాజ్యసమితి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక పెద్దల దుర్వినియోగాన్ని మానవ హక్కుల సమస్యగా పేర్కొనడం గమనార్హం. 2030 నాటికి ప్రపంచ వృద్ధుల జనాభా 1.4 బిలియన్స్‌కు చేరుతుందని అంచనా వేయబడింది. జనాభాలో నాలుగు నుండి ఆరు శాతం వృద్ధులు ఏదోఒక రకమైన దుర్వినియోగానికి గురవుతున్నారని పలు సామాజిక ఆర్థిక ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో వృద్ధుల జనాభా 1951-1991 సంవత్సరాలమధ్య 20 మిలియన్లు ఉండగా 1991-2001 సంవత్సరాల మధ్య 57 మిలియన్లకు పెరిగింది. 2050 నాటికి వృద్ధులసంఖ్య దాదాపు 324మిలియన్లకు పెరుగుతుందనిఅంచనా. ప్రపంచంలో అత్యధికసంఖ్యలో వృద్ధులు ఉన్న దేశంగా భారతదేశం 'వృద్ధాప్యదేశం' అనే గుర్తింపు పొందింది. 2001 గణాంకాల ప్రకారం 75శాతం మంది వృద్ధులు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. వృద్ధుల్లో 48.2 శాతం మహిళలు వీరిలో 55 శాతం మంది వితంతువులు మొత్తం 73 శాతం మంది వృద్ధులు నిరక్షరాస్యులు. శారీరక శ్రమపై ఆధారపడినవారు. రెక్కాడితే డొక్కాడని స్థితిలో జీవితాలను సాగదీస్తున్నారు. మూడింట ఒకవంతు మంది దారిద్ర్యరేఖ కింద జీవిస్తున్నారని నివేదికలో తేలింది. 66 శాతంమంది వృద్ధులు తగిన ఆహారం దుస్తులు నివాసం లేకుండా



దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపుతున్నారు. 90శాతం మంది ప్రైవేట్ అసంఘటిత రంగానికి చెందినవారు సాధారణ ఆదాయ వనరులులేవు. కనీస అవసరాలు తీర్చుకోలేని దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపుతున్నారు. భారతదేశంలో 60యేళ్లు వయసు పైబడిన వృద్ధులసంఖ్య దాదాపు 17కోట్లు వీరిలో 71శాతం గ్రామాల్లో 29శాతం. పట్టణాలలో నగరాలలో నివసిస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాకముందు మనదేశంలో ప్రజల సగటు జీవితకాలం 32 సంవత్సరాలు. దేశంలో ఆధునిక వైద్య ఆరోగ్య సౌకర్యాలు ఆధునిక చికిత్సవిధానాలు అందుబాటులోకి వచ్చాయి. పౌష్టికాహారం ఆరోగ్యంపట్ల అవగాహనపెరిగింది. జీవన ప్రమాణాలు మెరుగుపడడంవల్ల నేడు ప్రజల సగటు జీవితకాలం 70ఏళ్లకు పెరిగింది. దేశంలో వృద్ధులు ద్వంద్వ వైద్యసమస్యలతో బాధపడుతున్నారు అనగా సంక్రమించే నాన్ కమ్యూనికేబుల్ వ్యాధులతో బాధపడుతున్నారు. 70 శాతంకంటిచూపు సమస్య, 16శాతం వినికిడి సమస్య, 46శాతం గుండెజబ్బులు, 21 శాతం మధుమేహం, 12 శాతం నిద్రలేమి, ఒత్తిడి మానసిక సమస్యలతో బాధపడుతున్నారు. రోగనిరోధక శక్తి క్షీణత, సంబంధిత శారీరక మార్పులు అంటు వ్యాధులు, క్షయలాంటి వ్యాధులను వృద్ధులు ఎదుర్కొంటున్నారు. శ్వాసకోశ రుగ్మతల వల్ల 10 శాతం మరణాలకు కారణమవుతున్నారు. 81శాతం వృద్ధులు ఆధునిక సమాజంలో పెరుగుతున్న ఒత్తిడి మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. 77శాతం మందిఅత్తగారు కోడళ్ల మధ్య విబేధాలు ఉన్నట్లు సర్వేలో తేలింది. ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులు 9శాతం ఉన్నారు. హెల్ప్‌ఏజ్ ఇండియా చేసినసర్వే ప్రకారం 47శాతం వృద్ధులు తమ ఆర్థిక ఆరోగ్య అవసరాల కోసం తమ సంతానంమీద ఆధారపడి జీవిస్తున్నారు. 37శాతం ప్రభుత్వం అందించే పెన్షన్ల మీద ఆధారపడి జీవితాలను నెట్టుకొస్తున్నారు. వృద్ధులో సగం మంది తీవ్రమానసిక ఒత్తిడితో జీవితాలను గడుపుతున్నారు. విదేశీ చదువు, విదేశీ కొలువుపై మోజుతో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడంవల్ల దేశజనాభాలో 12 శాతంఉన్న వృద్ధుల్లో మహిళలు, పురుషులు వృద్ధాశ్రమాల్లో జీవిస్తున్నారు. వృద్ధుల సంరక్షణ కొరకు చట్టాలు, పలు పథకాలు రాజ్యాంగపరమైన హక్కులున్నాయి. రాజ్యాంగంలోని 41, 46 ప్రకరణలు వృద్ధుల సౌకర్యం గురించి తెలియచేస్తున్నాయి. భారతీయ హిందూ వివాహ చట్టం 1956లోని 20వ సెక్షన్ వృద్ధుల తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత గురించి చెబుతుంది. సిపిసిలోని 125వ సెక్షన్ తల్లిదండ్రులు తమ సంతానంనుండి జీవనభృతి కోరవచ్చు. వృద్ధులు, తల్లిదండ్రుల నిర్వహణ సంక్షేమ చట్టం 2007 ప్రకారం వారసులు తమ సంతానం వృద్ధుల కనీస అవసరాలు తీర్చాలి. వృద్ధుల దుర్వినియోగం, వృద్ధులపై వేధింపులు జరిగినప్పుడు పోలీసులకు లేదా స్థానిక దుర్వినియోగం నిరోధక సంస్థకు నివేదించాలి. వృద్ధుల వేధింపులు నివారణకు కావలసిన సమాచారాన్ని అందించే నేషనల్ సెంటర్ ఆన్ లాఅండ్ ఎల్డర్స్‌రైట్స్ లాంటి పోర్టర్లు అందుబాటులో ఉన్నాయి. వృద్ధుల వేధింపులకు సంబంధించిన వార్తలు సమాచారాన్ని మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. తల్లిదండ్రులను పోషించని ప్రభుత్వ ఉద్యోగుల మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ●

(రచయిత: అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం)

# బంగారం స్మగ్లింగ్: ఎస్ఐ అరెస్టు

## ఆయన ఇంటి నుంచి బ్లాంక్ చెక్ స్వాధీనం



**సూరత్, జులై 11:** దాదాపు 25 కోట్ల విలువైన బంగారం స్వాధీనానికి సంబంధించి ఓ పోలీసు అధికారిని డిఆర్ఐ అధికారులు అరెస్టు చేసినట్లు మంగళవారం అధికారి ఒకరు చెప్పారు. సూరత్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పేస్టు రూపంలో బంగారాన్ని స్వాధీనం చేసుకున్న విషయం విదితమే.సూరత్ విమానాశ్రయంలోని ఇమ్మిగ్రేషన్ కార్యాలయంలో విధులు నిర్వహించిన ఎస్ఐ పరాగ్‌దవే 48.2 కిలోల బంగారం ముద్ద ను స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నిస్తూ దొరికాడని డిఆర్ఐకి చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాయన్ సుఖద్వాలా తెలిపారు. అయితే సదరు ఎస్ఐ, ముగ్గురు విమానప్రయాణికులు తెచ్చిన బంగారంలో కొంతభాగాన్ని విమానాశ్రయంలోని శౌచాలయంలో దాచి ఉంచి స్మగ్లింగ్‌కు పాల్పడ్డాడని ఆయన అన్నారు. ఎస్ఐ దవేను విచారణ నిమిత్తం రెండురోజులపాటు డిఆర్ఐ కస్టడీకి మంగళవారం స్థానిక కోర్టు రిమాండ్ చేసినట్లు చేసినట్లు సుఖద్వాలా అన్నారు. షార్జా నుంచి సూరత్ విమానాశ్రయంలో దిగిన ముగ్గురు ప్రయాణికులను బంగారం స్మగ్లింగ్‌కు పాల్పడినందుకు అరెస్టు చేశారు. వీరు బంగారాన్ని పేస్టు రూపంలో తెల్ల రంగు ప్యాకెట్లలో దాచి తెచ్చారని సుఖద్వాలా అన్నారు. సదరు ప్రయాణికులు ఆ బంగారాన్ని ఇమ్మిగ్రేషన్ చెక్‌పాయింట్ వద్ద స్క్రీనింగ్ నుంచి తప్పించేందుకు దాన్ని అక్కడిశౌచాలయంలో దాచి ఉంచాలని బంగారం ఉన్న పార్సిళ్లను నిందితుడు ఎస్ఐకి అందచేశారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వివరించారు. అయితే ఎప్పుడైతే ఆ ముగ్గురు ప్రయాణికులు అరెస్టయిన విషయం తెలియగానే ఎస్ దవే.. తనకు అనారోగ్యంగా ఉందని చెప్పి విమానాశ్రయం నుంచి వెళ్లిపోయాడని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా.. బంగారం స్మగ్లింగ్‌లో ఎస్ఐ దవేకు సంబంధం ఉందని తెలియగానే పోలీసులు ఆయన ఇంటిపై దాడి చేసి రూ. 12 లక్షల విలువైన బ్లాంక్ చెక్‌ను స్వాధీనం చేసుకున్నారు. బంగారం స్మగ్లింగ్‌తో సంబంధం ఉన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐపై అంతర్గత విచారణకు ఆదేశించామని సూరత్ పోలీసు కమిషనర్ అజయ్ తోమర్ తెలిపారు.

## బ్రిజ్‌భూషణ్‌పై ఆరోపణలు విచారించదగినవే: పోలీసుల వెల్లడి



**న్యూఢిల్లీ, జులై 11:** బిజెపి ఎంపి, మాజీ భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు మహిళా రెజ్లర్లు ఆరోపించిన విషయం విదితమే. దీనిపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టి ఛార్జిషీట్ దాఖలు చేశారు. నమోదైన ఆరు కేసుల్లో ఆయన వేధింపులకు పాల్పడినట్లు పేర్కొన్నారు. నేరం రుజువైతే ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటి వరకు 180 మందిని విచారణ జరిపి ఛార్జిషీట్ తయారుచేశామని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీ కోర్టు బ్రిజ్ భూషణ్‌కు సమన్లు జారీచేసింది. కేసును విచారించడానికి తగినసాక్ష్యాలు ఉన్నాయని పేర్కొంది. జులై 18నకోర్టు ముందు హాజరుకావాలని ఆదేశించింది. ఒక మైనర్‌తో సహా ఏడుగురు రెజ్లర్లు, తమను బ్రిజ్ భూషణ్ లైంగికంగా వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వినేష్ ఫోగట్, సాక్షి మలిక్, బజరంగ్ పునియా లాంటి ప్రముఖ రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలు చేపట్టారు. పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవం రోజున ర్యాలీ నిర్వహించేందుకు యత్నించగా, పోలీసులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు. తర్వాత కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను కలిసిన తర్వాత వారు తమ నిరసనను విరమించారు. జూన్ 15లోగా ఈ కేసులో ఛార్జిషీటు దాఖలు చేస్తామని ఠాకూర్ వారికి హామీ ఇచ్చిన విషయం విదితమే.



## మళ్లీ ఇమ్రాన్ అరెస్టుకు రంగం సిద్ధం..

**ఇస్లామాబాద్, జులై 11:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కష్టాలు ఇప్పట్లో తీరేట్లు లేవు. కొన్నాళ్ల క్రితమే అరెస్టై, కోర్టు ఆదేశాలతో బయటపడ్డ ఆయన్ను ఇప్పుడు ఎన్నికల కమిషన్ వేటాడు తోంది. తాజాగా ఈసీపీ మంగళవారం ధిక్కారణ అభియోగాలపై ఇమ్రాన్‌కు నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్‌ను జారీ చేసింది. ఆయనతోపాటు పాక్ మాజీ సమాచార శాఖ మంత్రి ఫవాద్ చౌద్రీ పేరిట వారెంటును జారీచేసింది. గతేడాది ఇమ్రాన్, ఆయన సహచరులు ఫవాద్, అసద్ ఉమర్‌లు ఎన్నికల సంఘం, ఎన్నికల కమిషనర్‌పై అభ్యంతరకరమైన భాషను వాడినట్లు ఆరోపణలున్నాయి. పలుమార్లు హెచ్చరించినా వీరిద్దరూ ఈసీపీ ఎదుట హాజరుకాకపోవడంతో చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా తాజా అరెస్టు వారెంట్లను ఈసీపీలో నలుగురు సభ్యుల బెంచ్ జారీచేసింది. మరోవైపు అసద్ మాత్రం తాను మరో కోర్టులో హాజరు కావాల్సి ఉందని పిటిషన్ దాఖలు చేయడంతో ఈసీపీ అంగీకరించింది. ఓ ట్రస్ట్‌కు సంబంధించిన కేసులో ఇప్పటికే ఇమ్రాన్‌ఖాన్ మే నెలలో అరెస్టయ్యారు. అప్పట్లో ఆయన అరెస్టు దేశం మొత్తాన్ని కుదిపేసింది. సైనిక కోర్ కమాండ్ కార్యాలయాలపై, లెఫ్టినెంట్ జనరల్ ఇంటిపై దాడులు జరిగాయి. భారీ ఎత్తున ఆస్తినష్టం సంభవించింది. ఆ తర్వాత ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఈ హింసకు సంబంధించి పాక్ సైన్యం ఒక లెఫ్టినెంట్ జనరల్ సహా పలువురు సీనియర్లను విధుల నుంచి తొలగించింది. గతేడాది ప్రధాని పదవి నుంచి వైదొలగిన నాటి నుంచి ఇమ్రాన్‌ఖాన్ పలు కోర్టుల్లో కేసులను ఎదుర్కొంటున్నారు.

## మహారాష్ట్రలో ఏటిఎంను ఎత్తుకుపోయిన దొంగలు

**ముంబై, జులై 11:** మహారాష్ట్రలోని నాసిక్‌లో కొంతమంది దొంగలు ఏకంగా ఎటిఎం మెషిన్‌నే ఎత్తుకెళ్లారు. దర్జాగా లారీ తీసుకొచ్చి, మెషిన్‌ను అందులోకి ఎక్కించి తీసుకెళ్లారు. ఈ ఎటిఎం ఉన్న చోటుకు కూతేటు దూరంలోనే పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఉండడం విశేషం. నిత్యం పోలీసులు, అధికారులు ఈ ఏటిఎంలో డబ్బులు తీసుకునేందుకు వస్తుంటారని, అలాంటి చోటుకువచ్చి మెషిన్‌నే ఎత్తుకెళ్లారని తెలిసి నమ్మలేకపోయామని స్థానికులు చెబుతున్నారు. ఈ సంఘటన జరిగిన రెండు రోజుల తర్వాత కానీ విషయం బయటకు రాలేదు. ఈ కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు, దొంగల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. నలుగులు దుండగులు ఎటిఎంలోకి చొరబడి దొంగతనానికి ప్రయత్నించారు. ముఖాలు కనిపించకుండా మాస్కులు వేసుకుని, రెయిన్ కోట్లు ధరించి ఎటిఎం మెషిన్‌ను తెరిచేందుకు విఫలయత్నం చేశారు. ఆపై తమ వెంట తెచ్చుకున్న లారీలోకి ఎటిఎం మెషిన్‌ను ఎక్కించి తీసుకెళ్లారు. ఇదంతా



అక్కడున్న సిసిటివి కెమెరాలలో రికార్డయింది. మరుసటి రోజు ఉదయం ఎటిఎం సెంటర్‌లో మెషిన్ లేకపోవడం గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దొంగలు ఎత్తుకెళ్లిన ఎటిఎంలో సుమారు రూ.10 లక్షలు ఉన్నాయని బ్యాంకు అధికారులు చెప్పారు. దీంతో రంగలోకి దిగిన పోలీసులు సిసిటివిల ఫుటేజీని సేకరించి, విజువల్స్ ఆధారంగా దొంగలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో తృణమూల్ జోరు

# 13 వేల స్థానాల్లో విజయం



**కోల్‌కతా, జులై11:** పశ్చిమబెంగాల్ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ జోరు కనబరుస్తోంది. సాయంత్రం వరకు ఎన్నికల కమిషన్ వెల్లడించిన గణాంకాల ప్రకారం మొత్తం 63,329 గ్రామ పంచాయతీల్లో టిఎంసి పార్టీ 12,518 స్థానాల్లో విజయం సాధించగా మరో 3,620 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇక బిజెపి 2,781 స్థానాల్లో గెలుపొంది, మరో 915 స్థానాల్లో ముందంజలో ఉంది. లెఫ్ట్‌ఫ్రంట్ 959 స్థానాల్లో గెలిచి మరో 550 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. కాంగ్రెస్ 625 స్థానాలను దక్కించుకుని, మరో 276 స్థానాల్లో ముందంజలో కొనసాగుతోంది. ఇక, 928 జిల్లా పరిషత్ స్థానాల్లో టిఎంసి 16 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. పంచాయతీ సమితిల్లోనూ తృణమూల్ హవా కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 74 వేల పంచాయతీ స్థానాలకు గత శనివారం పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లోని 339 కేంద్రాల వద్ద కౌంటింగ్ కొనసాగుతోంది. ఈ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ విధించారు. రాష్ట్ర, కేంద్ర బలగాలను రంగంలోకి దింపారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు మరో రెండు రోజులు పట్టే అవకాశముందని రాష్ట్ర ఎన్నికల అధికారులు తెలిపారు. ఆ ఎన్నికల్లో చెలరేగిన హింసతో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. ఘర్షణల నేపథ్యంలో కొన్ని చోట్ల పోలింగ్‌ను నిలిపివేశారు. అలా 696 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించారు. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలను రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. 2018లో జరిగిన బెంగాల్ పంచాయతీ ఎన్నికల్లో దాదాపు 34 శాతం సీట్లలో టిఎంసి ఏకగ్రీవంగా ఎన్నికైంది. మిగతా స్థానాల్లో 90 శాతం విజయం సాధించింది.

## సిఎస్‌కెలో చోటిస్తారా? కమెడియన్‌కు అదిరిపోయే రిప్లై ఇచ్చిన ధోని

**చెన్నై:** సిఎస్కే కెప్టెన్ ఎంఎస్ ధోని తన సొంత సినీ నిర్మాణ సంస్థపై రూపొందించిన తొలి చిత్రం 'లెట్స్ గెట్ మ్యారీడ్'.ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్ నిన్న చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్లో ఓ ఆసక్తికరమైన ఘటన చోటు చేసుకుంది. మహేంద్రసింగ్ ధోనికి తమిళస్టార్ కమెడియన్ యోగిబాబు వీరాభిమాని అని తెలిసిన విషయం తెలిసిందే. వీళ్లిద్దరి మధ్య ఆ ఈవెంట్‌లో జరిగిన సంభాషణ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. లెట్స్ గెట్ మ్యారీడ్‌లో యోగిబాబు ఓ కీలక పాత్రలో నటించారు. ఆయన స్టేజ్‌పై మాట్లాడుతూ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి తనను తీసుకోవాలని ధోనిని కోరారు. దీనికి ధోని కూడా అంతే సరదాగా సమాధానం చెప్పారు. మా ఆటగాడు అంబటిరాయుడు ఇటీవలే ఐపిఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కాబట్టి ఆ స్థానం ఖాళీగానే ఉంది. నేను మేనేజ్‌మెంట్‌తో మాట్లాడతాను. అయితే మీరు నిలకడగా ఆడాల్సి ఉంటుంది. కానీ మీరేమో సినిమాలతో బిజీగా ఉంటారు కదా. నేను మీకు ముందే చెబుతున్నాను. వాళ్లు మిమ్మల్ని గాయపరచాలని మాత్రమే బౌలింగ్ వేస్తారు అని చెబుతూ నవ్వులు పూయించారు ధోని. ఇక ఈ సినిమా విషయానికొస్తే హరీష్ కల్యాణ్, ఇవానా ప్రధాన పాత్రల్లో నటించారు. తాజాగా విడుదలైన ఈ ట్రైలర్ ప్రేక్షకాదరణ పొందుతోంది. రమేష్ తమిళమణి దర్శకత్వం వహించిన ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకురానుంది. ధోనికి ఉన్న అభిమానుల్లో కమెడియన్ యోగిబాబు ఒకరు. ధోనీ గతంలో అతడి కోసం ఆటోగ్రాఫ్ చేసిన బ్యాట్‌ను గిఫ్ట్‌గా పంపిన విషయం




తెలిసిందే. ఈ విషయాన్ని తెలుపుతూ యోగిబాబు చేసిన ట్వీట్ అప్పట్లో వైరలైంది. ఎంతో ఆనందంగా ఉంది స్వయంగా ధోనినే తన బ్యాట్‌ను నా కోసం పంపాడు. ఎప్పటికీ దాచు కుంటాను. థ్యాంక్యూ సర్ అంటూ ఈ కమెడియన్ తన ఆనందాన్ని తెలియజేశాడు. ఇప్పుడు వీరిద్దరి సంభాషణ మరో సారి నెటిజన్లను ఆకర్షిస్తోంది.

# ఎవరెస్ట్ శిఖరం సమీపంలో కూలిన హెలికాప్టర్

## ఐదుగురు మెక్సికన్లు, నేపాలీ పైలట్ మృతి

**ఖాట్మండు, జులై 11:** నేపాల్‌లో మనంగ్ ఎయిర్'కు చెందిన ఓ హెలికాప్టర్ గల్లంతైంది. ఆ సమయంలో దానిలో ఆరుగురు ప్రయాణిస్తున్నారు. వీరిలో ఐదుగురు విదేశీయులే. వీరంతా మృతి చెందినట్లు తెలిసింది. గాలింపు చేపట్టిన సహాయక బృందాలు పైలట్‌తో పాటు ఐదుగురు మెక్సికన్ల మృతదేహాలను గుర్తించాయి. ఈ హెలికాప్టర్ సోలుకుంభు నుంచి ఖాట్మండుకు ప్రయాణిస్తుండగా దానితో సంబంధాలు తెగిపోయాయి. అధికారులు అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టారు. 9ఎన్-ఎఎంవి కాల్ సైన్‌తో వ్యవహరించే ఈ హెలికాప్టర్ సోలుకుంభులోని సుర్కి అనే ప్రదేశం నుంచి గాల్లోకి ఎగిరిన 15 నిమిషాల తర్వాత కంట్రోల్ స్టేషన్‌తో సంబంధాలు తెగిపోయాయి. ఈ ఘటన మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో చోటు చేసుకొంది. దీనిని సీనియర్ పైలట్ చెట్ గురుంగ్ నడుపుతున్నారు. అతడితోపాటు ఐదుగురు విదేశీయులు కూడా ప్రయాణిస్తున్నారు. ఈ ఘటన చోటు చేసుకొన్న ప్రదేశం ఎవరెస్ట్ శిఖరానికి సమీపంలో ఉంటుంది. ఈ విషయాన్ని నేపాల్ సివిల్ ఏవియేషన్ అధికారి జ్ఞానేంద్ర భుల్ నేపాల్‌కు వెల్లడించారు. ఆ హెలికాప్టర్లో అమర్చిన జీపీఎస్ సంకేతాలు లమ్జురాపాస్ వద్ద నిలిచి పోయినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం ఆ హెలికాప్టర్ జాడను కనుగొనేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. దీనిలో భాగంగా ఓ విమానం ద్వారా హెలికాప్టర్‌తో కమ్యూనికేషన్ నెలకొల్పే



దిశగా యత్నాలు జరుగుతున్నాయి. ఈ హెలికాప్టర్లో ప్రయాణిస్తున్న ఐదుగురు మెక్సికన్ వాసులని తెలుస్తోంది. ఈ యేడాది జనవరిలో రాజధాని ఖాట్మండ్ నుంచి కాస్కీ జిల్లాలోని పొఖారాకు వెళ్తోన్న యతి ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో మొత్తం 72 మంది మరణించిన విషయం విదితమే.

## ఉక్రెయిన్ శాంతి సాధనలో భారత్ పాత్రను ఆహ్వానిస్తాం: యుఎస్

**వాషింగ్టన్, జులై 11:** ఉక్రెయిన్‌లో శాంతి సాధనకు భారత్ కీలక పాత్ర పోషించడాన్ని తాము ఆహ్వానిస్తామని అమెరికా వెల్లడించింది. ఈ విషయాన్ని స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ పేర్కొన్నారు. భారత్ లేదా ఆ దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా-ఉక్రెయిన్ మధ్య సంఘర్షణ నివారణకు ప్రయత్నిస్తున్నారా? అన్న ప్రశ్నకు సమాధానంగా మిల్లర్ ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్‌తో సహా మరే దేశమైనా ఉక్రెయిన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతతో రాజీపడకుండా శాంతి స్థాపనకు చేసే ప్రయత్నాలను స్వాగతిస్తామని వివరించారు. ఉక్రెయిన్‌లో యుద్ధం రష్యా వ్యూహాత్మక వైఫల్యమని మిల్లర్ అభివర్ణించారు. ఈ యుద్ధంలో మాస్కో భారీ స్థాయిలో ఆయుధ, సైనిక



నష్టాలను చవిచూస్తోందని పేర్కొన్నారు. ఈ సంఘర్షణ మొదటి నుంచి ఉక్రెయిన్‌కు అందుతున్న అంతర్జాతీయ మద్దతును అమెరికా స్వాగతించింది. దీంతోపాటు ఆంక్షల దెబ్బకు రష్యా అతలాకుతలమైందన్నారు. జూన్‌లో ప్రధాని నరేంద్రమోడీ, అమెరికా అధ్యక్షుడు బైడెన్‌లు ఉక్రెయిన్ యుద్ధంపై ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చట్టాలు, నియమాలను, ఐక్యరాజ్యసమితి ఛార్టర్, ప్రాదేశిక సమగ్రతలను, సార్వభౌమత్వాలను గౌరవించాలని వీరిద్దరు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోందని పేర్కొన్నారు. ఇక మే నెలలో జీ7 భేటీ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. యుద్ధం ముగించేందుకు అవసరమైన పరిష్కారానికి భారత్ కృషిచేస్తుందని హామీ ఇచ్చారు.

## ఇజ్రాయెల్ న్యాయ సంస్కరణలకు పార్లమెంట్ ఆమోదం

**న్యూఢిల్లీ, జులై 11:** దేశ సుప్రీంకోర్టు అధికారాలను నియంత్రిస్తూ ఇజ్రాయెల్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు ప్రాథమికంగా పార్లమెంట్ ఆమోదముద్ర వేసింది. ప్రధాని బెంజిమన్ నెతన్యాహు చేపట్టిన న్యాయ సంస్కరణల్లో భాగంగా ఈ బిల్లు పార్లమెంట్ వద్దకు వచ్చింది. ఈ బిల్లు ప్రతిపక్షాల్లో, దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలకు కారణమైంది. అంతర్జాతీయంగా అమెరికా వంటి దేశాలు కూడా దీనిని తప్పుబట్టాయి. మొత్తం 124 మంది సభ్యులున్న పార్లమెంటులో 64 మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు. దీంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. పార్లమెంట్, మంత్రులు ఇతర ఎన్నికైన సభ్యుల నిర్ణయాలు సహేతుకంగా ఉన్నాయనే పేరిట ఇక నుంచి సుప్రీంకోర్టు కొట్టేయడానికి అవకాశం లేదు. ఇక ఈ బిల్లు చర్చకోసం కమిటీ వద్దకు రానుంది. అక్కడచర్చల అనంతరం మార్పులు చేర్పులు చోటు చేసుకొని తిరిగి తుది ఓటింగ్‌కు వెళుతుంది. దీనిపై ప్రధాని నెతన్యాహు మాట్లాడుదూ' ఇది ప్రజాస్వామ్యానికి ముగింపు కాదు, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం' అని అభివర్ణించారు. న్యాయవ్యవస్థను సంస్కరిస్తామనే హామీతో తమ కూటమి అధికారంలోకి వచ్చిందని నెతన్యాహు, ఆయన సంకీర్ణ ప్రభుత్వ భాగస్వాములు మొదటి నుంచి చెబుతూ వచ్చారు. వామపక్ష భావజాలం గల జడ్జీలతో న్యాయవ్యవస్థ నిండిపోయిందన్నది వారి ఆరోపణ. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వ నిర్ణయాలను తిరస్కరించే హక్కు ప్రజలు ఎన్నుకోని న్యాయమూర్తులకు ఉండదని నెతన్యాహు వర్గం వాదిస్తోంది. సుప్రీంకోర్టుతో పాటు



దేశంలోని ఇతర కోర్టులకు జడ్జీలను నియమించే అధికారం ప్రభుత్వానికే ఉండాలంటున్నారు. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాధినేతలూ ఇజ్రాయెల్ న్యాయవ్యవస్థ ప్రక్షాళనపై ఆందోళన వ్యక్తం చేశారు. మీరు వెళుతున్న దారి సరైనది కాదంటూ గతంలో నెతన్యాహుఎను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరించారు.

## ఎస్‌యువి కారును ఢీకొట్టిన స్కూల్ బస్సు.. ఆరుగురి మృతి, పలువురికి గాయాలు



**లక్నో, జులై 11:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఘాజియాబాద్‌లో ఓ కారును స్కూల్ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు మరణించారు. మరికొందరికి గాయాలయ్యాయి. రాహుల్ విహార్ సమీపంలోని ఢిల్లీ-మీరట్ ఎక్స్‌ప్రెస్ వే మీద మంగళవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. ఘటనకు సంబంధించిన భయంకర దృశ్యాలు స్థానిక సిసిటివి ఫుటేజీలో రికార్డయ్యాయి. ఇందులో ఎస్‌యువి కారు, స్కూల్ బస్సు ఎదురెదురుగా రావడం కనిపిస్తుంది. రాంగ్ రూట్‌లో వస్తున్న పాఠశాల బస్సు గురుగావ్ వైపు వెళ్తున్న ఎస్‌యువి కారును ఢీకొట్టింది. దీంతో కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, ఎనిమిదేళ్ల బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదం విడియో నెట్టింట్లో వైరల్‌గా మారడంతో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్సు రాంగ్ రూట్‌లో వస్తుంటే ట్రాఫిక్ పోలీసులు ఏం చేస్తున్నారని మండిపడుతున్నారు. బస్సుడ్రైవర్, ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఆరుగురి ప్రాణాలు పోయాయని ఆరోపిస్తున్నారు.



## ఆర్టికల్ 370 రద్దు పిటిషన్లు.. ఆగస్టు 2 నుంచి పూర్తిస్థాయి విచారణ

**న్యూఢిల్లీ, జులై 11:** జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన విషయం విదితమే. వాటిని మంగళవారం పరిశీలించిన సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం, ఆగస్టు 2 నుంచి పూర్తి స్థాయి విచారణ చేపట్టనున్నట్లు వెల్లడించింది. సోమ, శుక్రవారాలు మినహా మిగతా రోజుల్లో పిటిషన్లపై రోజువారీ విచారణ ఉంటుందని తెలిపింది. ఈ కేసులో దస్త్రాలు, రాతపూర్వక వివరణల సమర్పణకు జులై 27ను తుది గడువుగా నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఆర్టికల్ 370 రద్దును సవాలు చేసిన పిటిషనర్ల జాబితా నుంచి తమ పేర్లను తొలగించాలని కోరుతూ ఐఎఎస్ అధికారి షా ఫైజల్, శెహలా రషీద్‌లు చేసిన అభ్యర్థనకు సర్వోన్నత న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. ఇదిలా ఉండగా, ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఆ ప్రాంతంలో మునుపెన్నడూ లేని విధంగా ప్రశాంత పరిస్థితులు నెలకొన్నాయని సుప్రీంకోర్టుకు కేంద్రం సోమవారం ఓ అఫిడవిట్ సమర్పించిన విషయం విదితమే. దీన్ని పరిశీలించిన రాజ్యాంగ ధర్మాసనం తాము విచారించనున్న కేసుపై ఈ అఫిడవిట్ ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. జమ్మూ-కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ను కేంద్ర ప్రభుత్వం 2019 ఆగస్టు 5న రద్దుచేసింది. జమ్మూ-కశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. దీని తర్వాత స్థానికంగా హింసాత్మక ఘటనలు తగ్గిపోయాయని, అభివృద్ధిలో, సుసంపన్నతలో కశ్మీర్ దూసుకుపోతుందని తన అఫిడవిట్‌లో కేంద్రం పేర్కొంది.

## విండీస్‌లో కొత్త నీరెక్కువ ,మరి భారత్‌కు పోటీ ఇవ్వగలదా?

**న్యూఢిల్లీ:** భారత్, విండీస్ ఇప్పటివరకు 98 టెస్టుల్లో తలపడ్డాయి. ఇందులో భారత్ 22 మ్యాచ్‌లు, విండీస్ 30 మ్యాచ్‌ల్లో గెలిచాయి. మిగిలిన 46 డ్రాగా ముగిశాయి. ఇదంతా గతం. 1990 వరకు విండీస్ జట్టంటే ప్రత్యర్థికి వణుకు పుట్టేదే. రిచర్డ్స్, క్లైవ్‌లాయిడ్, సోబర్స్, గ్రీనిడ్జ్, ఆంబ్రోస్, కోట్నీ వాల్ష్ వంటి భీకరమైన బ్యాటర్లు, బౌలర్లు ఆ జట్టులో ఉండేవారు. ఆ తర్వాత చంద్రపాల్, లారా, జిమ్మి ఆడమ్స్,కార్ల్‌హూపర్, శర్వాన్, బ్రావో, గేల్, రామ్‌దిన్ వంటి ఆటగాళ్లు విండీస్ క్రికెట్ చరిత్రను కొనసాగించారు. ఇప్పుడు మాత్రం దాదాపు కొత్తవారితోనే మళ్లీ క్రికెట్‌ను ఆడుతున్నట్లుగా విండీస్ పరిస్థితి తయారైంది. విండీస్ జట్టులో నలుగురు మాత్రమే భారత క్రికెటర్లకు పరియమున్న క్రికెటర్లు. వారిలో కెప్టెన్ క్రెయిగ్ బ్రాత్‌వైట్, జాసన్ హోల్డర్, అల్జారీ జోసెఫ్, కీమర్‌రోచ్ ఉన్నారు. బ్లాక్‌వుడ్ కూడా 54 టెస్టులు ఆడినప్పటికీ, మనకు కొంచెం కొత్తే. ఇక భారీకాయుడు రకీమ్ కార్న్‌వాల్ ఆడింది తక్కువ మ్యాచ్‌లే కానీ ఫేమస్ అయిపోయాడు. అల్జారీ, కీమర్, జాసన్‌లను ఎదుర్కోవడం భారత బ్యాటర్లకు పరీక్షే. మిగతా ఆటగాళ్లు ఎలా ఆడతారనేది టీమిండియా అంచనావేయడం కష్టమే. కాబట్టి భారత ఆటగాళ్లు తేలికగా తీసుకోకుండా



ఆడితేనే విజయం సాధించేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది. కొత్త ఆటగాళ్లతో కూడిన విండీస్‌తో తలపడటం వల్ల భారత్‌కు కలిగే ప్రయోజనం ఏంటనేది సగటు క్రికెట్ అభిమానికి వచ్చే సందేహం. టీమిండియా జట్టులో అనుభవజ్ఞులే ఎక్కువ. అలాగే యువ క్రికెటర్లకు ఈ సారి అవకాశం దక్కింది. రోహిత్, గిల్, విరాట్, రహానె వంటి సూపర్‌బ్యాటర్లతో పాటు యశస్వి, జైస్వాల్,రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్, శ్రీకర్ భరత్ వంటి ఆటగాళ్లున్నారు. తుది జట్టులోకి వచ్చే యంగ్ క్రికెటర్లకు ఇదొక మంచి ఛాన్స్. సిరాజ్ నేతృత్వంలోని పేస్ దళంలో జయ్‌దేవ్ ఉనద్కత్, నవ్‌దీప్ సైని, ముకేష్‌కుమార్ ఉన్నారు. తమను నిరూపించుకుని తదుపరి సిరీస్‌ల కోసం రేసులో ఉండేందుకు అవకాశం ఉంటుంది.

## అకాడెమీలు పథకాలు పండించే ప్రాంగణాలు కావాలి: ఆంజనేయగౌడ్

**హైదరాబాద్,జూలై 11,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూళ్లు,అకాడమీలు పతకాలు పండించే ప్రాంగణాలుగా మారి అదర్శంగా నిలవాలని స్పోర్ట్‌అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్స్) చైర్మన్ ఆంజనేయగౌడ్ ఆకాంక్షించారు. ఈమేరకు ఎల్బీస్టేడియంలోని తనకార్యాలయంలో స్పోర్ట్స్ స్కూళ్లు, అకాడమీలతో రెండోరోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మార్గనిర్దేశనం, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచనలను అనుసరిస్తూ దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచి క్రీడల్లోనే కాకుండా విద్యాపరంగా కూడా మంచి ఫలితాలు సాధించే సంస్థలుగా తీర్చిదిద్దా లన్నారు. ముఖ్యంగా క్రీడాకారుల ఎంపిక వివిధరంగాల్లో నిష్ణాతులైలు, అనుభవజ్ఞులచే సెలక్షన్ కమిటీలు ఉండాలని. స్పోర్ట్స్ సూళ్లలో విద్యార్థినీ విద్యార్థులకు రెగ్యూలర్ హెల్త్‌చెకప్ నిర్వహించాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి డైట్ విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసమావేశంలో స్పోర్ట్ అథారిటీ ఓఎస్డీ డా. కె. లక్ష్మీ, డైరెక్టర్ చంద్రారెడ్డి, స్పోర్ట్స్ సూల్ ప్రత్యేక అధికారి హరికృష్ణ, చైర్మన్ ఓఎస్డి నర్సయ్య, స్పోర్స్ స్కూల్ ప్రిన్సిపల్ ఆర్‌కె బోస్‌లతోపాటు వివిధ జిల్లాల డివైఎస్ఓలు అధికారులు పాల్గొన్నారు.





మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీధర్

## కోనసీమ జిల్లాలో 22 కిలోల గంజాయి పట్టివేత
### ఐదుగురు అరెస్ట్: ఎస్పీ ఎస్.శ్రీధర్

**కోనసీమ బ్యూరో, జూలై 11 ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు గంజాయి చేరవేస్తున్నారనే సమాచారంతో ప్రత్యేక నిఘా ఉంచి అయిదుగురిని అరెస్ట్ చేసి 22 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీధర్ తెలిపారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూలాలు ఎక్కడ ఉన్నా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి జల్లెడ పడుతున్నామన్నారు. ఇప్పటి వరకు 133 మంది గంజాయి సరఫరా, త్రాగే వ్యక్తులను అరెస్ట్ చేశామన్నారు. ప్రధాన నిందితులపై గంజాయి షీట్స్ ఓపెన్ చేస్తామన్నారు. ఎవరు అయినా ఈ సంఘటనలపై సమాచారం ఇస్తే వారికి రూ. 50వేలు అవార్డు కూడా అందిస్తామన్నారు. అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో సెబ్ ప్రత్యేకంగా పనిచేస్తున్నాయన్నారు. ఒడిస్సా ప్రాంతం నుంచి వివిధ మార్గాల ద్వారా పోలీస్ బృందాల సహాయంతో గంజాయిపై దాడులు నిర్వహించడం జరుగుతోందన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలలో ప్రత్యేక సదస్సులు, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ముఖ్యమైన కూడళ్లలో మాదక ద్రవ్యాల వినియోగ నియంత్రణకు సంబంధించిన హోర్డింగ్‌లను ఏర్పాటు చేసి యువతపై మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా వారి భవిష్యత్తు నాశనం కాకుండా ఉండటంకోసం గత కొన్ని రోజులుగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ శ్రీధర్ అన్నారు. రామచంద్రపురం సర్కిల్ పరిధిలో నిఘా ద్వారా ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. పెదపూడిమండలం చింతల లాకు లకు చెందిన వాకాలెట్టి బన్నీ, కాకినాడటౌన్, కొండయ్యపాలెంకు చెందిన మల్లిడ్డి దినేశ్వరరావు, రామచంద్రపురం మండలం పెదతాళ్ల పొలం గ్రామానికి చెందిన కొప్పిశెట్టి సత్యనారాయణ, ద్రాక్షారామ మండలం బాపూరువారికు చెందిన కింద అప్పారావు, పిఠాపురం టౌన్ గ్రామానికి చెందిన సంఘటాల రాజేష్‌లను ఈ సంఘటనలో పాత్ర ఉన్న వారిని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డిజిపి కె.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఏలూరు రేంజ్ డిఐజి అశోకుమార్ పర్య వేక్షణలో సాగిన ఈ నిఘాలో అల్లరి చిల్లరగా తిరిగే వ్యక్తులు గంజాయిపట్ల ఆకర్షణ అవుతున్నారన్నారు.

## పవన్‌ది చేతగాని తనం: మంత్రి రోజా



**విజయవాడ,జూలై11, ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌లు ఏపీ మంత్రి ఆర్కే రోజా వ్యాఖ్యానించారు. వలంటీర్లను ఉద్దేశించి జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్లు ఆయన చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. మంగళవారం ఆమె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తన దత్తతండ్రి చెప్పినట్లు చేస్తున్నాడన్నారు. తన తల్లిని అత్యంత నీచంగా తిట్టించిన చంద్రబాబుతో ఆయన అంటకాగుతున్నారన్నారు. తన చేతగాని తనం చాటుకున్నారన్నారు. తనను అవమాన పరిచిన మాధ్యమాలతో ఆయన సత్సం బంధాలు పెట్టుకున్నాడంటే జాలేస్తుందన్నారు. 2018లో తన తల్లిని, భార్యను చంద్రబాబు, నారాలోకేష్ తిట్టిస్తున్నారని ట్వీటరు వేదికగా ప్రకటించిన నువ్వు ఇప్పుడు వాళ్ళ మహిళలను అవమాన పరుస్తున్నావన్నారు. పవన్‌కు వలంటీర్లను విమర్శించే దిగజారుడుతో ఆతని మానసిక స్థితిని ఆవిష్కరించుకున్నారు. మూడు రోజులుగా పవన్ వలంటీర్లను,మహిళలను సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడన్నారు. ఆతని బతుకు ఎంటో తెలుసుకోవాలన్నారు. వలంటీర్లు అంటే ఎవ్వరు వారి సేవలు ఎంతో తన నియోజకవర్గం నగిరికిగాని. ఆయన ఓడిన భీమవరం, గాజువాక నియోజకవర్గాలకుగాని తెల్లవారు జామునే ఆలారం పెట్టుకుని వచ్చే ప్రజలు చెబుతుతూ రన్నారు. ఇంత కాలం నుంచి సీఎం జగన్ అంటేనే పవన్ భయం అనుకున్నారన్నారు. వలంటీర్లను చూసి కూడా వణికిపోతున్నాడన్నారు. ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం మహిళల మిస్సింగ్ కేసుల్లో టాప్‌టెన్‌లో ఏపీ లేనే లేదన్నారు. ఎవరు సంతోషంగా ఉండకూడదనే పరమ దరిద్రపు ఆలోచనతో పవన్ ఉన్నాడన్నారు. అసలు ఆ లిస్టులో తెలంగాణ 6వ స్థానంలో ఉంది కదా అన్నారు. ఆ రాష్ట్రం గురించి మాట్లాడేవేమిటీ అని నిలదీసారు. కేసీఆర్‌కు భయపడే మాట్లాడలేకపోతున్నాడన్నారు.

## చంద్రబాబుకు రాజకీయ చరమగీతం పలికే దాకా భూమి మీదే ఉంటా: మాజీ మంత్రి కొడాలి నాని




**విజయవాడ,జూలై11, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అన్ని విభాగాల ద్వారా తన ఆరోగ్యం గురించి విష ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) ఆరోపించారు. మంగళవారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు,లోకేష్‌లపై తీవ్ర పదజాలంతో విరుచుకుని పడ్డారు. రాజకీయాల నుంచి చంద్రబాబు, లోకేష్‌లు కనుమరుగయ్యే దాకా తాను భూమి మీదనే ఉంటానన్నారు. సీఎం జగన్ పాలనకు ప్రజల్లో ఉన్న ఆదరణ, మద్దతు చూసి తట్టుకోలేని పరిస్థితి తండ్రి కొడుకులదన్నారు. రాష్ట్రంలో రాజకీయంగా కొన్ని దుష్ప్రచారాలను చంద్ర బాబుకు చెందిన సామాజిక మాధ్యమాలు, కొన్ని ప్రచురణ, ప్రచార సంస్థలు పనిగట్టుకుని చేస్తున్నాయన్నారు. తనకుగాని, తమ పార్టీకిగాని, తమ నాయకునిగాని జరిగే నష్టం ఏమీ లేదన్నారు. చంద్రబాబు, ఆయన కుమారుడికి దమ్ము ధైర్యం ఉంటే, గుడివాడ వచ్చి తనపై పోటీ చేసి గెలవాలన్నారు. పనికి మాలినోళ్ళుగా తాను అనారోగ్యానికి గురయ్యానని, లేదో ఇంకో రక ంగా టీడీపీ పార్టీకి చెందిన ఐటీడీపీ దిగజారుడు రాజకీయాలను చేస్తోందన్నారు. ఆయన టీడీపీ నేతలపై తీవ్ర విమర్శలను కొనసాగిస్తూ చంద్రబాబు, పవన కల్యాణ్ మానసిక వికలాంగులన్నారు. వాళ్ళని వచ్చే ఎన్నికలు తరువాత పిచ్చాస్పత్రిలో చేర్పిస్తామన్నారు. చంద్రబాబుకి రాజకీయాల నుంచి చరమగీతం పాడేంత వరకు ఉంటానంటూ ఆయన పలు పర్యాయాలు పునరుద్ఘాటించారు.

## గిరిజన సంక్షేమ విద్యార్థి మృతిపై హెచ్‌ఎం, వార్డెన్‌లు సస్పెన్షన్

**ప్రభాతవార్త-ఏలూరు:** ఏలూరు జిల్లాలోని పులిరామన్నగూడెం గిరిజన హాస్టల్‌లో జరిగిన విద్యార్థి మృతి పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో సహా వార్డెన్, నైట్ వాచ్‌మెన్‌లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు జిల్లాలోని బుట్టాయగూడెం మండలం పులిరామన్నగూడెం గ్రామంలో గల గిరిజన సంక్షేమ వసతి గృహంలో గోగుల అఃల్ వర్ధన రెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందడంతో ప్రజాసంఘాలు, బంధువులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. ఈ సమాచారం అందుకున్న ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరి ప్రశాంతి సైతం సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థి మృతికి గల కారణాలపై ఆరా తీశారు. అయితే విద్యార్థి అఖిల్ మృతి సమాచారం అందుకున్న కలెక్టర్ వెంకటేష్ వెంటనే విచారణకు ఆదేశించారు. అంతేకుండా గిరిజన సంక్షేమ వసతి గృహంలో విధుల్లో నిర్లక్ష్యం వహించారనే కారణంతో గిరిజన సంక్షేమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.చిన గంగరాజు, డిప్యూటీ వార్డెన్ కె.శ్రీనివాస్, నైట్ వాచ్‌మెన్ ఎం.రాజేష్‌లను తక్షణమే సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థి మృతి విషయంలో ఇప్పటికే పోలీసు అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారని, నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాగా విద్యార్థి అఃల్ కుటుంబాన్ని పరామర్శించేందుకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్న దొర 12వ తేదీ ఏలూరు జిల్లాకు వస్తున్నారు.

## చారుగుండ్ల కొండపై ఎస్‌సి ఎస్‌టి కుల దూషణ కేసు



**జగ్గయ్యపేట, జూలై 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ వాణిజ్య విభాగం నేత చారుగుండ్ల లక్ష్మీనారాయణ (కొండ)పై పట్టణ పోలీసులు ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదుచేశారు. జగ్గయ్యపేట విద్యానగర్ ఆరోలైన్‌లో ఫిష్ ఆంధ్ర చేపల మార్కెట్ నిర్వాహకుడు కరిసే మధు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదుచేసినట్లు పట్టణ ఎస్‌ఐ బివి రామారావు తెలిపారు. తన దుకాణం వద్ద సిమెంట్ రోడ్డు పక్కన చిన్న రేకు డబ్బా పెట్టినందుకు పక్కస్థలాన్ని కలిగివున్న చారుగుండ్ల కొండ వచ్చి తనతోపాటు తనవద్ద పనిచేస్తున్న నాగరాజులను కులం పేరుతో కించపరుస్తూ దూషించటంతోపాటు చంపుతానని బెదిరించాడని ఫిర్యాదుచేశారన్నారు. బాధితుడు మధు భయాందోళనకు గురై 1902 స్పందనకు కాల్ చేసి సమాచారం ఇవ్వటంతో సంబంధిత అధికారులు పోలీ స్‌స్టేషన్‌కు ఫిర్యాదు బదలాయించగా విచారణ జరిపి కేసు నమోదుచేసినట్లు ఎస్‌ఐ రామారావు వివరించారు.

# రూ.25 లక్షలు డ్వాక్రా డబ్బులు గోల్‌మాల్?
### అరకోటికి పైగా నిధులు గోల్‌మాల్ జరిగినట్లు బహిరంగ ఆరోపణలు
### అధికారులు, సంఘమిత్రల చేతివాటం, ఆందోళనలో బాధిత డ్వాక్రా మహిళలు

**గంగవరం (చిత్తూరు జిల్లా), జూలై 11, ప్రభాతవార్త :** గ్రామీణ నిరుపేద మహిళలను ఆర్థికంగా పరిపుష్టం చేసి వారి అభ్యున్నతికి, కుటుంబం ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసింది. స్వయం ఉపాధి పొందడానికి నిరుపేద మహిళల పాలిట డ్వాక్రా సంఘాలు వరంగా మారాయి. అయితే కొందరు సంఘమిత్రలు, కొందరు అవినీతి అధికారులు మాత్రం గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల అమాయకత్వాన్ని, నిరక్షరాస్యత అక్రమార్కులకు కాసుల పంట పండిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళ సంఘాలను కోఆర్డినేట్ చేయాల్సిన అధికారులు, సంఘమిత్రలు కొందరు కుమ్మకై అమాయక పేద మహిళలకు సంబంధించిన నిధులను దారి మళ్ళించి ఘరానా మోసానికి పాల్పడిన సంఘటన చిత్తూరు జిల్లా గంగవరం మండలంలో చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలిలా.. మండలంలోని కొత్తపల్లె పంచాయతీలోని ఇద్దరు సంఘమిత్రల పరిధిలో 120 స్వయం సహాయక సంఘాలు, 1200 మంది సభ్యులు ఉన్నారు. గ్రూపు మహిళలు ప్రతి నెల పొదుపు, శ్రీనిధి, విఓ పొదుపు, బ్యాంక్ లింకేజ్ రూణాలను చెల్లిస్తుంటారు. అయితే కొత్తపల్లె





పంచాయతీకి చెందిన సంఘమిత్రలు దేవరాజులు, సంధ్యారాణిలు మండల అధికారులతో కుమ్మకై సంఘం మహిళలు కూలీనాలీ చేసి, పస్తులుండి రూపాయి రూపాయి పోగుచేసి సంఘాలకు చెల్లించిన నగదను అప్పనంగా కాజేశారు. పేదల సొమ్మునే ఆదాయ వనరులుగా మార్చుకొని మహిళల సంతకాలు ఫోర్జరీ చేసి అందిన కాటికి దోచుకొని లక్షలు కొళ్లగొట్టారు. ఇందులో సంఘ మిత్రల ద్వారా మండల స్థాయి అధికారుల కూడా వాటాలు వేసుకున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయాలను బయటకు తెలిపితే సంఘాలను రద్దు చేస్తామని సభ్యులను కొందరు అధికారులు బెదిరించడంతో సభ్యులు తమకు జరిగిన అన్యాయాన్ని బయటకు చెప్పుకోలేకపోతున్నారు. ఫోర్జరీ సంతకాలతో, బినామీల పేరుతో ఒక్కొక్క సంఘం నుండి లక్ష నుండి రెండు లక్షలు వరకు నగదును స్వాహా చేసినట్లు ఆరోపిస్తున్నారు. స్థానికులు దాదాపు అరకోటికి పైగా నిధులు స్వాహా చేసినట్లు బహిరంగగానే విమర్శిస్తున్నారు. సంఘమిత్రలు, అధికారుల చేతివాటం ఆనోటా ఈనోటా పడి గుట్టు రుట్టు కావడంతో తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ప్రతి సంఘ మిత్ర నుండి రూ.10 వేలు, కొందరు సంఘం సభ్యుల నుండి రూ.100 వసూళ్ళు చేసి తిరిగి స్వాహా చేసిన ఖాతాల్లోకి జమ చేస్తున్నట్లు తెలిసింది. ప్రతి సంఘమిత్ర వద్ద రూ.10 వసూళ్ళకు పాల్పడిన విషయాన్ని 'ప్రభాతవార్త' వెలుగు సిసి కొండారెడ్డిని ప్రశ్నించగా సిసి కొండారెడ్డి సంఘమిత్రల వద్ద రూ.10వేలు అప్పుగా తీసుకున్నట్లు చెప్పడం గమనార్హం. ఇటీవల జరిగిన సామాజిక తనిఖీలు కూడా ఆడిటర్ల ద్వారా కాకుండా సంఘమిత్రల ద్వారానే తనిఖీలు చేయించడం కొసమెరుపు. సంఘ సభ్యులకు బ్యాంక్ లింకేజ్ చేయాలంటే ప్రతి సభ్యురాలి వద్ద కొందరు సంఘమిత్రలకు రూ.1000 చెల్లించాల్సిందేనని, జగనన్న ఆసరా ద్వారా వచ్చిన నగదులో కూడా ప్రతి గ్రూపుకు రూ.1000లను ముక్కు పిండి వసూలు చేసుకున్నట్లు తనిఖీల్లో బయట పడినట్లు తెలిసింది. ఒక పంచాయతీ పరిధిలోనే అరకోటికి పైగా నిధులు స్వాహా అయితే ఇక మండల, ఎమ్మేస్, జిల్లా పరిధిలో ఏమాత్రం అవినీతి జరిగి ఉంటుందోనని, వీటిని పర్యావేక్షించాల్సిన అధికారుల పనితీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఏరియా కోఆర్డినేటర్ హరినాథ్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా అవినీతి జరిగిన విషయం వాస్తవమేనని నివేదికలను ఉన్నతాధికారులకు పంపి వారి సూ చనల మేరకు అవినీతికి పాల్పడిన సంఘమిత్రలు, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## సచివాలయ వలంటీర్ల వ్యవస్థను సమర్థించిన నీతిఆయోగ్
### రాజకీయ విమర్శలను హుందాగా సంధించే సిఎం జగన్: ఏలూరులో పవన్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎంపి మిథున్ రెడ్డి

**ప్రభాతవార్త-ఏలూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్సార్సీపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేర్చేందుకు సిఎం వైఎస్.జగన్మోహనరెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వాలంటీర్ల వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో వున్న నీతిఆయోగ్ సమర్థించిందని రాజంపేట ఎంపి, ఉభయ గోదావరి జిల్లాల కో-ఆర్డినేటర్ మిథున్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుం టున్నాయని, 2019వ సంవత్సరంతో పోల్చితే జిడిపి వృద్ధి రేటు కూడా ఎంతో పెరిగిందని చెప్పారు. మంగళవారం ఏలూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపి కోటగిరి శ్రీధర్, మాజీ ఉప ముఖ్య మంత్రి ఆళ్ళనానితో కలిసి మిథున్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో 2024లో జరగబోయే ఎన్నికల్లో వైఎస్.జగన్మోహనరెడ్డిని గెలవనివ్వమని చెబుతున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముందు తాను ప్రజలకు ఏమి చేయాలనుకుంటు న్నారనేది స్పష్టం చేయాలని చెప్పారు. పవన్ కళ్యాణ్ వారాహి



ఏలూరులో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఉభయగోదావరి జిల్లాల కో-ఆర్డినేటర్ మిథున్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని, చిత్రంలో ఏలూరు ఎంపి శ్రీధర్, ఎమ్మెల్యేలు

యాత్ర మొత్తం వైకాపా ప్రభుత్వాన్ని నిందించడానికి, అసత్యాలు ప్రచారం చేయడానికి చేస్తున్నట్లు వుందని, అసలు పవన్ కళ్యాణ్ ప్రజలకు రాబోయే రోజుల్లో ఏం చేస్తారనేది చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారన్నారు. 9వ తేదీన ఏలూరులో జరిగిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ టిడిపి అధినేత చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ సరిగా చూసుకుని చదివి వుంటే బాగుండేదని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వ హయాంలో ఏర్పడిన సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న వాలంటీర్లలో 50 శాతం మంది మహిళలే వున్నారన్న విషయం పవన్ కళ్యాణ్ గమనించాలన్నారు. వాలంటీర్ల వల్లే అసాంఘిక శక్తుల అరాచకాలు పెరుగుతున్నాయనే చౌకబారు మాటలతో వాలంటీర్ల ఆత్మస్థైర్యం దెబ్బతినే విధంగా విమర్శించడం పవన్ కళ్యాణ్‌కు తగదన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలను సరిదిద్దుకోకుండా వాటిని సమర్థించుకునే ప్రయత్నం చేయడం వాలంటీర్లను మరింత బాధకు గురిచేస్తుందన్నారు. ఈ వ్యవహారం ఎంత మాత్రం సమర్ధనీయం కాదని విమర్శించారు. దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోని వాలంటీర్ల వ్యవస్థను ఆదర్శంగా తీసుకుంటుంటే పవన్ కళ్యాణ్ అవగాహన లోపంతో తూనలాడి మాట్లాడటం సరికాదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరి, ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, వైకాపా నాయకులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## అరాచక పాలనను అంతమొందించేందుకే యువగళం పాదయాత్ర'
### 2 వేల కిలోమీటర్ల మైలు రాయిని ఆవిష్కరించిన నారా లోకేష్

**కావలి(నెల్లూరు), జులై 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువగళం పాదయాత్రను చేపట్టడం జరిగిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి రూరల్ మండలంలోని కొత్తపల్లిలో మంగళవారం వెల్లువెత్తిన ఆనందోత్సాహాల మధ్య 2 వేల కిలోమీటర్ల మైలు రాయి శిలాఫలకం పైలాన్‌ను నారా లోకేష్ పూలవర్షం మధ్య ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కుప్పంలోని శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత తొలి అడుగుతో ప్రారంభమైన యువగళం జనగళమై, మహాప్రభంజనమై అరాచక పాలకుల గుండెల్లో సింహస్వప్నమైందన్నారు. ప్రజల్ని చైతన్య పరుస్తూ తన యువగళం పాదయాత్ర లక్ష్యం దిశగా దూసుకుపోతుందన్నారు. ప్రజల కష్టాల వింటూ కన్నీళ్ల తుడుస్తూ సాగుతున్న నా పాదయాత్ర ఈ రోజు కావలి అసెంబ్లీ నియోజకవర్గం కొత్తపల్లి వద్ద చారిత్రాత్మక 2 వేల కిలోమీటర్ల మజిలీకి



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న లోకేష్

చేరుకోవడం జీవితంలో మరుపరాని ఘట్టమన్నారు. ఇందుకు గుర్తుగా కొత్తపల్లిలో ఆక్వా రైతులకు చేయూతనిచ్చే ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేస్తానని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. చారిత్రాత్మక 2 వేల కిలోమీటర్ల మజిలీకి చేరుకోవడంతో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, టిడిపి పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తల కరతాళధ్వనుల మధ్య నారా లోకేష్‌ని అభినందనలతో ముంచెత్తారు. యువగళంలో రెట్టింపు ఆనందోత్సాహాలు పొంగిపొర్లాయి. యువగళం పాదయాత్ర పూర్తయ్యేంత వరకు నారా లోకేష్ వెంట నిలుస్తామని యువగళం బృందాలు ప్రతిజ్ఞచేశాయి. ఈ శిలాఫలకం పైలాన్ వద్ద పెద్దఎత్తున బాణాసంచా పేల్చి బెలూన్లను ఎగురవేస్తూ కేరింతలు కొట్టారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో తనవెంట నడుస్తున్న యువగళం బృందాలకు అభినందనలు తెలిపారు. లక్ష్యాన్ని చేరుకునే వరకు ఇదే దూకుడు కొనసాగించాలని యువగళం బృందాలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పీతల సుజాత, ఎమ్మెల్సీలు దువ్వాడపు రామారావు, భూమిరెడ్డి రాంభూపాల్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శులు బీద రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు బి.సి.జనార్దన్‌రెడ్డి, మీనాక్షి నాయుడు, కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, యువపారిశ్రామికవేత్త, కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, బీద రవిచంద్ర కుటుంబ సభ్యులు, టిడిపి నేతలు, మహిళలు పాల్గొన్నారు.

## జగన్‌ను క్షమాపణ కోరు.. నీ కొడుకును ఎమ్మెల్యేను చేస్తా..
### నేను పాతరోజుల్లోకి వెళ్తే నీవు ఎవరి కోసం కష్ట పడుతున్నావో.. అది ఉండదు : జెసి ప్రభాకర్‌కు హెచ్చరించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**అనంతపురం, జులై 11 ప్రభాతవార్త బ్యూరో:** గతంలో జెసి ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబీకులపై చేసిన వ్యాఖ్యల పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి క్షమాపణ కోరితే, తాడిపత్రి ఎమ్మెల్యేగా తాను తప్పుకుని జెసి ప్రభాకర్‌రెడ్డి కొడుకును ఎమ్మెల్యేగా చేస్తానని, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచించారు. అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మంగళవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 ఏళ్లపాటు జిల్లాలో రాజకీయాలు చేశామని చెప్పుకుంటున్న జెసి ప్రభాకర్‌రెడ్డి, జెసి దివాకర్‌రెడ్డిలు నేడు తమ వయస్సును కూడా మరిచి రానున్న ఎన్నికల్లో తాడిపత్రి టికెట్టు బిసిలకు ఇస్తారన్న భావనతో ఎంతో చిన్న వయస్సు ఉన్న నారా లోకేష్ కాళ్లు పట్టుకుంటున్నారంటే వారు ఎంతగా దిగజారి పోయారో తెలుస్తోందన్నారు. రాజకీయంగా నీకు, మీ కుటుంబానికి భవిష్యత్తు లేదని భావించే తలుపులు మూసి టీడీపీ నాయకుల కాళ్లు పట్టుకుంటున్నావని ప్రభాకర్‌రెడ్డి వైఖరిపట్ల ఎద్దేవా చేశారు. గతంలోవైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నీవు ఎలా దూషించావో అప్పట్లో నీ గురించి సోషల్ మీడియాలో ప్రజలు ఏ విధంగా తిట్టారో గుర్తుకు చేసుకోవాలని సూచించారు. నీ కొడుకు రాజకీయ భవిష్యత్తు కోసం నీవు ఇంతలా దిగజారాల్సిన అవసరం లేదని, ముఖ్యమంత్రిని కలిసి క్షమాపణ కోరితే ఆయన కూడా పెద్ద మనస్సుతో నిన్ను క్షమిస్తారని, తాను ఎమ్మెల్యేగా తప్పుకుని నీ కొడుకును తాడిపత్రి ఎమ్మెల్యేగా చేస్తానని సూచించారు. వ్యవసాయ ఆధారిత భీమా తన చీనీ చెట్లకు వచ్చిందని జెసి ప్రభాకర్‌రెడ్డి ఎంతో బాధపడుతున్నాడని వాటికి భీమా మంజూరుకు ఇన్నేళ్ల వయస్సు ఉన్న చీనీ చెట్లకు ఇవ్వాలన్న నిబంధన ఎక్కడా లేదని పేర్కొన్నారు. అసలు వ్యవసాయం గురించి మీకేమి తెలుసని, ఏరోజైనా వ్యవసాయంచేశావా అని జెసి ప్రభాకర్‌రెడ్డిని ఆయన ప్రశ్నించారు. గతంలో లిక్కర్ కేసులు, అక్రమంగా బనాయించింది జెసి కుటుంబీకులేనని, గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహించిన చరిత్ర తనదని తనపై బనాయించిన లిక్కర్ కేసులు కూడా కొట్టి వేశారని గుర్తు చేశారు. గతంలో మా అన్న హత్య గురించి మాట్లాడుతున్నావని రానున్న ఎన్నికల్లో ఓడిపోతే నన్ను కూడా ఏదో చేస్తానంటున్నావని, నేనుపాత రోజుల్లోకి వెళ్తే నువ్వు ఎవరికోసం కష్టపడుతున్నావో అది ఉండదని హెచ్చరించారు. నేను రాజకీయాలు పక్కన పెడితే



ఎంత వరకైనా వెళ్తానని, టీడీపీలో నిన్ను సపోర్ట్ చేసే నేత ఒక్కరు కూడా ఉండరని, జెసి ప్రభాకర్‌రెడ్డిని హెచ్చరించారు. 2024 ఎన్నికల్లో నీకు ఓటమి అంటే ఏంటో చూపిస్తానని ఘాటుగా హెచ్చరించారు.

## వైద్య ఆరోగ్య శాఖలో ఏసిబి అధికారుల దాడులు:పట్టుబడిన అవినీతి అధికారి

**మంగళగిరి, జూలై 11, ప్రభాతవార్త :** మంగళగిరి ఆటోనగర్‌లోని ఆరోగ్య,కుటుంబ సంక్షేమ కమీషన్ కార్యాలయంలో ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఆటోనగర్ ప్రాంతంలోని ఏపిఐఐసీ భవన్‌లో గల హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆఫీసుపై మంగళవారం గుంటూరు రేంజ్ ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ కార్యాలయంలోని ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం సూపరింటెండెంట్ సయ్యద్ లయిాక్ అహ్మద్ ఫిర్యాదిదారుడి వద్ద నుండి రూ.16వేలు లంచంగా తీసుకుంటుండగా గుంటూరు రేంజ్ అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను గుంటూరు రేంజ్ అవినీతి నిరోధక శాఖ డిఎస్పీలు సత్యానందం, ప్రతాప్‌కుమార్‌లు మీడియ సమావేశంలో వివరాలు వెల్లడించారు. గుం టూరు లోని అరుంధతి నగర్‌కి చెందిన పి.నరేంద్రబాబు, భార్య, మరియు ఏడుగురు ఇతర గ్రేడ్-3 ఏఎన్ఎంల అంతర్ జిల్లాల పరస్పర బదిలీల ధరఖాస్తులను ప్రాసెస్ చేయడానికి రూ.40వేలు లంచంగా హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం సూపరింటెండెంట్‌గా



మీడియాకు ముఖం చాటేస్తున్న ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం సూపరింటెండెంట్ సయ్యద్ లయిాక్ అహ్మద్

పనిచేస్తున్న సయ్యద్ లయిాక్ అహ్మద్ డిమాండ్ చేశారు. దీంతో ఫిర్యాదిదారుడు పి.నరేంద్రబాబు ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. దీనిపైన కేసు నమోదుచేసుకున్న ఏసిబి అధికారులు పక్కా ప్లాన్ వేసునొకి మంగళవారం ఆకస్మికంగా కార్యాల యానికి వెళ్ళి ఫిర్యాదిదారుడు నరేంద్రబాబు రూ.16 వేలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

ఈమేరకు నిందిత అధికారిని అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరచనున్నట్లు ఏసిబి డిఎస్పీలు తెలిపారు.



ఊరేగింపుగా పవిత్ర సారె సమర్పణకు వస్తున్న దేవదాయ శాఖ మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

## దుర్గమ్మకు దేవాదాయ శాఖ మంత్రి ఆషాఢం సారె

### శానిటరీ ప్రసాద విభాగాల సిబ్బంది పవిత్ర సారె

**ఇంద్రకీలాద్రి, జులై 11, ప్రభాతవార్త :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మంగళవారం బ్రాహ్మణవీధి, జమ్మిదొడ్డి కార్యాలయమునకు వచ్చి వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ జమ్మిదొడ్డిలోని దేవతా మూర్తులకు పూజలు నిర్వహించి, అనంతరం మంగళవాయిద్యముల నడుమ ఊరేగింపుగా కనకదుర్గానగర్, మహామండపం మీదుగా మేళతాళాలు, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాల నడుమ అంగరంగ వైభవముగా అమ్మవారి ఆలయమునకు చేరుకొని అమ్మవారికి పవిత్ర సారె సమర్పించి, అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు. వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ప్రసాదము, శేషవస్త్రము,చిత్రపటము అందచేశారు. సారె సమర్పణ కార్యక్రమం లో వీరితో పాటు విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు, చిత్తూరు ఎమ్మెల్యే జె.శ్రీనివాస్, దేవదాయ శాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణ దంపతులు, డిప్యూటీ కమీషనర్ విజయరాజు, ఆలయ ఉప ఈవో పి.గురుప్రసాద్, సహాయ కమీషనర్ శాంతి, ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దారాంబాబు, కట్టా సత్తయ్య, చింతా సింహాచలం, చింకా శ్రీనివాసులు, కేసరి నాగమణి, కొలుకులూరి రామసీత, అనుమోలు ఉదయలక్ష్మి, దేవదాయశాఖ అధికారులు, ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ మరియు వైదికసిబ్బంది, ఇతర అధికార అనధికార సిబ్బంది పాల్గొన్నారు.



అస్వస్థతతో ఉన్నా సభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని.

## అస్వస్థతకు గురైన మంత్రి విడదల రజని

### వైద్యులు ఓఆర్ఎస్ అందివ్వటంతో అలసట నుండి ఊరట

**జగ్గయ్యపేట, జూలై 11, ప్రభాతవార్త :** రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని అస్వస్థతలకు గురయ్యారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో మంగళవారం ఎంఎల్ఏ-ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో మంత్రి విడదల రజని పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు విచ్చేశారు. ఇటీవలి కాలంలో విశ్రాంతి లేకుండా శ్రమిస్తుండటంతో మంత్రి రజని కొంత అస్వస్థతకు గురయ్యారని, అయినప్పటికి కార్యక్రమాలను విజయవంతం చేశారని ప్రభుత్వవిప్ ఉదయభాను సభలో అన్నారు. జగ్గయ్యపేట ప్రభుత్వ వైద్యశాలలో రూ.3 కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించిన 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి భవనాన్ని, కొల్లా కాంప్లెక్స్ మిట్టగూడెం వద్ద రెండు అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్లను మంత్రి రజని ప్రారంభించారు. సభలో నిసత్తువుగావున్న మంత్రి పరిస్థితి గమనించి వైద్యాధికారులు ఓఆర్ఎస్‌ను అందించగా ఆమె సేవించి కొంత ఉపశమనం పొందారు. అనంతరం సభ నుండి నేరుగా వెళ్ళిపోయారు.

## ఢిల్లీ వెళ్లిన పోల్ కమిషనర్ మీనా



**విజయవాడ,జూలై11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఎన్నికల కమీషనర్ ఎంకె మీనాను కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) ఢిల్లీకి పిలిపించింది. రాష్ట్రంలో భారీగా ఓట్లు గల్లంతయినట్లు ఆరోపణలు వచ్చాయి.ఈ అంశానికి సంబంధించి విపక్షాలు, అధికార పక్ష నాయకులు పలు అనుమానాలు వ్యక్తం చేసారు.ఈ వ్యవహారంపై కొందరు ప్రతిపక్షనేతలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలు, స్థానిక యంత్రాంగం ఇష్టారీతిన ఓట్లు చేర్చడం,తొలిగించడంపై కేంద్ర ఎన్నికల సంఘానికి పలు పార్టీల నేతలు,స్వచ్ఛంధ సంస్థలు ఫిర్యాదు చేసారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆక్రమాలకు పాల్పడిన అధికారులు, పోలీసు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఇటీవల సీఈసీ కుడా ఆదేశించింది.రాష్ట్ర ఎన్నికల సంఘం కుడా అక్రమంగా నమోదైనట్లు గుర్తించిన పలు ఓట్లును తొలిగించింది.ఈ వ్యవహారానికి సంబంధించి విచారణకు ఆదేశించింది.ఈ పరిణామాల క్రమంలో ఏపీ ఎన్నికల కమీషనర్ ఎంకె మీనాను కేంద్ర ఎన్నికల సంఘం ఫిర్యాదు చేసింది.ఈ పరిణామాల క్రమంలో జరిగిన పరిస్దితులను వివరిం చేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్‌ను ఢిల్లీకి రావాలని కోరింది.ఆయన నేటి మధ్యాహ్నం సీఈసీతో బేటీ అయ్యారు.ఇందుకు సంబంధించిన వివరాలను బయటకు వెల్లడి కాలేదు.

## అమరావతి రాజధాని వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై విచారణను డిసెంబర్‌కు వాయిదావేసిన సుప్రీం



**విజయవాడ, జూలై11,ప్రభాత వార్తప్రతినిధి:** అమరావతి రాజధాని వ్యవహా రంలో దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణను డిసెంబరు వాయిదా వేసింది. రాజ్యాంగ ధర్మాసనం పరిధిలో కేసుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో ఇప్పుడు ఈ కేసును ఇప్పటికి ఇప్పుడు విచారించలేమని స్పష్టం చేసింది. ఆరునెలల్లో అమరావతిని నిర్మించాలన్న ఏపీ హైకోర్టు నిర్మించాలన్న ఏపీ హైకోర్టు ఆదేశాలపై గత విచారణలో సుప్రీంకోర్టు స్టే విధించింది.ఈ క్రమంలో ఈ కేసును గతంలో విచారణ చేసిన నా న్యాయమూర్తి కెఎం జోసెఫ్ రిటైర్ కావడంతో నూతన ధర్మాసనానికి కేసును బదిలీ చేసారు. ఈ కేసు పూర్తి స్దాయి విచారణ డిసెంబరులో చేపడతామని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం వెల్లడించింది. కేసును అత్యవసరంగా విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ తరపున మాజీ అటార్నీ జనరల్ వేణుగోపాల్ ధర్మాసనాన్ని కోరారు.అయితే నవంబరు వరకు రాజా ్యంగ ధర్మాసనాల కేసులు విచారణించాల్సి ఉందని, డిసెంబర్‌లోగా అత్యవసరంగా కేసు విచారణ సాధ్యం కాదని సుప్రీం కోర్టు తెలిపింది.ఈ కేసులో కోర్టు రిజిస్ట్రీ తెలిపిన వివరాలును అనుసరంచి ఈ కేసులో ప్రతివాదులందరికి నోటీసులు అందలేదని, అందువలన ఈ కేసును విచారించడం సబబు కాదని సుప్రీం కోర్టు తెలిపింది,ఈ కేసులో ఇద్దరు ప్రతివాదులు మరణించినట్లుగా తమ వద్ద నివేదిక ఉందని,వారు మినహా మిగతా వాళ్ళందరికి నోటీసులు ఇచ్చామని అత్యున్నత ధర్మాసనం దృష్టికి తీసుకెళ్ళారు.అంతేకాకుండా వారిద్దర్ని ప్రతివా దుల జాబితా నుంచి తోలిగించాలని సుప్రీం కోర్టు దరఖాస్తు పెట్టుకున్నట్లు ఏపీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనికి సమ్మతించిన ధర్మాసనం వాటికి సంబంధించిన వివరాలను దృష్టికి తీసుకుని రావాలని ఆదేశించింది.

# తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఖాయం

## అవినీతి తారస్థాయికి చేరింది: బిజెపి ఎంపి కె.లక్ష్మణ్



**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** తెలంగాణలో డబుల్‌ఇంజిన్ సర్కార్ రావడం ఖాయమని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యంత అవినీతి ప్రభుత్వం తెలంగాణ, అవినీతి తారాస్థాయికి చేరిందన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నరేంద్రమోడీ తొమ్మిది సంవత్సరాల పాలన ప్రగతి నివేదిక ప్రజల ముందు ఉంచామన్నారు. రాబోయే ఎన్నికలలో సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తి బిజెపికి తప్ప ఏ పార్టీకి లేదన్నారు. దక్షిణాదిలో అనేక పర్యాయాలు కర్ణాటకలో అధికారం చేపట్టామన్నారు. తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు జాతీయ నాయకత్వం రంగంలోకి దిగిందన్నారు జాతీయ నాయకత్వం ప్రకాష్ జవదేకర్‌ను రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్‌గా, సునీల్ బన్సాల్‌ను సహ ఇంచార్జ్‌గా నియమించిందన్నారు. వరంగల్ ప్రదాని సభతో తెలంగాణలో అధికారంలోకి వస్తామనే విశ్వాసం ఏర్పడిందన్నారు. బిఆర్ఎస్‌న ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బహిరంగంగా కడియం శ్రీహరిపై దోచుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ ఆరోపణలపై స్పందించలేదన్నారు. కాంగ్రెస్ మళ్లీ బిఆర్ఎస్ గూటికి వెళ్తుంది అందుకే ఓటు వేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఎన్నికలను ఎదుర్కొనేందుకు వందల రోజుల భవిష్యత్తు కార్యాచరణను రూపొందించామన్నారు. జూలై 15 నుంచి 31వ తేదీ వరకు కనీసం 30వేల మందిని వ్యక్తిగతంగా కలుస్తామన్నారు. 17 పార్లమెంట్లలో మోడి, అమిత్ షా, జెపి నడ్డాలు పర్యటిస్తారన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి కనీస మానవత్వం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు పూటకోమాట మాట్లాడుతునానరన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ వేరుకాదని నిరూపిస్తామన్నారు. నవయువ ఓటర్ల ఎన్‌రోల్‌మెర్ చేసి వారితో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి పది రోజులకు ఒక అంశంపై పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు.

# జిఒ 59 కింద ఇళ్ల క్రమబద్ధీకరణ రుసుం తగ్గించాలి

### బిపిఎల్ వర్గాలకు ఉచితంగా రెగ్యులరైజ్ చేయాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జీవో 59 క్రింద పేద, మధ్య తరగతి వర్గాలకు నామ మాత్రపు ధరకే నివాసస్థలాలను క్రమబద్ధీకరించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ జీవో కింద క్రమబద్ధీకరణ రుసుంను ప్రస్తుత మార్కెట్ ధర ఆధారంగా నిర్ణయించడంతో చెల్లించా ల్సిన మొత్తం కొన్నిచోట్ల పదుల లక్షలల్లో ఉన్నదని అన్నారు. దీంతో జీవో 59 కింద తమ ఇంటి స్థలాలలను క్రమబద్ధీకరించుకోవాలనుకున్న చాలామంది ఆశలు అడియాశలు అయ్యాయని.. ఆ మొత్తాన్ని చెల్లించకపోవడంతో రెవిన్యూ యంత్రాంగం ఆ ఇండ్లను కూల్చి వేసేందుకు పూనుకుంటుందని కూనంనేని తెలి పారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఇలాంటి ఘటనలు చాలా చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి కేసీఆర్ జోక్యం చేసుకొని ఇండ్ల కూల్చివేతను నిలిపివేసేందుకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జీవో 59 కింద క్రమబద్ధీకరణకు మార్కెట్ ధర ఆధారంగా కాకుండా పేద, మధ్యతరగతి ప్రజలకు వెసులుబాటు ఉండేలా నామమాత్రపు ధరను నిర్ణయించాలని కోరారు. జీవో 59 కింద దరఖాస్తు చేసుకున్న బీపీఎల్ వర్గాల వారికి జీవో 59 కింద ఉచితంగా క్రమబద్ధీకరించేందుకు అవకాశం కల్పించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

# రైతులకు 24గంటల కరెంటు ఇవ్వడమే కాంగ్రెస్ విధానం

● ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రైతులకు 24గంటలకు కరెంటు ఇవ్వటమే కాంగ్రెస్ విధానం అని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్ 24గంటల కరెంటు పేరుతో రైతులను మోసం చేస్తున్నారన్నారు. బిఆర్ ఎస్ నేతలు రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరింస్తుందన్నారు. కెటిఆర్ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బషీర్‌బాగ్ విద్యుత్ కాల్పులు జరిగినప్పుడు టిడిపిలో ఉన్న కెసిఆర్ ఎందుకు నోరు మెదపలేదన్నారు. అనాడు టిడిపి సర్కార్ విద్యుత్ కాల్పుల్లో కెసిఆర్ భాగస్వామి అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ అన్నారు. 24గంటల కరెంటు వెనుక ఎంత అవినీతి జరిగిందో మా దగ్గర ఆధారాలు ఉన్నాయన్నారు. విద్యుత్ కొనుగోలు అవినీతిలో కెసిఆర్ కుటుంబ పాత్ర ఉందన్నారు. రైసు మిల్లర్లతో కలిసి దోపిడికి పాల్పడింది కెటిఆర్ కాదా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కెసిఆర్ సర్కార్ అవినీతిని వెలికి తీస్తామన్నారు. అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టాలన్నారు. ఎమ్మెల్యేల ఇళ్ల ముందు కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టాలన్నారు. కరెంటు కోతలపై నిలదీయాలంటూ పిలుపునిచ్చారు.



మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్

రాహుల్‌గాంధీపై అనర్హత అంశంలో బుధవారం సత్యాగ్రహ దీక్షచేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీష్‌లు పాల్గొన్నారు.

# సచివాలయంలో అవినీతి జలగ

### ఎసిబికి చిక్కిన అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ భాస్కరరావు

### అగనంపూడి ప్రశాంత్‌నగర్‌లో సచివాలయంలో ఎసిబి దాడులు

### రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

### ఇంటి పన్ను మార్చేందుకు డబ్బులు డిమాండ్







**విశాఖ క్రైమ్/ అగనంపూడి, ప్రభాతవార్త:** అగనంపూడికి చెందిన మామిడిసోమనాయుడు డాక్‌యార్డ్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. తన తల్లిపేరిట ఉన్న ఇంటి పన్నును తన పేరిట మార్చాలనికోరుతూ వారం రోజుల క్రితం అగనంపూడిప్రశాంత్‌నగర్ సచివాలయ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ డి.భాస్కరరావును కోరాడు. దీంతో సెక్రటరీ భాస్కరరావు హౌస్‌టాక్స్‌లో పేరు మార్చడానికి రూ.40 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో రూ.20 వేలు ఇవ్వడానికి అంగీకారం కుదిరింది. లంచం ఇవ్వడం ఇష్టంలేని సోమనాయుడు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశాడు.

ఈ మేరకు అడిషనల్ ఎస్పీ శ్రావణి నేతృత్వంలోని ఎసిబి అధికారులు మంగళవారం అగనంపూడి ప్రశాంత్‌నగర్ సచివాలయంలో దాడులు నిర్వహించారు. బాధితుడు సోమనాయుడు నుండి రూ.20వేలు లంచం తీసుకుంటుండగా సచివాలయ అడ్మినిస్ట్రేషన్ సె క్రటరీ భాస్కరరావును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతని నుండి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. లంచగొండిని అరెస్టు చేసి ఎసిబి న్యాయస్థానంలో హాజరుపరచనున న్నట్టు అధికారులు తెలిపారు.

ఈ దాడుల్లో అడిషనల్ ఎస్పీ శ్రావణితో పాటుగా డిఎస్పీ రమణమూర్తి, సిఐలుశ్రీనివాసరావు, సతీష్, కిషోర్‌కుమార్ తదితరులున్నారు.

**ఐదుగురి నుంచి రూ.లక్ష డిమాండ్:**

డాక్‌యార్డ్ ఉద్యోగి సోమనాయుడుతో పాటుగా మరో నలుగురు నుండి అగనంపూడి ప్రశాంత్‌నగర్ సచివాలయ సెక్రటరీ భాస్కరరావు రూ.లక్ష డిమాండ్ చేశాడు. కాగా వీరిలో ఒకరుమాత్రం ధైర్యంచేసి ఎసిబి అధికారులకు ఫిర్యాదుచేయడంతో లంచగొండి ఆట కట్టింది. ఇదిలా ఉండగా బాధితుడు సోమనాయుడు వైసిపి కార్యకర్తగా తెలుస్తుంది.

## ఎన్‌టిఆర్ గార్డెన్ ఘటనలో ముగ్గురిపై వేటు

### క్లాక్‌రూం నిర్వాహకులకు రూ.2,500 జరిమానా

### హెచ్ఎండిఎ పార్కుల్లో సర్వీసుల డిస్‌ప్లే బోర్డులు

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ గార్డెన్‌లోని క్లాక్‌రూం నిర్వా హకులు, సెక్యూరిటీ దురుసుగా ప్రవర్తిరించారని ట్విట్టర్‌తోపాటు పలు మీడియాలో వచ్చిన వార్తలపై హైదరాబాద్ మహానగర పాలక సంస్థ అధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంది. హెచ్ఎండిఎ కమిషనర్ ఆదేశాల మేరకు మంగళవారం బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు ఓఎస్‌డి చంద్రారెడ్డి ఎన్‌టిఆర్‌గార్డెన్ సందర్శించి ఘటన తీరును విచారించారు. ఘటనపై ట్విట్టర్‌లో పోస్టుచేసిన ఇక్బాల్ హుస్సేన్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విచారణ అనంతరం ఘటనకు బాధ్యురాలిగా గుర్తించిన మహిళ సెక్యూరిటీ సిబ్బందితోపాటు క్లాక్ రూంలో పనిచేస్తున్న ఇద్దరిని విధుల నుంచి తొలగించారు. క్లాక్‌రూం నిర్వాహకులకు రూ.2500లు పెనాల్టీ విధించారు. హెచ్ఎండిఎ పరిధిలో ఉన్న అన్ని పార్కుల్లో సేవల ఫీజులపై డిస్‌ప్లేబోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని అసిస్టెంట్ ఎస్టేట్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాస్‌కు బిపిసి ఓఎస్‌డి చంద్రారెడ్డి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని అమాయకులకు కుచ్చుటోపీ

● నిందితుడి కోసం రాయదుర్గం పోలీసుల గాలింపు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 11, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని అమాయకులకు మాయమాటలు చెప్పిన ఓ నిందితుడు బాధితుల వద్ద నుంచి భారీ ఎత్తున డబ్బు వసూలు చేసి ఉడాయించాడు. తనవద్ద పెట్టుబడి పెడితే రెట్టింపు ఇస్తానని ఆశ చూపడంతో నిందితుడి వలలో పడి మోసపోయిన ఓ బాధితుడు ఇచ్చిన పిర్యాదు అధారంగా పోలీసులు విచారణ చేపట్టడంతో నిందితుడు చేసిన మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదైన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇన్స్‌పెక్టర్ మహేశ్ కథనం ప్రకారం... రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం మజీద్‌పల్లికి చెందిన ఎరకోటి కృష్ణకు తన స్నేహితుడి ద్వారా కోటిపల్లి శ్రీనివాస్ పరిచయమయ్యాడు. గచ్చిబౌలిలోని ఫ్లోరా గ్రీన్స్ అపార్టుమెంట్‌లో నివాసం ఉండే శ్రీనివాస్ మాటలు కలిపి క్రిష్ణతో స్నేహం పెంచుకున్నాడు. అనంతరం తనవద్ద పెట్టుబడి పెడితే సంవత్స రంలో రెట్టింపు డబ్బులు ఇస్తానని శ్రీనివాస్‌ను నమ్మించాడు. దీంతో శ్రీనివాస్ మాటలు నమ్మిన క్రిష్ణ రెండేళ్ల క్రితం 10లక్షల రూపాయలు, అనంతరం మరికొన్ని రోజులకు మరో 8లక్షల రూపాయలను పెట్టుబడిగా ఇచ్చాడు. కాగా రెండేళ్ళ దాటుతున్నా క్రిష్ణ ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో తాను మోసపోయానని గుర్తించి రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేశాడు. క్రిష్ణ తన పిర్యాదులో తనతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి శ్రీనివాస్ పలువురు బాధితులను సైతం మోసం చేసినట్లు పేర్కొనడంతో రాయదుర్గం పోలీసులు విచారణ చేపట్టారు. రాయదుర్గం పోలీసులు చేపట్టిన ప్రాథమిక విచారణలో శ్రీనివాస్ చేతిలో మోసపోయిన బాధితులు 20మంది వరకు ఉండవచ్చని అంచనాకు వచ్చారు.



శ్రీనివాస్ (ఫైల్)

ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో బాధితుల వద్ద నుంచి దాదాపు కోటి రూపాయల వరకు వసూలు చేసిన శ్రీనివాస్ తప్పించుకు తిరుగుతున్నాడని గుర్తించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, తెలంగాణలోని ఖమ్మం జిల్లాల పరిధిలో శ్రీనివాస్ చేతిలో మోసపోయిన బాధితులు ఉన్నారని, పూర్తి విచారణ చేపడితే బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని రాయదుర్గం ఇన్స్‌పెక్టర్ మహేశ్ తెలిపారు. శ్రీనివాస్ గత మూడేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈమేరకు నిందితుడి మీద 406,420 సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు శ్రీనివాస్ కోసం గాలింపు చేపట్టారు. శ్రీనివాస్ చేతిలోట మోసపోయిన బాధితులు ఎవ్వరైనా ఉంటే రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఇన్స్‌పెక్టర్ మహేశ్ సూచించారు.

# ఆర్టీసిలో ఉద్యోగభద్రత మార్గదర్శకాలను జారీ చేయాలి

### టిఎంయు రాష్ట్ర కార్యదర్శి థామస్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 11 ప్రభాతవార్త:** ఆర్టీసిలో ఉద్యోగభద్రత మార్గదర్శకలాలను వెంటనే జారీ యాజమాన్యం వేదింపుల నుంచి కార్మికులను రక్షించాలని ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మారంరెడ్డి థామస్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం థామస్‌రెడ్డి నాయకత్వంలో ఆర్టీసి వైస్‌చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ.సజ్జన్నార్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. కార్మికులకు రావాల్సిన ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న 2017, 2021 వేతన సవరణ తక్షణమే అమలు చేయాలని, కార్మికుల కష్టార్జితంతో నిలబెట్టుకున్న సంస్థ సీసీఎస్ అని, ఆ సీసీఎస్ సంస్థ డబ్బులు వాడుకుని ఇప్పటివరకు బాకీ పడ్డ డబ్బును తక్షణమే యాజమాన్యం సీసీఎస్ సంస్థకు చెల్లించాలని, ఆర్థిక అవసరాల కోసం సీసీఎస్‌ను నమ్ముకున్న కార్మికుల ఇబ్బందులను తొలగించాలని, మారిన పరిస్థితుల్లో కిలోమీటర్లు, పనిగంటలు విపరీతంగా పెంచి డ్రైవర్, కండక్టర్లను వేదించడం, పాత టిఐఎం మిషిన్‌లను ఇచ్చి వాటివల్ల ఇచ్చే అన్నిరకాల సమస్యలను కార్మికులను బలి చేస్తున్నారని, కొత్తం టిఐఎంమిషిణ్‌లను ఏర్పాటు చేసిన పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రెస్ట్‌రూమ్ సౌకర్యం లేకుండా నైటౌట్ డ్యూటీలు వేయడం, సత్వరంగా అప్పీల్ పరిష్కారం, ఆర్‌పిఎస్ బాండ్ మొత్తాలు చెల్లింపు, రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిపడ్డ మొత్తాల చెల్లింపు ఇంకా అనేక ఇతర సమస్యలు పరిష్క రించాలని కోరారు. ఆర్టీసి ఎండిని కలిసిన వారిలో ఆర్టీసి టిఎంయు ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి, ముఖ్యసలహాదారఉ బి.యాదయ్య, అధ్యక్షుడు కమలాకర్‌గౌడ్ తదితరులున్నారు.

# గ్యాస్ లీకేజీతో అగ్నిప్రమాదం

### ఏడుగురికి తీవ్రగాయలు, ఐదుగురి పరిస్థితి విషమం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 11, ప్రభాతవార్త:** బోనాల పండుగ సందర్భంగా ఇంట్లో పిండివంటలు చేస్తుండగా గ్యాస్ లీకయి, ఒక కుటుంబం మొత్తం ప్రమాదానికి గురయిన ఘటన దోమలగూడలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమలగూడలోని రోజ్ కాలనీలో నివసించే పద్మ(50) ఇంటికి బోనాల పండుగ కోసం ఆమె కూతురు ధనలక్ష్మి (26), ఆమె పిల్లలు అభినవ్ (7), శరణ్య(5), విహాన్(4), పద్మ చెల్లెలు నాగమణి (40), మరిది ఆనంద్ (45) వచ్చారు. మంగళవారం ఉదయం పదకొండు గంట ప్రాంతంలో పిండివంటలు చేస్తూ ఉండగా రెగ్యులేటర్ దగ్గర నుండి గ్యాస్ లీకయి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.



మంటలలో చిక్కుకున్న పద్మ, ఆమె కుటుంబ సభ్యులు ఒక్కసారిగా కేకలు వేయటంతో స్థానికులు తలుపులు పగులకొట్టి నీళ్లు, ఇసుక చల్లి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అప్పటికే ప్రమాదంలో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న దోమలగూడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. రెగ్యులేటర్ సరిగా అమర్చకపోవటం వల్లనే ఘటన జరిగినట్లు భావిస్తున్నారు. మంటలు ఇల్లంతా వ్యాపించటంతో ఇంట్లో అన్ని వస్తువులు కాలి బూడిద అయ్యాయి. విషయం తెలిసిన వెంటనే ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, స్థానిక కార్పోరేటర్ రచనశ్రీ సంఘటనా స్థలికి చేరకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బోనాల పండుగ కోసం ఎంతో ఆనందంగా ఉన్న కుటుంబంలో ఇటువంటి విషాద ఘటన జరగటం పట్ల స్థానికులు సైతం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# చిన్నారులను మింగిన ఇసుక ఫిల్టర్ గుంత

### గుంతలో పడి ఇద్దరు మృత్యువాత

### హన్వాడ మండలంలో ఘటన

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 11, ప్రభాతవార్త:** ఫిల్టర్ ఇసుక తయారీ కోసం ఏర్పాటు చేసిన గుంతలో పడి ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..హన్వాడ మండలం చిన్నదర్పల్లి గ్రామ పరిధిలోని హనుమాన్ తండాకు చెందిన మూడావత్ వత్ శివ(9), కడావత్ గణేశ్(9)లు మంగళవారం బోనాల పండుగ సందర్భంగా సెలవు ఉండడంతో ఆడుకునేందుకు సమీపంలోని వాగులోకి వెళ్లారు. అయితే ఇసుక మాఫియాగాళ్లు తండా శివారులో ఇసుక ఫిల్టర్ కోసం తీసిన గుంత తీసి ఉంచారు.

ఇది గమనించిన చిన్నారులు స్నానం చేద్దామని గుంతలోకి వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండడంతో గుంతలో నుంచి బయటికి రాలేక నీట మునిగారు. పిల్లలు ఎంతకూ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పిల్లల కోసం వెతకగా నీటి కుంట సమీపంలో దుస్తులు కనిపించడంతో గుంతలో దిగి గాలించడంతో ఇద్దరు శవమై తేలారు. పిల్లలను చూసిన కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

# తూర్పుగోదావరి, కాకినాడ
# డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం జులై 12 2023


# ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమం



**గోకవరం, జులై 11, (ప్రభాతవార్త):** గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పి.హెచ్.సి.జి.కొత్తపల్లి సిబ్బంది సమక్షంలో "ప్రపంచ జనాభా దినోత్సవం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు డా.వనజాకుమారి ఎమ్.పి.హెచ్. ఈ.ఓ.వై.యెస్.రాయుడు కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుతం భారతదేశ జనాభా 142కోట్లు దాటి ప్రపంచ అత్యధిక జనాభా ఉన్న చైనాను అధిగమించినదని ప్రజలు అందరు పరిమిత కుటుంభం ఆవశ్యకత తెలిసికొని వివిధ కుటుంబ నియంత్రణ పద్దతులు అవలంభించి జనాభా పెరుగుదల అరికట్టుటకు తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కర్రి సూరారెడ్డి, పి.సత్యా నందం, మందపాటి సతీష్ హెల్త్ సూపర్ వైజర్ శ్రీను, శైలజ, హెచ్విలు, ఐ.సి.డి.యెస్. సూపర్ వైజర్ ఇందిరా, ఎస్.టియెస్.శ్రీనివాస్, పవన్, రమణ, అప్పారావు, శ్రీను, ఏ.ఎన్.ఎమ్‌లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం అత్యంత ప్రాధాన్యత

## - జగనన్న సురక్ష ద్వారా మిగిలిన అర్హుల గుర్తింపు : కలెక్టర్ మాధవీలత



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జులై 11, (ప్రభాతవార్త):** పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా సచివాలయ, వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి గత నాలుగేళ్లుగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను నేరుగా లబ్ధిదారుల ఇంటికే అందించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. కే.మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం రాజానగరం మండలం సూర్యాపేట గ్రామంలో గ్రామ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు జక్కంపూడి రాజా అధ్యక్షత వహించగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కే మాధవీలత మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 99 శాతం వరకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను లబ్దిదారులకు నేరుగా ఇంటి వద్దకే అందించిందన్నారు. మిగిలిన ఒక్క శాతం నేడు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అధికారులు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అర్హులై ఉండి ఇంకా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందని లబ్దిదారులను గుర్తించడం జరుగుతోందని అన్నారు. ఆ దిశలో అర్హత మేరకు వారికి ప్రయోజనం చేకూర్చనున్నట్లు తెలిపారు. గతంలో పెన్షన్, డ్వాక్రా రుణాలు, అవసరమైన ధృవ పత్రాలు మంజూరు కొరకు దూర ప్రాంతంలో ఉన్న మండల కేంద్రాలల్లోని తాహాశీల్దారు, యంపీడీవో కార్యాలయాలకు వెళ్లే పరిస్థితి ఉండేదన్నారు. నేడు మీ గ్రామంలో ఉన్న సచిలవాలయ వాలంటీర్లు ద్వారా ప్రభుత్వం అందించే సేవలను అందచేస్తూన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టరు సూచించారు. అర్హులై (మిగతా 6వ పేజీలో)

# జగనన్న సురక్షతో సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



**గండేపల్లి, జులై 11, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం ఉప్పలపాడులో సర్పంచ్ అడబాల రామాంజనేయులు ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని సర్పంచ్ అడబాల రామాంజనేయులు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టే సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అర్హులకు అందాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగపరుచుకోవాని, సంక్షేమ ఫలాలు నేరుగా లబ్దిదారులకు అందే విధంగా చర్యలు తీసుకున్న ఘనత జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం లోపంతో అర్హులైన లబ్ధిదారులకు పథకాలు ఏమన్నా అందకపోతే, దరఖాస్తు చేసుకునేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రూపొందించి రోజుకో గ్రామంలో అర్జీలు సేకరించి తక్షణమే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుని స్థానిక నాయకులతో పాటు మండల స్థాయి అధికారులు అందరూ అందుబాటులో ఉండే విధంగా కార్యక్రమం రూపొందించిన ఘనత కూడా సీఎంకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పరిమి బాబు, సర్పంచ్ అడబాల రామాంజనేయులు, ఎంపీపీ చలగళ్ల దొరబాబు, జాస్తి వసంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, గండేపల్లి మండలం జెసిఎస్ కన్వీనర్ మధు కుమార్, ఎంపీడీవో వెంకట్ రామన్, తహసీల్దార్ సత్యనారాయణ, అధికారులు, ప్రజాప్రతినిధులు వాలంటరీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే : మాజీ మేయర్ సుంకర పావని

## - యువగళం రెండు వేల కిలోమీటర్లు మీటర్లు పూర్తైన సందర్భంగా అన్నదానం



**కాకినాడ సిటీ, జూలై 11 (ప్రభాతవార్త):** వైసిపి ప్రభుత్వం కుట్రలతో ఎన్ని అడ్డంకులు సృష్టించిన తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం ప్రజా మద్దతుతో రెండు వేల కిలోమీటర్లు పూర్తి చేసుకోవటం పట్ల తాము ఆనందం వ్యక్తం చేస్తున్నామని కార్పొరేషన్ మాజీ మేయర్, కాకినాడ జిల్లా తెలుగు మహిళా ఆద్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ అన్నారు. యువగళం పాదయాత్ర రెండు వేల కిలోమీటర్లు పూర్తైన సందర్భంగా యువనేతకు మద్దతు తెలుపుతూ స్థానిక సంతచెరువు సెంటర్ ఎన్టీఆర్ కాంటీన్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ లోకేష్ బాబు పాదయాత్ర ఎండ, వాన చూడకుండా చేస్తున్న పాదయాత్రకు విశేష స్పందనకు వైసీపీ ప్రభుత్వం బెంబేలు ఎత్తుతుందని వైసీపీ నాయకులకు వణుకు పుట్టిస్తుందని పావని ఎద్దేవా చేశారు. యువగళం పాదయాత్రలో లోకేష్ ఇస్తున్నా హామీలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తునారని, రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం తధ్యమన్నారు.

# సంక్షేమంతో ప్రజల సంతోషం



**యు.కొత్తపల్లి, జూలై 11 (ప్రభాతవార్త):** సంక్షేమంతో ప్రజలు సంతోషం వెలిబుచ్చుతున్నారని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. మండలంలోని కొత్త మూలపేటలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం, కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ద్వారా గత నాలుగేళ్లలో పొందిన లబ్ధిని వివరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ కారణం చేతనైనా ఇప్పటివరకు అర్హత వున్న వారికీ సంక్షేమ పథకాలు గుర్తించి అందజేయడం జరుగుతుందన్నారు. అర్హత ఉన్నవారికి వర్తించే ఏ సంక్షేమ పథకమైనా ఎవరు ఆపలేరని, ప్రజలు దీనిని గుర్తించుకోవాలన్నారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా అందించే ఏర్పాట్లను ప్రభుత్వం పూర్తిస్థాయిలో చేసిందన్నారు. దీని కోసం ఎవరిని అడగవలసిన అవసరం లేదని వాలంటీర్ ఇంటికి వచ్చి మీరు ఈ పథకానికి అర్హులని చెబుతారన్నారు. తగిన పత్రాలను వారికి అందజేస్తే వారే ఆన్లైన్ చేస్తారన్నారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ ఉమ్మడి జాన్, మండల కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాస రావు, మండల వ్యవసాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల బాబులు, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, కొత్తపల్లి, ఎండపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు మారిశెట్టి సత్తిబాబు, గుండ్ర రాజబాబు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయిపై స్పెషల్ డ్రైవ్...22 కేజీల గంజాయి పట్టివేత

## అయిదుగురు అరెస్ట్ : జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్




**కోనసీమ బ్యూరో, జులై 11, (ప్రభాతవార్త):** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు గంజాయి చేరవేస్తున్నారనే సమాచారంతో ప్రత్యేక నిఘా ఉంచి అయిదుగుర్ని అరెస్ట్ చేసి 22 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీధర్ తెలిపారు. తన కార్యాలయం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ మూలాలు ఎక్కడ వున్నా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి జల్లిడ పడుతున్నామన్నారు. ఇప్పటి వరకు 133 మంది గంజాయి సరఫరా, త్రాగే వ్యక్తులను అరెస్ట్ చేశామన్నారు. ప్రధాన నిందితులపై గంజాయి షీట్స్ ఓపెన్ చేస్తాం. ఎవరు అయినా ఈ సంఘటనలపై సమాచారం ఇస్తే 50 వేలు అవార్డు కూడా అందిస్తామన్నారు. అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో సెబ్ ప్రత్యేకంగా పనిచేస్తున్నారన్నారు. ఒరిస్సా ప్రాంతం నుంచి వివిధ మార్గాల ద్వారా పోలీస్ బృందాల సహాయంతో గంజాయిపై దాడులు నిర్వహించడం జరుగుతోందన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలలో ప్రత్యేక సదస్సులు, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ముఖ్యమైన కూడళ్లలో మాదక ద్రవ్యాల వినియోగ నియంత్రణకు సంబందించిన హోర్డింగ్‌లను ఏర్పాటు చేసి యువతపై మాదక ద్రవ్యాల ప్రభావం పడకుండా వారి భవిష్యత్తు నాశనం కాకుండా ఉండడం కోసం గత కొన్ని రోజులుగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ శ్రీధర్ అన్నారు. రామచంద్రపురం సర్కిల్ పరిధిలో నిఘా ద్వారా అయిదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నమన్నారు పెదపూడి మండలం చింతల లాకులకు చెందిన వాసంశెట్టి బన్నీ, కాకినాడ టౌన్, కొండయ్యపాలెంకు చెందిన మర్రెడ్డి దినేశ్వరరావు, రామచంద్రపురం మండలం పెదతాళ్లపొలం గ్రామానికి చెందిన కొప్పిశెట్టి సత్యనారాయణ, ప్రత్తిపాడు మండలం బావురువాక కు చెందిన కించు అప్పారావు, పిఠాపురం టౌన్ అగ్రహానికి చెందిన సంఘటాల రాజేష్‌లు ఈ ఘటనలో పాత్రదారులు అని ఎస్పీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డీజీపీ కె.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలమేరకు ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్ పర్యవేక్షణలో సాగిన ఈ నిఘాలో అల్లరి చిల్లరగా తిరిగే వ్యక్తులు గంజాయి పట్ల ఆకర్షణ అవుతున్నారన్నారు.

# కుంగ్ ఫూ పోటీల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఎస్పై శివప్రసాద్ అభినందన



**ఆలమూరు జులై 11, (ప్రభాత వార్త):** ఇటీవల రాజమహేంద్రవరంలో ఎస్ఎం కుంగ్ ఫూ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ నేషనల్ లెవెల్ కుంగ్ ఫూ పోటీల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని మాస్టర్ కే.సత్తిబాబు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఎస్పై ఎస్.శివ ప్రసాద్ విద్యార్థులను అభినందించారు. విజయం సాధించిన విద్యార్థుల వివరాలను కోచ్ శివ తెలిపారు. జూనియర్ కటౌస్ విభాగంలో సత్తాల సాయి లక్కీ మొదటి స్థానం, ఎల్లో బెల్ట్ విభాగంలో భావన లాస్య మొదటిస్థానం, గ్రీన్ బెల్ట్ విభాగంలో కర్రీ సాయి చరణ్ మొదటి స్థానం, స్పేరింగ్ జూనియర్ విభాగంలో భావన ఆదిత్య మొదటి స్థానం, వైట్ బెల్ట్ విభాగంలో వి.కిరణ్ మొదటి స్థానం, ఎల్లో బెల్ట్ విభాగంలో సాయి కార్తీక్ మొదటి స్థానం, షణ్ముఖ రెండవ స్థానం, తాతపూడి జీవన్ కుమార్ మొదటి స్థానం, కోరుకొండ రితేష్ కుమార్ రెండవ స్థానం, సీనియర్ వైట్ బెల్ విభాగంలో శ్రీరామ్ సాయి మొదటి స్థానం, జక్కుల వినయ్ కుమార్ రెండవ స్థానం, వరుణ్ రెండవ స్థానం, సిద్దు రెండవ స్థానం, ఎల్లో బెల్ట్ విభాగంలో జైపాల్ మొదటి స్థానం, చిటికెన పనిసత్య మొదటి స్థానం, ఆరంజ్ బెల్ట్ విభాగంలో సత్తాల సాయి లక్కీ మొదటి స్థానం, అత్తిలి సురేష్ మొదటి స్థానం, కార్తీక్ రెండవ స్థానం, గర్ల్స్ జూనియర్ విభాగంలో కర్రి నందిని రెండవ స్థానం, బూడిద ఇషిత మొదటి స్థానం, బ్లాక్ బెల్ట్ విభాగంలో పత్తి నాని బాబు ఛాంపియన్‌గా నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఎస్పై శివప్రసాద్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులోనే అత్యంత ప్రతిభ కనబరిచారని, రాబోయే కాలంలో ఉన్నత శిఖరాలను అధిరో హిస్తూ దేశానికే మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. విద్యార్థులను పలువురు అభినందించారు.

# ప్రజాదరణకు ఓర్వలేక వాలంటీర్లను రెచ్చగొడుతున్నారు

## - వాలంటరీల నుండి శ్రమ దోపిడికి వైసిపి ప్రభుత్వం పాల్పడుతుంది : పంతం నానాజీ



**కాకినాడ సిటీ, జులై 11, (ప్రభాతవార్త):** జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు వారాహి యాత్రలో వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక వాలంటీర్లను పవన్ కించపరి చారంటూ రెచ్చగొట్టి, భయపెట్టి దిష్టిబొమ్మలను దగ్ధం చేసే కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వహిస్తోందని ఆపార్టీ పీఏసీ సభ్యుడు, కాకినాడ రూరల్ ఇన్చార్జి పంతం నానాజీ విమర్శించారు. మంగళవారం గొడారిగుంట పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ మాట్లాడితే వైసీపీకి చెందిన వైజాగ్, బందర్, గుంటూరుల నుంచి కుక్కలు మొదగడం చేస్తారన్నారు. స్థానిక నాయకుడు దిష్టిబొమ్మలు తగలెట్టే కార్యక్రమం చేస్తూంటారని విమర్శించారు. ప్రభుత్వానికి అధికారులపై నమ్మకం లేకే వాలంటీర్లతో కుటుంబ సభ్యుల డేటాను సేకరణ చేస్తుందని ఆరోపించారు. ఈ సమాచారాన్ని ప్రభుత్వానికి ఇవ్వకుండా వైసీపీ పార్టీకి, క్రిమినల్స్, సంఘ విద్రోహులకు కొంత మంది వలంటీర్ల చేరవేస్తున్నారని పవన్ పేర్కొంటే, దానిని వైసీపీ వలంటీర్ల మనోభావాలు దెబ్బతీశారని రాద్దాంతం చేసి బలవంతంగా వాలంటీర్లతో ఆందోళనలు, దిష్టిబొమ్మల దగ్ధం కార్యక్రమాన్ని వైసీపీ చేయిస్తూం దానిని ఆరోపించారు. రాష్ట్రంలో 14 వేలు బాలికలు మిస్సింగ్ అయ్యారని మహిళా కమిషన్ చైరపర్సన్ వాసిరెడ్డి పద్య పేర్కొన్నారని, ఈ జాబితా చెప్పాలని డిమాండ్ చేశారు. వీటి వివరాలు మీరు చెబితే 10 రోజుల్లో కమిషన్ నోటీసులకు పవన్ జవాబు ఇస్తారన్నారు. యువత భవిష్యత్తు కోసం పవన్ పార్టీ పెట్టారని, వాలం టీర్లు అందరిపై వ్యాఖ్యలు చేయలేదని, తప్పులకు పాల్పడుతున్న కొంత మంది కోసం ప్రస్తావించడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం కావాలనే ఉద్దేశపూర్వకంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో వలంటీర్లను బెదిరించి, వాళ్లతో స్టేట్మెంట్లు, దిష్టిబొమ్మలకు తగలబెట్టిస్తున్నారని ఆరోపించారు. కనీస వేతనం రూ.10,810 లు ఇవ్వాల్సి ఉండగా వలంటీర్లకు కేవలం రూ. 5 వేలిచ్చి శ్రమదోపీడీకి ప్రభుత్వం పాల్పడుతుందని ఆరోపించారు. ఈ సందర్భంగా నానాజీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సీఎం జగన్ దిష్టిబొమ్మను లెంపకాయలు కొట్టి నిరసన తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు శిరంగు శ్రీనివాసరావు, బండారు మురళి, పుల్ల శ్రీరాములు, చైర్మన్ శ్రీను, గవర శ్రీరాములు, సోడె ముసలయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ మాత్యశ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవం



**కోరుకొండ, జులై 11, (ప్రభాతవార్త):** కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామం అంటే కళలకు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు పెట్టింది పేరు అని ఈ ప్రాంతంలో సంవత్సరం పొడవునా ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని తూర్పుగోదావరి జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. మంగళవారం కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో కొలువై ఉన్న మాత్యశ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆషాఢ మాసం ప్రారంభం సందర్భంగా అత్తవారింటి నుండి పుట్టింటికి వచ్చిన ఆడపడుచులు అమ్మవారికి బోనాలు సమర్పించడంతో జాతర మహోత్సవం ప్రారంభమవుతుందని వారం రోజులు పాటు నిర్వహించే ఈ జాతర మహోత్సవం ఆలయ కమిటీ ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంతో మహిమాన్వితమైన మాత్యశ్రీ మోదకొండమ్మ అమ్మ వారికి భక్తితో పూజిస్తే కోరిన కోరికలు నెరవేరతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం వలన చుట్టుపక్కల ప్రాంతాల నుండి భారీ ఎత్తున మహిళలు ఈ ప్రాంతానికి తరలి రావడం జరుగుతుందన్నారు. ఈ జాతర మహోత్సవం సందర్భంగా కళాకారులు ప్రదర్శించే విభిన్న వేషధారణలనుచూపర్లను కనువిందు చేశాయని అన్నారు.ఈ ప్రాంతంలో నివసించే ప్రజలు ఎంతో ఆత్మీయత అనురాగాలు కలిగి ఉండడం వలన గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎక్కువగా జరుగుతాయన్నారు. శ్రీ మోదకొండమ్మ అమ్మవారి చల్లని ఆశీస్సులు అందరి మీద ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవనం సాగించాలని, రైతాంగానికి మంచి దిగుబడులు రావాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభం



**పెదపూడి, జులై 11, (ప్రభాతవార్త):** పెదపూడి మండలం గొల్లల మామిడాడ -4 గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంకు టీం టూ సభ్యులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి విజయ భాస్కర్, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ వి నాగరాజు, మండల తహసిల్దార్ టి.సుభాష్, మండల అధ్యక్షురాలు కేత తులసి శ్రీనివాస్, మండల జెడ్పిటిసి పేపకాయల వెంకటలక్ష్మి వెంకటరమణ, కాకినాడ డివిజనల్ పంచాయతీ అధికారి, గొల్లలమామిడాడ -4 పంచాయతీ సిబ్బంది, అదనపు విధులతో ఏపీ త్రయం, కరకుదురు పంచాయతీ, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. గొల్లల మామిడాడ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు సమక్షంలో 950 మందికి సర్టిఫికెట్లు అందజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం అత్యంత ప్రాధాన్యత

(5వ పేజీ తరువాయి)

వుండి సాంకేతిక కారణాలు వలన ప్రభుత్వ పథకాలు పొందని లబ్ధిదారులను గుర్తించి ద్వై వార్షికగా జూలై డిసెంబర్ మాసాలలో వారికి పథకాల ప్రయో జనం చేకూర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ధృవపత్రాలు సకాలంలో అందించడంలో రాష్ట్రంలో జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు. సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, అధికారులు చక్కగా పని చేస్తున్నారన్నారని కలెక్టరు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు జక్కంపూడి రాజా మాట్లాడుతూ నియోజక వర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను జిల్లా కలెక్టరు పరిష్కరించారన్నారు. గృహనిర్మాణ లబ్ధిదారులకు ఏ గ్రామానికి సంబంధించి ఆగ్రామంలోనే ఇంటి స్థలాలు ఇస్తే లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మించుకునేందుకు వీలు ఉంటుందని జిల్లా కలెక్టరును ఆమేరకు కోరడం జరిగిందన్నారు. ఆ మేరకు లబ్ధిదారులు నివాసిత గ్రామాల్లోనే ఇంటి స్థలాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. పేదవానికి ఇల్లు మంజూరు చేయడం ద్వారా ఆస్తి హక్కును కల్పించి వారి జీవన స్థితిగతుల్లో మార్పులు తేవడంతో పాటు వారి తదుపరి వారసులకు కూడా ఉపయోగపడుతుందన్నారు. గడచిన నాలుగేళ్లలో ప్రజలకు చేరువలో సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశ పెట్టిన గొప్ప దూరదృష్టి ఉన్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా గొప్ప పరిపాలనా సంస్కరణలను తీసుకు వచ్చి సంక్షేమ పథకాల ఫలాలను నేరు గా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తున్నారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాలకు చెందిన అనేక సమస్యలు ఎదురయ్యాయని ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా నేడు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటింటికీ తిరిగి జల్లెడ పట్టి అర్హులని గుర్తించి మరీ సమస్యలను పరిష్కరించడం జరుగుతోందన్నారు. కరోనా సమయంలో వాలంటీర్లు అందించిన సేవలు వెలకట్టలేనివన్నారు. రాష్ట్రంలో అత్యధికముగా ప్రభుత్వ సేవలను అందించడంలో మన జిల్లా ప్రథమ స్థానంలో వుండే దిశలో జిల్లా యంత్రాంగం పనిచేస్తున్నదని అన్నారు. జీఎస్ఎల్ నుంచి ఎంతో కాలంగా బకాయి ఉన్నపంచాయితీ పన్ను రూ. 2.38 కోట్లు జిల్లా కలెక్టరు వారి చొరవతో గ్రామ పంచాయితీకి ఆదాయం సమకూరడం జరిగిందన్నారు. రాజానగరంలో గత ప్రభుత్వం వివిధ పథకాల క్రింద రూ. 54 లక్షలు ఖర్చు చేస్తే, గత నాలుగేళ్ళుగా ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాజానగరంలో దాదాపు రూ.14 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి పనులు చేపట్టామని, రావులచెరువును అభివృద్ధికి చేసుకోవడం జరిగిందన్నారు. అర్హులైన వెయ్యి మందికి ఇళ్ల స్థలాల పట్టాలను, రాజానగరం ప్రజల దాహార్తి తీర్చేందుకు గోదావరి నుంచి మంచినీటిని అందించేదుకు ఈ నెల 29 వ తేదీ బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జక్కంపూడి రాజా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు డా. కే. మాధవీలత, శాసనసభ్యులు, జక్కంపూడి రాజా చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు రైస్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ పవన్ కుమార్, యంపీడీవో రామారావు, స్థానిక నాయకులు మండల కన్వీనర్ దూలం పెద్ద, మందరపు వీర్రాజు, కొలపాటి వెంకన్న, గండి నానిబాబు, గంగిశెట్టి సోమేశ్వరరావు, వేమగిరి కృష్ణ, సర్పంచ్ కుందేటి ప్రసాద్,కొల్లి వీర్రాజు, ప్రగాఢ చక్రి ఆకుల శ్రీను, సంగీత ప్రసాద్, శ్రీను, అడబాల గంగాధర్ రావు, పిడుగు సత్తిబాబు, కారంకి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే ఉలిక్కి పడుతున్న వైసీపీ నాయకులు

**- పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం ఎమ్మెల్యే చిట్టిబాబుకు తగదు..హాలో గన్నవరం.. బైబై కొండేటి**





**అంబాజీపేట, జులై 11, (ప్రభాతవార్త):** వైసీపీ ప్రభుత్వ నాలుగేళ్లకాలంలో వైఫల్యాలను ఎత్తిచూపితే వైసీపీ నాయకులు ఉలిక్కిపడుతున్నారని, రెండవ విడతలో భాగంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పవన్ కళ్యాణ్ చేపడుతున్న వారాహి యాత్ర మరింత విజయవంతం కావడంతో వైసీపీ నాయకులు తట్టుకోలేక పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు స్థాయి జోరు పెంచారని ఉమ్మడి తూర్పు జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు ఆరోపించారు. పి.గన్నవరంనకు చెందిన ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసంశెట్టి కుమార్ స్వగృహం వద్ద విలేకరుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వారాహి యాత్రలో భాగంగా ఏలూరులో నిర్వహించిన బహిరంగ సభలో వలంటరీ వ్యవస్థపై పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలను వక్రీకరించి వలంటీర్లను తప్పుద్రోవ పట్టిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని 33 వేల గ్రామాల్లో ఉన్న దాదాపు 2.50 లక్షల మంది వలంటీర్లలో కొంతమంది ద్వారా ప్రజల నుండి సేకరించిన వ్యక్తిగత డేటా అసాంఘిక శక్తుల చేతుల్లోకి వెళ్తుందన్నారని తెలిపారు. వంద పండ్లలో ఒక పండు కుళ్ళిపోతే మిగిలిన పండ్లు కూడా కుళ్ళిపోతాయనే అర్ధంలో కొంత మంది వలంటీర్లు చేస్తున్న మోసాలు, దౌర్జన్యాలు మిగిలిన వారికి అంటకుండా చూసుకోవాలన్నారని చెప్పారు. విద్యావంతుడైన పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పవన్ కళ్యాణ్ మాటలను వక్రీకరించి వలంటీర్లను రెచ్చగొట్టి, మండల, గ్రామ అధికారుల సహకారంతో వలంటీర్లను రప్పించి మామిడికుదురు మండలం నగరం గ్రామంలో సోమవారం సాయంత్రం పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం దారుణమన్నారు. అలాగే ఎమ్మెల్యే చిట్టిబాబు ఆదేశాలతో మంగళవారం పి.గన్నవరం మూడు రోడ్ల సెంటర్లో వైసిపి నాయకులు దగ్గరుండి వలంటీర్లతో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయించారన్నారు. కోనసీమ ప్రాంతంలో అమలులో ఉన్న సెక్షన్ 30ని ఉల్లంఘించడంతో పాటు, జాతీయ రహదారిని దిగ్బంధనం చేసి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం ఎమ్మెల్యేకు తగదన్నారు. ప్రశాంతంగా ఉండే కోనసీమలో అలజడులు సృష్టించి వైసిపీ అధిష్టానం దృష్టిలో పడాలని చిట్టిబాబు ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేసారు. రెండేళ్ళ క్రితం ఒక మహిళా వలంటీర్ను ప్రజలు, వైసిపీ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే చిట్టిబాబు తీవ్రంగా విమర్శించినప్పుడు వలంటీర్లపై ప్రేమ ఏమయ్యిందని వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. వలంటరీ వ్యవస్థను తాము గౌరవంగానే పరిగణిస్తున్నామని, ప్రజల సొమ్మును జీతాలుగా ఇచ్చి వలంటీర్లను తమ పార్టీ కార్యకర్తలుగా వాడుకుంటున్నారని ఆరోపించారు. హాలో గన్నవరం.. బై బై కొండేటి.. అంటూ నినాదాలు చేశారు. అనంతరం సెక్షన్ 30ని ఉల్లంఘించి జాతీయ రహదారిపై దిష్టిబొమ్మను దగ్ధం చేయించిన ఎమ్మెల్యే చిట్టి బాబుపై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పి.గన్నవరం ఎస్సై హరికోటి శాస్త్రికి జన సైనికులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి, మామిడికుదురు, పి.గన్నవరం, అంబాజీపేట మండల శాఖల అధ్యక్షులు పోలిశెట్టి సతీష్, జాలెం శ్రీనివాసరాజా, సాధనాల శ్రీ వెంకట సత్యనారాయణ, దొమ్మేటి సాయికృష్ణ, నాయకులు అడబాల తాతకాపు, ఎస్ కె దొరబాబు, యడ్ల యేసు, కుప్పాల రాంబాబు, పోతు కాశి, దైవాల రాంబాబు, కంకిపాటి నరసింహారావు, యల్లమెల్లి చిట్టిబాబు, అరిగెల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై వాలంటీర్ల నిరసన



**కొత్తపేట, జులై 11, (ప్రభాతవార్త):** వాలంటీర్ వ్యవస్థపై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కొత్తపేటలో మంగళవారం గ్రామ వాలంటీర్లు నిరసన తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల వాలంటీర్లు కొత్తపేట మెయిన్ రోడ్డు మీదుగా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గత నాలుగు సంవత్సరాలుగా పార్టీలకు అతీతంగా ప్రజలకు ఎంతో సేవ చేస్తున్న తమపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం న్యాయం కాదన్నారు. పవన్ కళ్యాణ్ తమకు బహిరంగ క్షమాపణ చెప్పే దాకా పోరాటాన్ని ఆపేది లేదన్నారు.

## విష సర్పాల భారి నుండి రక్షించండి



**శంఖవరం, జులై 11, (ప్రభాతవార్త):** మండలంలోని కత్తిపూడి గ్రామం కొండ వారి పేటకు వెళ్ళే ప్రధాన రహదారి మార్గంలో వీధి దీపములు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. కాలనీకి వెళ్ళే రహదారిపై విద్యుత్ లైట్స్ పూర్తి స్థాయిలో లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గతంలో అనేక రకాలుగా అధికారులకు మరియు నాయకులకు దృష్టికి తీసుకెళ్లిన సంఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు. రహదారిపై విష సర్పాలు సంచరించడంతో భయపడాల్సిన పరిస్థితి నెలకొందని నిత్యం వందలాది మంది ఈ రహదారి ప్రయాణిస్తున్నారని పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తుంటే సమస్యను తాత్కాలికంగా పరిష్కరిస్తున్నారని పూర్తిస్థాయిలో వీధిలైట్లు ఏర్పాటు చేయడం లేదని పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులు లైట్లు ఏర్పాటుచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

**పెదపూడి, జులై 11, (ప్రభాతవార్త):** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని గొల్లల మామిడాడ లైన్స్ క్లబ్ శ్రీ సూర్య ఆధ్వర్యంలో సచివాలయ వాలంటీర్లకు లయన్ కడిమి శ్రీనివాస్, లయన్ ఎస్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రపంచంలో భారతదేశ జనాభా ప్రథమ స్థానంలో ఉందని, దీనివల్ల అనేక సమస్యలు ఏర్పడుతున్నాయని, ప్రతి ఒక్కరు కుటుంబ నియంత్రణ పాటించి ముందుకు సాగాలని తెలిపారు. ప్రతి వాలంటీర్ తమ పరిధిలో ఉన్న కుటుంబాలకు జనాభా పెరుగుదల వల్ల వచ్చే అనర్థాలను తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ చైర్మన్ కేత తులసి శ్రీనివాస్, లయన్ పప్పు రామకృష్ణారెడ్డి, లయన్ ఆర్‌వీఆర్‌కె చౌదరి, లయన్ రాయుడు రాఘవులు, లయన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# జగన్ దోచుకున్న లక్ష కోట్లు పేదలకు పంచుతాం : టీడీపీ నేత యనమల



**అమలాపురం, జులై 11, (ప్రభాతవార్త):** జగన్ రెడ్డి,అతని అనుచరగణం దోచుకున్న లక్షల కోట్ల రూపాయలను వెనక్కు తెచ్చి రైతులు, మహిళలు, యువత, పేదలందరికీ సంక్షేమ పథకాలుగా పంచిపెడతామని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు ప్రకటించారు. అమలాపురంలో మంగళవారం జరిగిన టీడీపీ చైతన్యరథ యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక కాపు కళ్యాణ మండపంలో జరిగిన సభలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ వైసీపీ పాలనలో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని దివాళా తీయించి ఆయన ఆస్తులు పెంచుకున్నాడని ఆరోపించారు. జగన్ ఒక రాజ్యాంగ వ్యతిరేక శక్తి అని మండిపడ్డారు.మూడు రాజధానుల అధికారం జగన్ రెడ్డికి లేకున్నా అమరావతి రాజధాని విధ్వంసానికి జగన్ కుట్ర పన్నుతున్నాడని విమర్శించారు. మహ్మద్ బీన్ తుగ్లక్ చేసిన చర్యల మూలంగా ఖజానా ఖాళీ అయిందని, ఆ తర్వాత తుగ్లక్ వంశం క్షీణించిందని, అదే పరిస్థితి రేపు జగన్ రెడ్డికి తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర సంపదను అతని సంపదగా మార్చుకుంటున్న కారణంగా ప్రభుత్వం అప్పుల పాలవుతోందన్నారు. రాష్ట్రం తిరిగి కోలుకోవాలంటే, మన భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. అందుకు అందరూ బాధ్యత వహించాలని హితవు పలికారు.ఫ్రెంచ్ విప్లవంలో జగన్ రెడ్డికి కూడా ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. జగన్ పాలనా వైఫల్యం కారణంగా ప్రజలపై 13 లక్షల కోట్ల భారం పడిందని రామకృష్ణుడు ఆందోళన వ్యక్తం చేశారు.జగన్ సంక్షేమ పథకాల అమలులో కూడా ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డాడని, అప్పులు తెచ్చి పేదవాడికి పేరు అడ్డం పెట్టుకుని సొంత ఖజానాకు తరలించుకున్నాడని ఆరోపించారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ టిడిపికి కంచుకోట వంటి అమలాపురంలో తిరిగి పసుపు జెండా ఎగురవేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. టిడిపి ఇంఛార్జి అయితాబత్తుల ఆనందరావు అందరినీ కలుపుకుని వెళుతూ పార్టీని పటిష్టం చేసుకోవాలని సూచించారు.టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల్ని రక్షించాల్సిన నాయకుడు ప్రజా భక్షకుడిగా మారాడని జగన్ రెడ్డిపై మండిపడ్డారు. మద్యాన్ని అడ్డం పెట్టుకుని ప్రజల రక్తం తాగుతున్నాడని ఆరోపించారు. జగన్ పాలనలో ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇసుక మాఫియా, మట్టి తవ్వకాలతో అరాచకం సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించిన నాయకుల పైనే కాదు.. మీడియా పైనా అక్రమ కేసులు, వేధింపులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్, రామచంద్రపురం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు ప్రారంభమైందే తెలుగుదేశంతో అని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన అమలాపురం నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే అమలాపురం ప్రాంతాన్ని కులాల చిచ్చు రగిలించిన వైసీపీకి గుణపాఠం చెప్పాలన్నారు. అమలాపురం అభివృద్ధి జరిగిందంటే టిడిపి హయాంలోనే అని చెప్పారు. అమలాపురం పార్లమెంట్ టిడిపి ఇంఛార్జి గంటి హరీష్ బాలయోగి మాట్లాడుతూ జగన్ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఒక దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును కనీసం సస్పెండ్ చేయలేదని విమర్శించారు. పోలీసు రక్షణ కల్పించి మరీ సన్మాన సభలు జరుపుకోవడానికి అవకాశం కల్పించడం సిగ్గుచేటన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి మాట్లాడుతూ మినీ మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ హామీల గురించి వివరించారు.రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ ఇష్యూ జోన్-2 టిడిపి చైతన్య రథయాత్ర నియోజకవర్గంలో నిర్వహించారు.బస్సుయాత్ర నల్లవంతెన, ఎర్రవంతెనకు చేరుకుంది. స్వర్గీయ ఎన్టీఆర్, స్వర్గీయ మెట్ల సత్యనారాయణరావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి కాలేజి రోడ్, హైస్కూల్ సెంటర్, గడియారస్తంభం సెంటర్, ముమ్మిడివరం గేటు మీదుగా సభావేదిక వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ మంత్రి కెఎస్ జవహర్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మాజీ మంత్రులు గొల్లపల్లి సూర్యారావు, చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎంపి ఎజెవి బుచ్చిమహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, చిల్లా జగదీశ్వరి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, జిల్లా టిడిపి ప్రధానకార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, అమలాపురం నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి బాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శులు పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర తెలుగుయువత ప్రధాన కార్యదర్శి చెరుకూరి సాయిరామ్,జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, జిల్లా తెలుగురైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఆకాశి జయవెంకట లక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు దెందుకూరి సత్తిబాబురాజు, మల్లుల పోలయ్య, అగిరెల నానాజీ, దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ఆకుల రామకృష్ణ, చిక్కాల గణేష్, బోళ్ల ప్రసాద్, బొర్రా ఈశ్వరరావు, బోళ్ళ వెంకటరమణ, పొలమూరి ధర్మపాల్, అవుపాటి వేణుగోపాల్, తెలుగుమహిళ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దుల రాజేశ్వరి, మాకిరెడ్డి పూర్ణిమ, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడితే టీడీపీదే అధికారం : కొవ్వూరు నియోజక వర్గ టీడీపీ పరిశీలకులు గొర్రెల శ్రీధర్



**తాళ్ళపూడి, జులై 11, (ప్రభాతవార్త):** నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయటమే ద్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త అంకుటిత దీక్షతో పనిచేయాలని కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు గొర్రెల శ్రీధర్ పేర్కొన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్ల పూర్తి అయిన నేపద్యంలో ఆయనకు మద్దతు పలుకుతూ కొవ్వూరు నియోజకవర్గం టీడీపీ టు మెన్ కమిటీ ఆద్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. అనంతరం పైడిమెట్ట సెంటర్‌లో జగజ్జివన్ రామ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రావిపాటి పంక్షన్ హాల్‌లో తాళ్ళపూడి మండల టీడీపీ అధ్యక్షులు నామన పరమేశ్వరరావు ఏర్పాటు చేసిన టీడీపీ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కొవ్వూరు టు మెన్ కమిటీ ఆద్వర్యంలో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమాన్ని సమిష్టిగా విజయవంతం చేయాలన్నారు. ఎన్నికలు ఏ క్షణమైనా రావచ్చుని, కార్యకర్తా సైనికుడుగా పని చేస్తే రాబోయే ప్రభుత్వం మనదేనని అన్నారు. ఈ కార్యక్రమం లో తాళ్ళపూడి చాగల్లు కొవ్వూరు మండలాల టీడీపీ నాయకులుకర్యకర్తలు పాల్గొన్నారు. దీనికి ముందు వేగేస్వరపురం నుండి ప్రక్కిలంక వరకు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాదయాత్ర చేశారు.

## పవన్ కళ్యాణ్ వాలంటీర్లకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### - రావులపాలెంలో దిష్టి బొమ్మ దగ్ధం



**రావులపాలెం, జులై 11 (ప్రభాతవార్త) :** వాలంటీర్ల వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై మంగళవారం రావులపాలెంలో గ్రామ వాలంటీర్లు నిరసన తెలిపారు. పురవీధుల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం జంక్షన్‌లో పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ ఒంటరి మహిళలు, వితంతువుల వివరాలు సేకరించి సంఘ విద్రోహ శక్తులకు వాలంటీర్లు సమాచారం ఇస్తున్నారన్న పవన్ తన మాటలను వెనక్కి తీసుకోవాలన్నారు. తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పేదల కోసం నిస్వార్ధంగా సేవ చేస్తున్న వాలంటీర్ల సేవలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ వ్యవస్థను నిర్వీర్వం చేయాలని చూస్తున్నారని, తక్షణమే తమకు పవన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.

## పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మండిపడుతున్న వాలంటీర్లు : వైస్సార్సీపీ నేతలు

**గోకవరం, జులై 11, (ప్రభాతవార్త):** ఏపీలో తాజాగా పవన్ కళ్యాణ్ రెండవ విడత వారాహి విజయయాత్రలో వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేగింది. పవన్ కళ్యాణ్ వాలంటీర్ల పై అనుచిత వ్యాఖ్యలు చేశారని తీవ్ర స్థాయిలో పవన్ కళ్యాణ్ తీరుపై వైస్సార్సీపీ నేతలు, వాలంటీర్లు మండి పడుతున్నారు. మంగళవారం మండల కేంద్రమైన గోకవరం లోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మహిళా వాలంటీర్లను అవమానించాడని మండిపడ్డారు. ఏలూరు వారాహియాత్ర సభలో పవన్ చేసిన వ్యాఖ్యలు దారుణమని ఖండించారు. మహిళలకు పవన్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వాలంటీర్ల వ్యవస్థ దేశంలోనే ఎంతో గుర్తింపు పొందిందని అన్నారు. వాలంటీర్లను జనం తమ కుటుంబంలో సభ్యులుగా చూస్తున్నారని, పవన్ కళ్యాణ్‌ను జనం క్షమించరని వైయస్సార్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్ అన్నారు. జగన్‌ను రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక పవన్ కళ్యాణ్ విషం చిమ్ముతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర వీరబాబు మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధిపై, సమస్యలపై పవన్‌కు కనీస అవగాహన లేదన్నారు. మహిళలంటే పవన్‌కు గౌరవం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజానీకం వాలంటీర్ వ్యవస్థను కొనియాడుతోందని గుర్తు చేశారు. కరోనా సమయంలో పవన్ ఫాం హౌజ్‌లోనే పడుకున్నాడని, వాలంటీర్ల మాదిరి ప్రజలకు సేవ చేయలేదని విమర్శించారు. వాలంటీర్లలో ఎక్కువశాతం మహిళలే ఉన్నారని చెప్పారు. అనంతరం పంచాయితీ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించి స్థానిక పోలీస్ స్టేషన్లో పవన్ కళ్యాణ్ పై వైసీపీ నాయకులు, వాలంటీర్లు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో పెచ్చుమీరుతున్న దళితులపై దాడులు

**- రావులపాలెంలో దళితుల భూములు కబ్జా - టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు**

**- టీడీపీలో చేరిన ప్రముఖ దళిత నాయకుడు కోనాల అంబేద్కర్**



**రావులపాలెం, జులై 11, (ప్రభాతవార్త):** ఇందిరమ్మ మీద అభిమానంతో దళితులు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి కొమ్ము కాస్తే ఆ అభిమానాన్ని నేటి వైసీపీ నేతలు సొమ్ము చేసుకున్నారని, ఒక్క ఛాన్స్ అంటూ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో దళితుల ఓట్లతో అధికారాన్ని కైవసం చేసుకుని, తిరిగి దళితులనే నిండా మోసం చేసారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు ధ్వజమెత్తారు. రావులపాలెంకు చెందిన ప్రముఖ దళిత నాయకుడు కోనాల అంబేద్కర్ మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. రావులపాలెం అంబేద్కర్ పార్క్ వద్ద టీడీపీ ఎస్సీ సెల్ ఆత్రేయపురం మండల అధ్యక్షుడు పాలంగి రవిచంద్ర అధ్యక్షతన జరిగిన సభలో కోనాల అంబేద్కర్ సుమారు వందమంది అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రావులపాలెంలో అంబేద్కర్ స్మృతి వనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో దళితులపై దాడులు పెచ్చుమీరి పోయాయని అన్నారు. దళితుడిని ఒక ఎమ్మెల్సీయే హత్యచేసి డోర్ డెలివరీ చేస్తే అతనికి ఘన స్వాగతం పలికే దుర్మార్గమైన పాలనలో మనం ఉన్నామన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో కూడా దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. గోపాలపురంలోని ఒక హెూటల్లో టిఫిన్ ప్లేట్ల మీద రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రం ఉండటంపై ప్రశ్నించిన అమాయక దళిత యువకులపై పోలీసులు దేశద్రోహం కేసు నమోదు చేయడం, నియోజకవర్గంలో పలువురు దళితులపై అక్రమ కేసులు, రావులపాలెంలో దళితులు దశాబ్దాలుగా కౌలు చేసుకుంటున్న భూములను స్థానిక ప్రతినిధే కబ్జా చేయడం వంటి సంఘటనలతో నియోజకవర్గంలో దళితులకు రక్షణ లేని పరిస్థితులను వైసీపీ నాయకులు తీసుకొచ్చారన్నారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కి, వారిపైనే దాడులకు తెగబడి, అక్రమ కేసులు నమోదు చేసి, వేధింపులకు గురి చేయడం వైసీపీ నేతలకు పరిపాటిగా మారిందన్నారు. ఇన్నాళ్లూ మాయమాటలు చెప్పి పబ్బం గడుపుకున్న వైసీపీ నేతలు ఆటలు ఇక సాగవన్నారు. దళితుల హక్కుల కోసం ఎన్నో ఏళ్లుగా పలు ఉద్యమాలు నడిపిన కోనాల అంబేద్కర్ రాకతో రావులపాలెంలో టీడీపీ మరింత బలోపేతం అయ్యిందన్నారు. తెలుగుదేశం పార్టీలో దళితులకు తగు ప్రాధాన్యత లభిస్తుందని ,ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల్లో వారికి సముచితస్థానం కల్పిస్తామని సత్యానందరావు అన్నారు. మరో ముఖ్యఅతిథి టీడీపీ అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ తన తండ్రి దివంగత స్వర్గీయ బాలయోగి ఆశయాలకు అనుగుణంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

**దళితుల జోలికొస్తే ఖబడ్దార్.... కోనాల అంబేద్కర్**

కొత్తపేట నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు ఏ దళితుడిని అన్యాయంగా ఇబ్బందులకు గురి చేసినా చూస్తూ ఊరుకోనని, ముందుండి పోరాడతానని కోనాల అంబేద్కర్ స్పష్టం చేసారు. కొత్తపేట నియోజకవర్గంలో గత నాలుగేళ్లలో దళితులపై వైసీపీ నాయకుల వేధింపులు, దాడులు, కబ్జాలు పెరిగి పోయాయన్నారు. వైసీపీ నాయకులు వేల కోట్ల రూపాయలు దోపిడీ చేస్తున్నారన్నారు. దళితుల పథకాలను రద్దు చేసి ఈ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందన్నారు. మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నాయకత్వంలో వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేసారు. కోనాల అంబేద్కర్ తో పాటు కట్నాల రాజశేఖర్, సబ్బితి నాని, ముళ్ళ ధనరాజు, కోనాల సుభాష్, సబ్బితి మహేష్, కొత్తపల్లి రాజు, కోనాల ఆనంద్, కోనాల అజయ్, ఇసుకపట్ల రమేష్, కాయల జైపాల్, పోతుమూడి వీర స్వామి, నేకూరి హరిచంద్ర ప్రసాద్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లి ఏసు, కొమ్ము నారాయుడు, గుత్తుల పట్టాభి రామారావు, చిలువూరి సతీష్ రాజు, జిల్లా కార్యదర్శి మాసాబత్తుల ఆనందరావు, కేతా శ్రీనివాసరావు, సర్పంచులు పల్లి భీమారావు, బూసి జయలక్ష్మి, దండంగి మమత, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## వాలంటీర్స్‌ను కించపరిచే ఉద్దేశం పవన్ కళ్యాణ్‌కి లేదు : పితాని

**ముమ్మిడివరం, జులై 11, (ప్రభాతవార్త):** వాలంటీర్సును కించపరచాలని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉద్దేశం కాదని ఆ పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు పితాని బాలకృష్ణ పేర్కొన్నారు. ముమ్మిడివరం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో బాలకృష్ణ మాట్లాడుతూ ఏలూరు సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలు వైసీపీ నాయకులు వక్రీకరించి వాలంటీర్స్ రెచ్చగొడుతున్నారు అన్నారు. ప్రజల సొమ్ముతో నియమింపబడిన వాలంటీర్స్‌తో వెట్టి చాకిరీ చేయించుకుంటూ పార్టీ స్వప్రయోజనాలకు వాడుకుంటున్నారు అన్నారు. వాలంటీర్స్ ద్వారా ప్రజల వ్యక్తిగత సమాచారం సేకరించడం ఎంతవరకు సమంజసం ఉన్నారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే వాలంటీర్లపై కక్ష సాధింపు చర్యలు కానీ తొలగించడం గాని ఉండదని వారిని ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తారన్నారు. వాలంటీర్స్ ఎవర్ని కించపరిచే ఉద్దేశం పవన్ కళ్యాణ్‌కు లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై కాగ్ నివేదికలోని అంశాలను ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా ప్రజలకు తెలియజేస్తుంటే మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ చేత పవన్ కళ్యాణ్‌కు నోటీసులు ఇప్పించడం దారుణం అన్నారు. ప్రభుత్వం వైఫల్యాలను ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పలేక ఇటువంటి




చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఎస్సీ బడుగు బలహీన వర్గాల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసిపి నేడు ఆ పార్టీ మంత్రులు నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతుంటే వాటిని ఖండించకుండా ఎస్సీ బీసీ బడుగు బలహీన వర్గాలను అణగదొక్కే ధోరణిలో ప్రభుత్వం వ్యవహరిస్తుందని త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకునే రోజులు వస్తాయన్నారు. ఈ సమావేశంలో గోదాసి పుండరీష్ గోలకోటి వెంకన్న బాబులు పాల్గొన్నారు.

## జనసేన నిరసన..అడ్డుకున్న పోలీసులు





**అమలాపురం, జులై 11, (ప్రభాతవార్త):** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో జనసేన నిరసనను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో పలువురు నేతలను అరెస్టు చేసి స్టేషన్‌కు పోలీసులు తరలించారు. ఈ సంఘటనలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబుని ఈడ్చుకుంటూ తీసుకెళ్లారు.

ఇందుకు సంబంధించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థపై చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి పవన్ కళ్యాణ్‌ను అవమానించి, దిష్టి బొమ్మను దగ్ధం చేయడంపై అమలాపురంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో జనసైనికులు మంగళవారం అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ర్యాలీ చేస్తూ జనసేన, పవన్ కళ్యాణ్‌కి మద్దతు గాను, వైసిపికి, సిఎం జగన్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో బాగంగా జనసేన నేతలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్దం చేసేందుకు ప్రయత్నించారు. ఇది పోలీసులు అడ్డుకోవడంతో బలవంతంగా తమ కార్యక్రమాన్ని కొనసాగించేం దుకు జనసేన నేతలు విశ్వప్రయత్నం చేశారు.

ఈ పరిస్థితుల్లో ఇన్ ఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు, జనసేన నాయకులను పట్టణ పోలీసులు బలవంతంగా పోలీస్ స్టేషన్‌కి తరలించారు. దీంతో విషయం తెలుసుకున్న జనసేనలోని మరో వర్గ నేతలు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని సంఘీభావం ప్రకటించారు. తదుపరి అరెస్టు చేసిన రాజబాబు, ఇతర నేతలను బెయిల్ విడుదల చేశారు. విడుదలైన అనంతరం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పవన్ కళ్యాణ్ వాఖ్యలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు.

## 10 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్టు



**జగ్గంపేట, జులై 11, (ప్రభాతవార్త):** అక్రమంగా సారా తరలిస్తున్నారని పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు జగ్గంపేట ఎస్సై విద్యాసాగర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. మంగళవారం జగ్గంపేట మండలం కొత్తూరు గ్రామంలో నిర్వహించిన ఈ దాడుల్లో అక్రమంగా సారా తరలిస్తున్న అదే గ్రామానికి చెందిన గళ్ళ ఉమామహేశ్వరరావు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి పది లీటర్ల సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అతడిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచడం జరిగిందన్నారు.

## జీతాల బకాయిలు వెంటనే చెల్లించాలని కోపరేటివ్ ఉద్యోగులు నిరాహార దీక్ష



**యానాం, జులై 11, (ప్రభాతవార్త):** యానాం నియోజకవర్గం యానాం కోపరేటివ్ స్టోర్స్‌లో సేల్స్ మేన్స్‌గా పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వం (కోపరేటివ్ సంస్థ) 33 నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో మంగళవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం సమీపంలోని ఫ్రాన్స్ తిప్ప వాటర్ ట్యాంకు వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో కోపరేటివ్ ఉద్యోగులు మాట్లాడుతూ కోఆపరేటివ్ సంస్థ తమకు 33 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని దీని కారణంగా తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా అధికారులు, నాయకులు వేతనాలు అందిస్తామంటూ మాటలు మాత్రమే చెప్పుకుంటూ వచ్చారని వేతనాలు మాత్రం ఇవ్వడం లేదన్నారు. తక్షణమే తమకు వేతనాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న ఈపీఎఫ్ తక్షణమే కట్టాలని, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, లిక్కర్ స్కాం నిందితులపై చర్యలు చేపట్టి విచారణ అనంతరం వచ్చిన సొమ్మును రికవరీ చేసి ఆ లక్షలాది రూపాయలు అధికారులు మాకు వేతనాలు చెల్లించాలని కోరారు. యధావిధిగా రేషన్ షాపుల ద్వారా నిత్యవసర వస్తువులు, బియ్యాన్ని అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కోఆపరేటివ్ స్టోర్స్ సేల్స్ మాన్స్ కి హెల్పర్లుగా పనిచేస్తున్న వారిని తక్షణమే గుర్తింపు కలిగించాలని తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని దీక్షా శిబిరం వద్ద సిబ్బంది మాట్లాడారు. అదేవిధంగా యానం ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు చెల్లి గోపీనాథ్ దీక్ష శిబిరం వద్ద సిబ్బందికి మద్దతు ప్రకటించి వారి డిమాండ్లు పరిష్కరించే వరకు ఎంప్లాయిస్ యూనియన్ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.

## అదనపు కట్నం కోసం వేధిస్తున్న నలుగురిపై కేసు నమోదు

**అంబాజీపేట, జులై 11, (ప్రభాతవార్త):** వివాహితను అదనపు కట్నం కోసం వేధిస్తుడటంతో భర్తతో పాటు అత్తమామలు, ఆడపడుచుపై అంబాజీపేట పోలీసులు కేసు నమోదు చేశారు. అంబాజీపేటకు చెందిన పిల్లి శ్యామలకు కాకినాడకు చెందిన పిల్లి వెంకటేశ్వరరావు (రాజేష్)కు 2013లో వివాహం జరిగింది. అప్పటి నుండి కొన్నేళ్ళపాటు వీరి కాపురం సజావుగా సాగింది. గత కొన్ని నెలల నుండి అదనపు కట్నం తీసుకురావలంటూ భర్త వెంకటేశ్వరరావు, అత్తమామలు పిల్లి విజయలక్ష్మి, సుదర్శనరావు, ఆడపడుచు వెంకట పద్మజలు వేధిస్తున్నారు. భర్త చిత్రహింసలకు గురిచేయడంతో శ్యామల పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు నలుగురిపై కేసు నమోదు చేసిన్నట్లు ఏఎస్ఐ పి.భగవాన్నారాయణ తెలిపారు.

## యువకుడిపై దాడి.. తీవ్ర గాయాలు

**అంబాజీపేట, జులై 11, (ప్రభాతవార్త):** అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్లో ఓ యువకుడిపై ముగ్గురు యువకులు దాడికి పాల్పడ్డారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అంబాజీపేటకు చెందిన గుత్తుల నాగవెంకట సత్యసాయి సోమవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో అంబాజీపేట సెంటర్‌కు మందులు (ఔషధాలు) కొనుక్కొనేందుకు మోటార్ సైకిల్ వచ్చాడు. ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన గుబ్బల సురేష్ గోపి, కుడుపూడి రవితేజ, చందులు సత్యసాయిపై దాడికి పాల్పడ్డారు. దీంతో తీవ్రగాయాలైన సత్యసాయిని 108 అంబులెన్స్ సహాయంతో అమలాపురంలోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన్నట్లు ఎస్ఐ ఎ.చైతన్యకుమార్ తెలిపారు. నాలుగురోడ్ల సెంటర్లో రాత్రి సమయంలో యువకులు ఒక్కసారిగా ఘర్షణకు పాల్పడటంతో అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. సుమారు 20 నిమిషాల పాటు ట్రాఫిక్ స్తంభించిందని స్థానికులు తెలిపారు.

# అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలి

## - సిఐటీయు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు డిమాండ్

**అమలాపురం కలెక్టరేట్, జులై 11, (ప్రభాతవార్త):** అంగన్వాడి కోర్కెలు గొంతెమ్మ కోర్కెలు కాదని, సాదా సీదా కోర్కెలనీ ఈ కోర్కెలు కూడా తీర్చని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉంటే ఏమిటి లేకపోతే ఏంమిటని సిఐటీయు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరావు విమర్శించారు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనం పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ ఇవ్వాలని కోరుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గత 36 గంటలుగా ధర్నా చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు మద్దత్తుగా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఇద్దరు కోసమే పని చేస్తున్నారని, ఆ ఇద్దరూ ఆదాని, అంబానీ మాత్రమేనని విమర్శించారు. ప్రజాదనంతో ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. కనీస వేతనం ఇవ్వమని అడుగుతుంటే రోజుకు 178 రూపాయలు ఇచ్చి వీరందరూ చాలా ఉన్నతంగా బతుకుతున్నారని మోడీ అంటున్నారని ఇది చాలా నీచమైన ఆలోచనని అన్నారు. తెలుగుదేశం, వైఎస్ఆర్ సీపీ ,జనసేన పార్టీలు ముగ్గురు ఇక్కడ తిట్టుకుంటున్నప్పటికీ ఈ మూడు పార్టీలు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏ చెబితే అది అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫుడ్ కమిషన్ పేరు చెప్పి సొంత మీడియాను పెట్టుకుని చిన్నపాటి అంగన్ వాడి ఉద్యోగులను గురిచేసి అంగన్వాడీ ప్రాణాలకు తీసుకునే విధంగా వ్యవహరిస్తున్నారని తక్షణమే మానుకోవాలని అంగన్వాడీ కార్యకర్తలు జోలికొస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. అంగన్వాడీ కార్యకర్తలను గుర్రాలతో తొక్కించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పట్టిన గతే రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి పడుతుందని నాగేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ కేరళ ప్రభుత్వంలో కార్మిక వర్గాన్ని అధిక వేతనాలు ఇచ్చి పని ఒత్తిడి లేకుండా చేస్తుంటే ఈ రాష్ట్రంలో అనేక యాప్‌లు తీసుకొచ్చి అంగన్వాడి కార్యకర్తను ఇబ్బందులు గురిచేస్తున్నారని మండిపడ్డారు. కేరళలో ఇచ్చినప్పుడు మన రాష్ట్రంలో జీతాలు ఎందుకు పెంచరని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సకిలే సూర్యనారాయణ, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పరంధామయ్య, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా నాయకులు ఎస్తేరు రాణి, ఈశ్వరి, సిఐటీయు జిల్లా కార్యదర్శి జి దుర్గాప్రసాద్, నూకల బలరాం, కే కృష్ణవేణి, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాలకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలి..కలెక్టరేట్ వద్ద ధర్నా

**అమలాపురం కలెక్టరేట్, జులై 11, (ప్రభాతవార్త):** సమాజంలో అన్ని రకాల వివక్షతలను ఎదుర్కొంటున్న బేడ బుడగ జంగాల కులస్తులకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు అందించి తమ బిడ్డల విద్యాభివృద్ధికి తోడ్పడాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ జిల్లా బేడ బుడగ జంగాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ఈ ధర్నాకు కోనసీమ దళిత ఐక్యవేదిక, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బేడ బుడగ జంగాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పేర్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో తమ కులస్తులు 15 వందల కుటుంబాలు జీవిస్తున్నాయని, 4 వేల పైగా జనాభా కలిగిన తమకు ఉమ్మడి రాష్ట్రంలో రాజ్యాంగ హక్కుల ప్రకారం ఎస్సీ ఉప కులాల షెడ్యూల్లో తొమ్మిదవ నెంబర్ లో ఉన్న తమకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు అందించారన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత కుల దృవీకరణ పత్రాలు అందించకపోవడం వల్ల తమ బిడ్డలు ముఖ్యంగా విద్యార్థులు చదువుకోడానికి ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలకు స్కాలర్ షిప్పులు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి వాటికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఆవేదన విని ప్రభుత్వం జెసి శర్మ ఏకసభ్య కమిషన్ నియమించిందని, కోస్తాంధ్రలో బేడ బుడగ జంగాలు జీవిస్తున్నారని ప్రభుత్వానికి తెలిపి తమకు ఎస్సీ కుల దృవీకరణ పత్రాలు ఇవ్వాలని కమిషన్ తేల్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు తమకు కుల దృవీకరణ పత్రాలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం తమకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలని జీవో విడుదల చేసినప్పటికీ అనేక నిబంధనల పేరుతో తమకు కుల దృవీకరణ పత్రాలు రెవెన్యూ అధికారులు అందించడంలేదని దుర్గాప్రసాద్ ఆరోపించారు. దళిత ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ దశాబ్ద కాలం పైగా ప్రభుత్వాలు ఇక్కడ జీవిస్తున్న బేడ బుడగ జంగాలకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించకపోవడంతో సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బేడ బుడగ జంగాలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దళిత ఐక్య వేదిక కన్వీనర్ జంగా బాబురావు కార్యదర్శి ఇసుక పట్ల రఘుబాబు, పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, బేడ బుడగ జంగాల సంక్షేమ సంఘం నాయకులు పేర్ల మరిడయ్య, ముగ్గ నాగరాజు, పేర్ల శ్రీను, గోటూరి గంగేష్ ముగ్గ ఏసుదాసు పేర్ల సాయిరాజు ఉప్పు భవాని తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చెయ్యండి : రైతులు



**సీతానగరం, జులై 11, (ప్రభాతవార్త):** తమ భూముల నుంచీ ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూన్నారని తమకు న్యాయం చెయ్యాలని వెదుళ్ళపల్లి గ్రామానికి చెందిన రైతులు కొత్తపల్లి దొరబాబు, గార పాటి సత్యనారాయణ, పిచ్చుకుల పద్దరాజు, మట్ట సత్యనారాయణ, దోసాలరావు, కొత్తపల్లి బాలాజీ, పిచ్చుకల బాపన్న, గారపాటి శ్రీనివాస్, తదితరులు రాజంపేట ఇసుకరేవు వద్ద నిరసన తెలిపారు. గత కొన్ని నెలలుగా తాము గతంలో పంటలు పండించిన భూములలో ఇసుకను రాజంపేట చెరువు నుంచీ అక్రమంగా తరలించుకుపోతున్నారని సంబంధిత ర్యాంపు నిర్వాహకులను అడిగితే కనీస సమాధానం కూడా చెప్పడంలేదని అన్నారు. అపరిమితమైన లోడ్ వేసి లారీలు దూసుకుపోతూన్నా కనీసం అధికారులు కానీ ఎవరూ స్పందించడంలేదన్నారు. ఒకసారి వచ్చి సర్వే పేరుతో తూతూమంత్రంగా కొలతలు వేసి వెళ్లిపోయారు తప్ప కనీసం సర్వే రిపోర్ట్ అడిగినా కూడా ఇవ్వలేదని మీటర్ల కొద్దీ లోతు తవ్వి పట్టుకుపోతుంటే భూగర్భ జలాలు, పర్యావరణం భూకంపాలు రావా అని రైతులు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఎకరాకు రెండు లక్షల చొప్పున పరిహారం ఇచ్చి ఇసుక తరలించేవారని ఇపుడు పరిహారం అడిగితే మీకు సమాధానం చెప్పవలసిన పనిలేదంటున్నారన్నారు. జగనన్న కోలనీ పేరుతో వందలాది లారీల ఇసుక తరలించుకుపోతున్నారని అన్నారు. రైతులు ర్యాంపులోకి వెళ్లే దారిలో కూర్చుని నిరసన తెలుపుతూన్న సందర్భంలో ర్యాంపులో కూలీల పొట్ట కొడతారా అంటూ పలువురు అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై చిరంజీవి సిబ్బంది వివాదం పెరగకుండా రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని ఇరు వర్గాలను పంపించివేశారు. బీసీ నాయకుడు బర్ల బాబూరావు మాట్లాడుతూ రైతులకు న్యాయం చెయ్యాలని పట్టా భూముల నుంచీ వంద కోట్లకు పైగా విలువైన 16లక్షల 80వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలించుకుపోయారని ఆ సొమ్ములో నుంచీ రైతులకు ఎకరాకు ఐదు లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూన్నట్లు తెలిపారు.

# వారు అలిగారు...గడపగడపకు రమేష్ రాజు దూరం...

# గోవింద్ శెట్టికి మనస్సులో ఆవేదన...గుర్రుగా మంగళంపల్లి

**అమలాపురం రూరల్, జూలై 11, (ప్రభాతవార్త):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వారు సైనికుల్లా పనిచేశారు. అప్పట్లో కేసులంటూ భయ పెట్టిన వెనుకడుగు వేయలేదు..పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు శ్రమించారు..ఇందులో ఒక వ్యక్తి అయితే చేతి చమురు వదుల్చుకున్నారు..మరో వ్యక్తి ఉద్యోగాన్ని వదులుకున్నారు.. అనుకున్న విధంగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది..నాలుగు సంవత్సరాల పాలన సాగింది..అయితే ఆ నాయకులకు పదవుల్లో సముచిత స్థానం కల్పించకపోవడంతో ఇప్పుడు పార్టీకి అంటీ ముట్టనట్లుగా నడుస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి వైకాపా ఎంపిటీసీగా, మండల పార్టీ అధ్యక్షనిగా పనిచేసిన జంపన రమేష్ రాజు ప్రస్తుతం ఆ గ్రామంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. దీనిని బట్టి చూస్తుంటే ఆయన అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. వైకాపా పార్టీ బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారు. అప్పట్లో కేసులను సైతం లెక్కచేయకుండా పార్టీ కోసం అడుగులు వేశారు. వైకాపాలో కీలక భూమిక పోషించారు. అయితే రమేష్ రాజు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవిని ఆశించారు. ఆ పదవి దక్కకపోవడంతో రాష్ట్రంలో గాని, జిల్లాలో గాని ఏదో ఒక సముచిత స్థానం ఉండే పదవును ఆశించినప్పటికీ ఫలితం దక్కలేదు. దాంతో ఆయన ప్రస్తుతం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. అందుకు నిలువెత్తు నిదర్శనం గడపగడపకు కార్యక్రమంలో రమేష్ రాజు పాల్గొనక పోవడమే. అదేవిధంగా ప్రస్తుతం వైకాపా మండల అధ్యక్షునిగా పనిచేస్తున్న బొంతు గోవింద్ శెట్టి ఏఎంసీ చైర్మన్ పదవిని ఆశించినప్పటికీ ఆ పదవి చేజారింది. ఆయన తండ్రి దివంగత రామ్మోహన్‌రావు హయాము నుండి తొలుత కాంగ్రెస్ ఆ తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసమే శ్రమిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం బొంతు గోవిందశెట్టి పార్టీ కోసం నిరంతరం పాటుపడుతున్నారు. అయినప్పటికీ ఆయన ఆశించిన అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కకపోవడంతో మనస్సులో ఆవేదన చెందుతున్నట్లు సమాచారం. ఇక మంగళంపల్లి అంజిబాబు విషయానికొస్తే పార్టీ విజయం కోసం అలుపెరగని పోరాటం చేశారు. ఆయన ఉద్యోగం చేస్తున్న సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. చివరకు వైకాపా పార్టీ కోసం ఉద్యోగాన్నే వదిలేశారు. కానీ నేటి వరకు అంజిబాబుకు ఒక్క పదవి కూడా దక్కలేదు. ఇప్పటికీ కూడా వైకాపా ప్రభుత్వంపై ఎవరైనా సెటైర్లు వేస్తే ఊరుకునేది లేదంటూ సోషల్ మీడియా ద్వారా ధీటైన సమాధానం చెబుతారు. అటువంటి నాయకుడిని కూడా పదవి వరించకపోవడంతో లోలోనా మధనపడుతున్నట్లు తెలుస్తోంది. రానున్న ఎన్నికల వేళ పార్టీ కోసం శ్రమించిన వారిని గుర్తించకపోతే వైకాపా పార్టీపై ఆ ప్రభావం కనిపించనుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే వైకాపా అధిష్టానం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూద్దాం.



# చరిత్ర సృష్టిస్తున్న లోకేష్ యువగళం పాదయాత్ర

## - టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు - రావులపాలెంలో సంఘీభావ యాత్ర



**రావులపాలెం, జూలై 11 (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్రంలో చరిత్రను సృష్టిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు అన్నారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2 వేల కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం బండారు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులతో కలిసి సంఘీభావ యాత్ర చేపట్టారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద నుంచి రింగ్ రోడ్డు మీదుగా పురవీధుల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనలో ప్రజలు విసుగెత్తిపోయి ఉన్నారన్నారు. జగన్ ను గద్దె దించి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. లోకేష్ పాదయాత్రలో ఇదే తేటతెల్లం అవుతుందని అందుకే యువగళం పాదయాత్ర జన ప్రభంజనమై సాగుతోందన్నారు. జగన్ పాలన అంతా కబ్జాలు, అవినీతి, పన్నుల మోత, ధరల మోతలతో ప్రజలకు భారంగా మారిందన్నారు. జగన్ మాయ మాటలతో మోసపోయిన వారికి భరోసా ఇస్తూ, జగన్ ప్రభుత్వ బాధితులకు అండగా ఉంటూ సాగుతున్న లోకేష్ పాదయాత్ర ప్రజా యాత్రగా మారిందన్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అని తెలుగుదేశం పార్టీ నినాదం ఇస్తే అదే ప్రజా నినాదం అయ్యిందన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో ఇసుక దోపిడీ ఎక్కువైపోయిందన్నారు. నియోజకవర్గ ప్రజలు కూడా సమయం కోసం వేచి చూస్తున్నారని వైసీపీని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వైసీపి అవినీతి, అరాచక పాలనను వ్యతిరేకించి ఆ పార్టీ వారు సైతం తెలుగుదేశం పార్టీలో ఇటీవలే భారీ సంఖ్యలో చేరడం దీనికి నిదర్శనం అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో ప్రకటించిన తర్వాత పేదల నుండి విశేష స్పందన వస్తోందన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల ద్వారా మహిళలు, రైతులు, యువత, నిరుద్యోగుల జీవితాలు బంగారు మయం కాబోతున్నాయని ప్రజలు విశ్వసించారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు మరోసారి ప్రజారంజక పాలన చేయడం ఖాయమని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, పార్టీ నాయకులు, తెలుగు రైతు, మహిళ, యువత నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బీవీసీ అధినేత కనకయ్య జన్మదిన వేడుకలు

**అమలాపురం రూరల్, జూలై 11, (ప్రభాతవార్త):** బీవీసీ కళాశాలల అధినేత బోనం కనకయ్య జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఉద్యోగుల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక కామాక్షి పీఠంలో విద్యార్థులకు భోజన సదుపాయాలు సమకూర్చారు. అంతేకాకుండా ఫ్రీ టైం సర్వీస్ సంస్థ ద్వారా పలు ప్రాంతాల్లో ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. సీనియర్ పాత్రికేయులు ఎంఎన్వి ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు పాత్రికేయులు బోనం కనకయ్యను కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# లోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావం



**మామిడికుదురు, జులై 11, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర 2 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా మామిడికుదురు మండలంలోని పాశర్లపూడి సెంటర్ ఉన్న డా.బిఆర్.అంబేద్కర్, మాజీ లోకసభ స్పీకర్ స్వర్గీయ జి.ఎం.సి.బాలయోగి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ మామిడికుదురు సెంటర్ వరకు 3 కి.మీ.పాదయాత్ర చేశారు. ఈ పాదయాత్రలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, నామన రాంబాబు, హరీష్ బాలయోగి మాట్లాడుతూ లోకేష్ యువగళం చేస్తున్న పాదయాత్రకు రాష్ట్రంలో మంచి స్పందన లభిస్తోందని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్, నాయకులు డొక్కా నాథ్బాబు, బోనం బాబు, సూదా బాబ్జీ, కోలా సత్తిబాబు, చుట్టుగుల్ల కిషోర్, ఈలి శ్రీనివాస్, ఉండ్రు శేషారత్నం, వర్ధినేని వెంకట రామయ్య, జాలెం సుబ్బారావు, ముక్రం హుస్సేన్, అన్వర్ ఇనాయత్ హుస్సేన్, ఉండ్రు శ్రీరామారావు, కొల్లు ఏడుకొండలు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్రకు మద్దతు ర్యాలీ



**కాట్రేనికోన, జులై 11, (ప్రభాతవార్త):** తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2 వేల కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీబావంగా ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జి, మాజీ శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) అధ్వర్యంలోమంగళవారం చేపట్టిన మద్దతు ర్యాలీ హోరెత్తించారు. కాట్రేనికోనలో తిమ్మాపురం నుండి ఉప్పు కాలువ వంతెన వరకుతీన్ మార్ వాయిద్యాలు, బాణాసంచా కాల్పులతో కార్యకర్తలు పులకరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ వైకాపా పాలనలో ప్రజలు విసిగి పోయారని, రాబోయే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వర రావు, దాట్ల పృధ్వీ, నియోకవర్గ పరిశీలకులు కాళ్ళ సత్తిబాబు, చెల్లి అశోక్, మండల టిడిపి అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, సాగిరాజు సూరిబాబు రాజు, తాడి నరసింహా రావు, పొద్దోకు బాలు, ఇసుక పట్ల వెంకటేశ్వర రావు, వెంట్రు సుధీర్, విత్తనాల బుజ్జి,కముజు రాంబాబు, విత్తనాల వెంకట రమణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జొన్నాడ రాజారావు, చెల్లి సురేష్, జనిపల్లి సోమన్న, బీర అంబేద్కర్, సత్తాల ప్రసాద్, రాజేశ్వరరావు, గోకరకొండ సత్తిబాబు, కంచర్ల కృష్ణ,దంతులూరి సీతారామకృష్ణంరాజు, పి ఎస్ ఎన్ రాజు, మోటమర్రి సత్యనారాయణ మూర్తి, బి.ఏసుబాబు, బి.చిన్నా, జి.సూరిబాబు, కోటిపల్లి సత్యనారాయణ, కుమార్, బండి శ్రీను, మోకా లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎగువ ప్రాంతాల్లో వర్షాలతో వరదలు వచ్చే అవకాశం

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం, జులై 11, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం మహారాష్ట్ర పరివాహ ప్రాంతాల్లో భారీ వర్షాలు వరదలు ఉద్రిక్తంగా ఉన్న నేపథ్యంలో యానం ప్రాంత ప్రజలు, తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు. ఇప్పటికే ఉత్తర భారత దేశంలో భారీ వర్షాలు, వరదలు సంభవిస్తున్నాయని అన్నారు. మహారాష్ట్ర ప్రాంతాల్లో సైతం గత కొద్ది రోజులుగా భారీ వర్షాలు నమోదు కురుస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో గోదావరి నది ప్రవాహం సైతం పెరగ వచ్చునన్నారు. ముందస్తుగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.అదే విధంగా యానంలో ఉన్న రెవెన్యూ, ప్రజా పనుల శాఖ, మునిసిపాలిటి, పోలీస్ శాఖలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అని అదేశాలు ఇచ్చామన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.